ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
శనివారం 18, జనవరి 2025 16 పేజీలు





## గిరిజన విద్యార్థులను తమ పిల్లలుగా భావించి విద్య చెప్పాలి

-10వ తరగతి ఫలితాల్లో ఉత్తీర్ణత శాతం తగ్గితే చర్యలు తప్పవు

-ఐటిడిఏ పీవో బి.రాహుల్

16వ పేజీలో...



# ఇదెక్కడి న్యాయం

రూ.కోట్ల భూములు దోచేశారు

యంత్రాంగం దన్నుతోనే బరితెగింపు

తహశీల్దార్‌ను బెదిరించారా...?

గత ప్రభుత్వ హయాంలో భూదాన్ భూములకి పట్టాలు పొందిన పె(గ)ద్దలు ఎవరు...?

నాటి తహశీల్దార్‌ను బెదిరించే పట్టాలు పొందారని ప్రజల గుసగుసలు

ప్రభుత్వ భూములను చెర పట్టిన బిజినెస్ మాన్ నెక్స్ట్ స్టెప్ ఏంటి...?

గత ప్రభుత్వ హయాంలో ఏజెన్సీ ప్రాంతంలో క్రయ విక్రయాలకు నకిలీ డాక్యుమెంట్ల సృష్టికర్త ఎవరు...?

2వ పేజీలో...

### చట్టం కంట్లో కారం

### 1/70కి నిలువునా నిప్పు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో, ప్రభాతవార్త :** పినపాక మండలంలో గత ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ భూములను, భూదాన్ భూములను ఫలహారంలా పంచుకుతిన్న పె(గ)ద్దల అవినీతి కథలు ఒక్కొక్కటి వెలుగు చూస్తున్నాయి. సమాచార హక్కు చట్టం చొరవతో బయట పడుతున్న బడాబాబుల భూ కబ్జాల అవినీతి చిట్టా పినపాక మండలంలో చాలా పెద్దగానే ఉందనే తెలుస్తోంది. ఏదైనా పని విషయంలో సామాన్యుడు రెవిన్యూ కార్యాలయం మెట్లు తొక్కలంటేనే సవాలక్ష అడ్డంకులు ఉంటాయి. అలాంటిది గత ప్రభుత్వ హయాంలో కొందరు వ్యాపారస్తులు, ఖద్దరు నేతలు కామ్‌గా ప్రభుత్వ భూములను, భూదాన్ భూములను తమ పేరున అక్రమంగా ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా క్రయవిక్రయాల పేరుతో పట్టా చేపించుకున్నారనే విషయం మండల వ్యాప్తంగా చర్చాంశనియం అవుతుంది.

కొందరు ఎరువులు, పురుగుమందుల వ్యాపారస్తులతో పాటు, పేరు మోసిన ఓ పార్టీ నాయకుడు కూడా ఈ అక్రమ పట్టాల వ్యవహారంలో పెద్ద ఎత్తున చక్రం తిప్పినట్లు మండల వ్యాప్తంగా కోడై కూస్తోంది. గత ప్రభుత్వ హయాంలో పెద్ద ఎత్తున చేతులు మారిన ప్రభుత్వ భూముల పట్టాల మార్పిడి జరిగిన తీరు పై సామాన్య ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు. అధికారాన్ని అడ్డం పెట్టుకుని, అంగ బలం, అర్థబలం, ధన బలంతో ప్రభుత్వ భూములను పట్టా చేసుకోవడానికి అప్పటి తహశీల్దార్ లను బెదిరించారా అని ప్రజలు చర్చించుకుంటున్నారు. అనుచరుల మంటూ అనేక ప్రభుత్వ భూ అక్రమాణలకు పూనుకొని, నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి పెద్ద ఎత్తున



# వెలుగుమట్ల పార్క్‌ను.. టూరిస్ట్ స్పాట్‌గా అభివృద్ధి

### రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

వెలుగుమట్ల పార్క్ బౌండరీ వద్ద ఫెన్సింగ్ ఏర్పాటు

పార్క్ వద్ద ప్లాస్టిక్‌ని బ్యాన్ చేయాలి

వెలుగుమట్ల అర్బన్ పార్క్‌ను సందర్శించిన మంత్రి తుమ్మల

**ఖమ్మం, జనవరి 17, ప్రభాత వార్త**

వెలుగుమట్ల అర్జున్ పార్క్ ను టూరిస్ట్ స్పాట్ గా అభివృద్ధి చేసేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. శుక్రవారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి స్థానిక వెలుగుమట్ల అర్బన్ పార్కును సందర్శించారు. పార్క్ అభివృద్ధి ప్రణాళిక ను మంత్రి పరిశీలించి, పార్క్ లో కలెక్టర్, అధికారులతో కలిసి మొత్తం పార్క్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ, రాబోయే వర్షాకాలం లోపు వెలుగు మట్ల అర్బన్ పార్కును టూరిస్ట్ స్పాట్ గా అభివృద్ధి

2వ పేజీలో...

# కూసుమంచిలో.. విషాదం



### క్రికెట్ ఆడుతూ గుండెపోటుతో యువకుడు మృతి

బౌలింగ్ చేస్తుండగా ఘటన

మండల కేంద్రంలో విషాదఛాయలు

**కూసుమంచి, జనవరి 17 ( ప్రభాత వార్త ):**

క్రికెట్ ఆడుతూ గుండెపోటుతో యువకుడు మృతిచెందిన ఘటన ఖమ్మం జిల్లా కూసు మంచి మండల కేంద్రంలో శుక్రవారంనచోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. మండల కేంద్రానికి చెందిన ఆస్సాం విజయ్ రెడ్డి (24)

2వ పేజీలో...

# వైరా సబ్ రిజిస్ట్రార్ సస్పెన్షన్

**వైరా, జనవరి17, ప్రభాతవార్త:**

వైరా సబ్ రిజిస్ట్రార్ బి.రామచంద్రయ్యను సస్పెండ్ చేస్తూ స్టాంపులు రిజిస్ట్రేషన్ శాఖ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. వైరా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వేదికగా భారీగా అక్రమ రిజిస్ట్రేషన్లు చేశారనే కొణిజర్ల మండలంలోని ఒస్థిరాస్తి వెంచర్‌కు చెందిన స్థలాలను గత నెల28న అర్ధరాత్రి వరకు రిజిస్ట్రేషన్లు చేయడమే కాకుండా ఐదు స్థలాలను డబుల్ రిజిస్ట్రేన్లు చేశారనే కారణంతో ఆయనను సస్పెండ్ చేస్తున్నట్లు సంబంధిత శాఖ కమిషనర్ జ్యోతి బుద్ధప్రకాశ్ ఉత్తర్వుల్లో వెల్లడించారు.

2లో...

## ఇదెక్కడి న్యాయం

**(మొదటి పేజీ తరువాయి..)**

భూకబ్జాలకు పాల్పడ్డారని అనేక ఆరోపణలు ప్రజలలో ఉన్నాయి.ప్రభుత్వ భూముల కబ్జాలో మునిగి నమ్ముకున్నవాన్ని పుట్టి ముంచిన ఈ బడా బాబుల సంగతి తెలిసిందే... గత ప్రభుత్వ హయాంలో భూదాన్ భూములను మింగిన గద్దలు ఎవరని మండల వ్యాప్తంగా చర్చ జరుగుతోంది.గత ప్రభుత్వ హయాంలో ఏజెన్సీ ప్రాంతంలో క్రయ విక్రయాలకు నకిలీ దాక్యుమెంట్ల సృష్టికర్త ఎవరు...? అనే కోణంలో కూడా ప్రజలు చర్చించుకుంటున్న అంశంపై ఉన్నత స్థాయి అధికారులు ఆరా తీస్తున్నారు.ఇటీవల ఓ అధికారిని ఓ వ్యాపారవేత్త బెదిరించిన సంగతి మండల వ్యాప్తంగా సంచలనం రేపిన సంగతి తెలిసిందే...అదే కోణంలో గత ప్రభుత్వ హయాంలో కూడా వ్యాపారస్తులు ఓ నాయకుడి అండతో అప్పటి తహశీల్దార్ లను బెదిరించి అడ్డదారిలో పట్టాలు పొంది ఉన్నారేమోనని ప్రజలలో గుసగుసలు వినబడుతున్నాయి.

# వెలుగుమట్ల పార్క్‌ను టూరిస్ట్ స్పాట్‌గా అభివృద్ధి

**(మొదటి పేజీ తరువాయి..)**



చేయాలని అన్నారు. ఖమ్మం చరిత్ర నేపథ్యంతో ఆకర్షణీయంగా ఉండే విధంగా వెలుగుమట్ల అర్బన్ పార్క్ కు మంచి పేరు పెట్టాలని అన్నారు. ఖమ్మంతో పాటు కొత్తగూడెం, సత్తుపల్లి ప్రాంతాలలో కూడా అర్బన్ పార్క్ ల అభివృద్ధి కోసం చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. సహజ సిద్ధంగా అటవీ ప్రాంతాలు ఉండటం మన సంపదని, జిల్లా కలెక్టర్, డి.ఎఫ్.ఓ మంచి కార్యక్రమాలు తీసుకుంటు ముందు కెళ్తున్నారని, కష్టపడి, మనస్సు పెట్టే అధికారులు ఉన్నప్పుడూ, వీరికి సహకరిస్తూ అభివృద్ధి పనులు వేగంగా జరిగేలా చూడాలని మంత్రి ప్రజాప్రతినిధులకు సూచించారు. వెలుగు మట్ల అర్బన్ పార్కుకు రహదారి నిర్మాణానికి శంకుస్థాపన చేశామని, కొంత మంది అనాలోచితంగా తమ భూమి సెంటు, గజం పోతుందని ఆందోళన చెందుతున్నారని, ప్రస్తుతం ఉన్న భూమి విలువ కంటే రోడ్డు వేసిన తర్వాత 10 రెట్లు పెరుగుతుందని అన్నారు. రోడ్డు బాగుంటే అభివృద్ధి వేగవంతం అవుతుందని అన్నారు. వెలుగుమట్ల అర్బన్ పార్క్ వద్ద ప్లాస్టిక్ వాడకం నిషేధించాలని, ఇక్కడ క్యాంటీన్ లో కూడా చిరు ధాన్యాలతో తయారు చేసిన పదార్థాలను పెట్టాలని, స్వశక్తి మహిళా సంఘాలచే స్టాల్ ఏర్పాటు చేయాలని అన్నారు. వెలుగుమట్ల అర్బన్ పార్క్ సంబంధించిన భూమి బౌండరీ ఫెన్సింగ్ చేయాలని అన్నారు. ఫెన్సింగ్ లోపల చుట్టూ రోడ్లు, చెక్ డ్యాంలో నీరు అందుబాటులో ఉండాలని అన్నారు. వెలుగుమట్ల అర్బన్ పార్క్ అభివృద్ధికి పాత్రికేయులు కూడా సహకరించాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, రాబోయే తరాలను పార్క్‌కు తీసుకొని వచ్చి ప్రకృతిని కాపాడుతూ, అభివృద్ధి సాధించడం ఎలా అనే అంశం తెలియజేసేలా పార్క్ అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. ప్రకృతిని ధ్వంసం చేయడం వల్లే అనేక ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని, దానిని నివారించేందుకు పార్క్ అభివృద్ధి చేపట్టామని, గత రెండు నెలలుగా ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు అర్బన్ పార్క్ ను సందర్శిస్తున్నారని, ఇక్కడి అంశాలు కుటుంబ సభ్యులతో పంచుకుంటున్నారని కలెక్టర్ పేర్కొన్నారు. ఖమ్మం నగరానికి పది నిమిషాల దూరంలో 500 ఎకరాలలో పార్క్ ఉండటం అదృష్టమని అన్నారు. ప్రజల ఆరోగ్యానికి ఈ పార్క్ లు ఉపయోగమని అన్నారు. ప్రతి రోజు ప్రస్తుతం వేయి మంది వరకూ సందర్శకులు వస్తున్నారని, పిల్లలకు అడ్వెంచర్ గేమ్స్ మరిన్ని మౌలిక వసతులు కల్పిస్తే భవిష్యత్తులో రోజుకు 2 వేల నుంచి 3 వేల మంది, వారాంతాలలో 6 వేల వరకూ సందర్శకులు వచ్చే అవకాశం ఉందని, దీనికి వల్ల స్థానిక ఉపాధి అవకాశాలు కూడా గణనీయంగా పెరుగుతాయని అన్నారు. ప్రకృతిని కాపాడుతూ అభివృద్ధి సాధించాలని సందేశం ఉగాది, సంక్రాంతి, బతుకమ్మ వంటి పండుగల ద్వారా మన సంప్రదాయంలో ఎప్పటి నుంచో ఉందని, దానిని మనం నిరంతరం పాటించాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్ మాట్లాడుతూ, 1977 లో 546 ఎకరాలకు అర్బన్ పార్క్ నోటిఫికేషన్ జరిగిందని అనంతరం భూ పోరాటంలో భాగంగా చాలా వరకు భూమి కోల్పోయామని, 2016లో మంత్రివర్యుల హయాంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని జాయింట్ సర్వే చేసి, దాదాపు 250 ఎకరాలను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. గత సంవత్సరం నుంచి మంత్రివర్యులు ప్రత్యేక శ్రద్ధతో ఫాలో అప్ చేస్తూ టి.యూ.ఎఫ్.ఐ.డి.సి నుంచి 3 కోట్లు మంజూరు చేసి ఇక్కడ బోటింగ్, సైక్లింగ్ ట్రాక్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. కోటి 28 లక్షల హరిత నిధి నుంచి పార్కుకు మంజూరు అయ్యాయని, ఇక్కడ జింకల పార్క్ అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని, ప్రతి వారంలో 5 నుంచి 6 పాఠశాలల నుంచి విద్యార్థులు సందర్శనకు వస్తున్నారని అన్నారు.గతంలో నెలకు 50 నుంచి 60 వేల ఆదాయం వస్తే ప్రస్తుతం నెలకు 2 లక్షలకు పైగా ఆదాయం వస్తుందని అన్నారు.

పార్క్ వద్ద సోలార్ పార్కింగ్ ఏర్పాటు చేశామని, యోగా షెడ్ వద్ద కూడా రూఫ్ పై సోలార్ ప్యానేల్ ఏర్పాటు చేశామని అన్నారు.పార్క్ వద్ద ప్లాస్టిక్ వాడకం నివారణ ప్రాధాన్యతగా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పూనుకొల్లు నీరజ, డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు, శిక్షణ ఐపీఎస్ రుత్విక్ సాయి, డిఆర్డీవో సన్యాసయ్య, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## కూసుమంచిలో విషాదం

**(మొదటి పేజీ తరువాయి..)**

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహిస్తున్న ఓ క్రికెట్ టోర్నమెంట్ పోటీల్లో పాల్గొన్నాడు. ఉదయం క్రికెట్ పోటీలు ప్రారంభమైన సమయంలో క్రికెట్ ఆడుతూ అక్కడికక్కడే మైదానంలో కుప్పకూలిపోయాడు. స్థానికులు గమనించి సమీపంలోని ఓ ప్రథమ చికిత్స కేంద్రానికి తరలించగా అప్పటికే విజయ్ పరిస్థితి విషమించి,ఖమ్మంలోని ఓ ప్రయివేటు ఆసుపత్రికి తరలించగా అక్కడి వైద్యులు పరీక్షించి మృతిచెందాడని తెలిపారు. విజయ్ మరణంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. కుటుంబ సభ్యులు,బంధువులు, స్నేహితులు రోదిస్తున్న తీరు పలువురిని కంటతడి పెట్టించింది. విజయ్ మరణం పై అనుమానాలు వ్యక్తం చేస్తూ సామాజిక మాధ్యమాల్లో పలువురు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు .విజయ్ భౌతికకాయాన్ని తహసిల్దార్ కరుణ శ్రీ,బిజెపి జిల్లా నాయకులు గుండా ఉపేందర్ రెడ్డి,మంద శేఖర్,బిఆర్ఎస్ నాయకులు అర్వపల్లి ఉపేందర్ గౌడ్,బుర్ర శ్రీను,సిపిఎం నాయకులు కొక్కిరేణి వెంకన్న,మాజీ ఉప సర్పంచ్ గోపే వెంకన్న,కాంగ్రెస్ నాయకులు కనకం యాకూబ్, బండారుపల్లి శ్రీను,చెన్ను వెంకటరమణ,బెల్లంకొండ కిరణ్,కార్యదర్శి నీరజ,గ్రామస్తులు కొక్కిరేణి రమేష్,ఆకారపు ఉపేందర్,వేముల సాయి,ఠాగూర్,వంగాల ఉపేందర్,తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వైరా సబ్ రిజిస్ట్రార్ సస్పెన్షన్

**(మొదటి పేజీ తరువాయి..)**

కొణిజర్ల సమీపంలోని స్థిరాస్తి వెంచర్ వ్యవహారంలో భూ యజమానులు, డవలపర్ మధ్య తలెత్తిన విభేదాల కారణంగా వివాదం రాజుకుంది. ఈ నేపథ్యంలో డిసెంబర్ 28 రాత్రి వరకు జరిగిన రిజిస్ట్రేషన్‌లో నిబంధనల ఉల్లంఘన జరిగినట్లు ఫిర్యాదులు అందాయి. దీనిపై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశాలతో అంతర్గత విచారణ చేసిన అధికారులు 5 స్థలాలకు డబుల్ రిజిస్ట్రేషన్లు జరిగినట్లు గుర్తించి సంబంధిత ప్లాట్ల నెంబర్‌లను (కొణిజర్ల సమీపంలోని గ్రీన్ లాండ్ డవలపర్స్‌లోని ప్లాట్లు 6,8,108,134,135 సస్పెన్షన్ ఉత్తర్వుల్లోను పేర్కొన్నారు. ఈ అంశంలో తదుపరి విచారణ చేసే వరకు క్రమశిక్షణ చర్యలకు గురైన సబ్ రిజిస్ట్రార్ హెడ్‌క్వార్టర్స్ వదిలి వెళ్లవద్దని ఆదేశించారు.

## డ్రగ్స్ సైబర్ నేరాలపై అవగాహన



నడిగూడెం, జనవరి 17, ప్రభాతవార్త

ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు మండలంలోని వేణుగోపాలపురం గ్రామం లో సైబర్ నేరాలపైన, గంజాయి, డ్రగ్స్ మత్తుమందులపై, పోలీసు కళా బృందంతో ప్రజలకు శుక్రవారం అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. ఏఎస్ ఐ జగన్నాథం మాట్లాడుతూ జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ అధ్వర్యంలో సైబర్ నేరాలపై, గంజాయి డ్రగ్స్ మత్తు మందులు, గుట్కాపై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రతి గ్రామంలో, స్కూల్లో, కళాశాలలో చదువుకునే విద్యార్థులు, యువతి యువకులు ఇంట ర్నెట్ ను సద్వినియోగం చేసుకోవాలి, సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దు, బ్యాంక్ ఖాతా, ఏటీఎం కార్డ్ వివరాలు, ఓటిపి వివరాలు ఇతరులకు తెలపవద్దు, ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దు. మెసేజ్ లలో వచ్చే బ్లూ లింకు అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని కోరినారు. సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్ కు ఫిర్యాదు చేయాలని అన్నారు. అలాగే రోడ్డు నియమ నిబంధనలు తెలుసుకోవాలని అతివేగం ప్రయాణించవద్దు అని వేధింపులపై 100 కు సమాచారం ఇవ్వాలని తెలిపినారు.వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్ నెంబర్లు, సోషల్ మీడియాలో బహిర్గతం చేయొద్దన్నారు. వ్యక్తిగత ఫోటోలను డిపి లుగా పెట్టుకోవద్దని చెప్పారు.మొబైల్ యాప్ లలో వచ్చేటు వంటి అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చెయ్యొద్దు అని తెలిపారు. యువత చెడు వ్యసనాల బారిన పడొద్దు అన్నారు.గంజాయి మత్తు మందులకు సంబంధించిన సమాచారం ఎవరికైనా తెలిస్తే తప్పకుండా పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని తెలియజేశారు. యువత లోన్ యాప్ లకు దూరంగా ఉండాలన్నారు. ..సామాజిక మాధ్యమాలకు రక్షణగా బలమైన ..పాస్వర్డు పెట్టుకోవాలని అన్నారు. అనంతరం పోలీసు కళబృందం వారు చక్కటి సాంస్క ృతిక, పాటలతో ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది కానిస్టేబుల్ ప్రతాప్,గ్రామ పెద్దలు, కళాబృందం ఇంచార్జ్ యల్లయ్య, గోపయ్య, నాగార్జున,గురులింగం క్రిష్ణ,చారి పాల్గొన్నారు.

# కలకలం రేపుతున్న కొత్త రేషన్ కార్డుల లిస్ట్

### వదంతులు నమ్మొద్దు అంటున్న అధికారులు

**అనంతగిరి జనవరి 17 ప్రభాత వార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 26న కొత్త రేషన్ కార్డులు జారీ చేయడం జరుగుతుందని ప్రకటించడంతో ఏళ్ల తరబడి కొత్త రేషన్ కార్డుల కోసం ఎదురుచూస్తున్న వారికి ఊరట లభించింది.ఇది ఇలా ఉండగా శుక్రవారం సోషల్ మీడియా వేదికగా కొత్త రేషన్ కార్డు లిస్టు పిడిఎఫ్ ద్వారా హల్చల్ చేస్తుంది. గ్రామాలు వారిగా ఉన్న లిస్టులో అత్యధికంగా ప్రభుత్వ ఉద్యోగుల కుటుంబాలలు,అనర్హులు ఉండడంతో అర్హులైన వారి పేర్లు లేక అసహనం వ్యక్తం చేస్తున్నారు.స్థానిక అధికారులు,నాయకులపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.కొత్త రేషన్ కార్డు లిస్టును ఏ ప్రాతిపదికన తయారు చేశారని స్థానికుల నుండి ప్రశ్నల వర్షం కురుస్తుంది.ఒక్కసారిగా గ్రామాల్లో కొత్త రేషన్ కార్డు లిస్టులో కలకల రేపడంతో నాయకులు తలలు పట్టుకొని ప్రజలకు ఏమని సమాధానం చెప్పాలో అర్థం కాక అయోమయ స్థితిలో ఉన్నారు.అధికారులు సోషల్ మీడియాలో వస్తున్న లిస్టు అధికారికంగా ప్రకటించింది కాదని చెప్పుకోస్తున్నప్పటికీ ఆ లిస్ట్ ఎవరు తయారు చేశారనేదని పై అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

పేకాడుతున్న వ్యక్తులను అదుపులోకి తీసుకున్న పోలీసులు

## నలుగురు వ్యక్తులపై కేసు నమోదు

**కామేపల్లి, జనవరి 17 (ప్రభాతవార్త):**

కామేపల్లి మండలం ముచ్చర్ల నిమ్మవాగు వద్ద పేకాట ఆడుతున్న వ్యక్తులను ఎస్సై బి.సాయికుమార్ ఆధ్వర్యంలో పోలీసులు శుక్రవారం అదుపులోకి తీసుకున్నారు.వారి వద్ద నుండి రూ.800 నగదు, 3మోటార్ సైకిల్‌లను స్వాధీనం చేసుకున్నారు.ఈ సంఘటనకు సంబంధించి ఎస్సై బి.సాయికుమార్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.ముచ్చర్ల గ్రామానికి చెందిన షేక్ మౌలానా, మద్దులపల్లి గ్రామానికి చెందిన జక్కుల లింగస్వామి,కెప్టెన్‌బంజరకు చెందిన వెంకటేష్,మర్రికుంటకు చెందిన కృష్ణలు పేకాట ఆడుతుండగా స్థానికుల సమాచారం మేరకు పేకాట స్థావరంకు పోలీసులు చేరుకొని వారిలో మౌలానా, లింగస్వామిని అదుపులోకి తీసుకున్నారు. రూ.800,3 మోటార్ సైకిళ్లను వారి వద్ద నుండి స్వాధీనం చేసుకున్నారు.వెంకటేష్, కృష్ణలు పరారీ అయ్యారు.పేకాట ఆడిన నలుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.ఎస్సై సాయికుమార్‌తో పాటు పోలీస్ సిబ్బంది రాజేష్, మధు, వెంకటరత్నం, ట్రైనీ ఎస్సై రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

## కుక్కల దాడిలో కోతి మృతి

కోతికి అంత్యక్రియలు నిర్వహించిన పండితాపురం గ్రామస్తులు



**కామేపల్లి, జనవరి 17 (ప్రభాతవార్త):**

కుక్కల దాడిలో కోతి మృతి చెందడంతో గ్రామస్తులు అంత్యక్రియలు నిర్వహించిన సంఘటన కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో



శుక్రవారం చోటుచేసుకుంది.అందుకు సంబంధించిన వివరాలు స్థానికుల కథనం మేరకు ఇలా ఉన్నాయి.... కుక్కలు దాడి చేయడంతో ఓ కోతి మృతి చెందింది.ఈ విషయాన్ని తెలుసుకున్న గ్రామస్తులు మానవతా



దృక్పథంతో స్పందించి మృతి చెందిన కోతికి సాంప్రదాయబద్ధంగా అంత్యక్రియలు నిర్వహించారు.


## అప్పులబాధతో కౌలురైతు ఆత్మహత్య

**కూసుమంచి, జనవరి 17 (ప్రభాతవార్త) :**

అప్పులబాధతో రైతు ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని లోక్యాతండాలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన ప్రకారం వివరాలు లోక్యాతండా గ్రామానికి చెందిన వడ్తియా నవీన్‌కుమార్ (33) వ్యవసాయం చేస్తూ, మామిడి మొక్కల వ్యాపారం చేస్తుంటాడు. ఈ క్రమంలో వ్యవసాయం, వ్యాపారం నిమిత్తం అప్పులు చేశాడు. అట్టి అప్పుల వివరాలు తనభార్యకు సైతం తెలియజేయకుండా గోప్యంగా ఉంచగా, అప్పు ఇచ్చినవారు ఇంటికి వస్తూఉంటే వారికి సమాధానం చెప్పి పంపేవాడు. వారు తరచూ ఫోన్ చేయగా ఫోన్‌లోకూడా సమాధానం చెప్పేవాడు. పదిరోజుల క్రితం మొక్కల వ్యాపారం నిమిత్తం వెళ్తున్నానని చెప్పి ఇంటినుంచి వెళ్లిపోయాడు. కనీసం కుటుంబసభ్యుల ఫోన్‌కూడా ఎత్తకుండా ఉన్నాడని తెలిపారు. తీరా శుక్రవారం తాను కౌలుకు చేస్తున్న పొలంలో విగతజీవిగా పడిఉండడాన్ని దారిలో పోయేవారు గమనించి కుటుంబసభ్యులకు తెలియజేయడం జరిగింది. సమాచారం తెలుసుకున్న కూసుమంచి పోలీసులు ఎస్సై నాగరాజు ఘటనాస్థలికి వెళ్లి పరిశీలించగా పురుగుమందు తాగి మరణించినట్లు భావించి నవీన్‌కుమార్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించామని ఎస్సై తెలిపారు. భార్య స్వాతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలి...

**కామేపల్లి, జనవరి 17 (ప్రభాతవార్త):**



అర్హులైన వారందరికీ పూర్తిస్థాయిలో రేషన్ కార్డులు జారీ అయ్యే విధంగా అధికారులు కృషి చేయాలని బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు జాలె శ్రీను యాదవ్ శుక్రవారం కోరారు.గత 10ఏళ్ళుగా రేషన్ కార్డులు లేక పేద ప్రజలు సంక్షేమ పథకాలను కోల్పోయారన్నారు.రేషన్ కార్డులు జారీ ప్రక్రియను నిష్పక్షపాతంగా జరిగే విధంగా కృషి చేయాలని అన్నారు.రేషన్ కార్డులకు గ్రామాల్లో కొంత మంది పేర్లు వచ్చాయని, కొంతమంది పేర్లు రాలేదని ఆందోళన చెందుతున్నందున సమగ్ర సర్వేచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.రేషన్ కార్డుల విషయంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే పేద ప్రజలకు బీజేపీ పార్టీ అండగా ఉండి పోరాడుతుందని శ్రీను యాదవ్ స్పష్టం చేశారు.

## డ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా సంగెపు గోపి



**కల్లూరు, జనవరి 17, ప్రభాతవార్త**

ఉమ్మడి ఖమ్మం జిల్లా డ్యాన్సర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఖమ్మం భక్త రామదాసు కళాక్షేత్రంలో డ్యాన్సర్స్ అసోసియేషన్ యూనియన్ మీటింగ్ నిర్వహించారు. ఈ మీటింగ్‌లో కల్లూరు మండల డ్యాన్సర్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా సంగెపు గోపిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా నల్లగట్ల ఆర్కే , ట్రెజరరీగా మాతిపోగు రమేష్, ప్రచార కార్యదర్శిగా మేడి నాగబాబు, కార్యవర్గ సభ్యులుగా ఖమ్మంపాటి చందు, సాయి, అభయ రాజేష్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంప్లాయ్‌మెంట్ జిల్లా అధికారి విజేత, డ్యాన్సర్స్ అసోసియేషన్ జిల్లా కమిటి సభ్యులు శ్యాం మాస్టర్, రాయల నాగరాజు మాస్టర్, దాసరి చంటి మాస్టర్, భవాని శంకర్ మాస్టర్, వినయ్ మాస్టర్, బస్ మాస్టర్, గణేష్ మాస్టర్, ఈసీ ఆర్గనైజర్ పైళ్ళ సాయి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి...

### మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్



**టేకులపల్లి, ప్రభాతవార్త:**

బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి హరిప్రియ నాయక్ అన్నారు. శుక్రవారం టేకులపల్లి మండలంలో బిఆర్ఎస్ పార్టీ బలోపేతం చేయడం కోసమని మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ మండల అధ్యక్షుడు వరప్రసాద్ గౌడ్ జిల్లా పార్టీ నాయకులు లక్కినేని సురేందర్ రావు ఆధ్వర్యంలో మండలంలోని రాంపురం కొత్త తండా పి తావరియా తండా తడికలపూడి కోక్య తండా ముత్యాలంపాడు ఎక్స్ రోడ్డు సులనగర్ మద్రాస్ తండా బిల్లుడు తండా సాయిలు తిరిగి గ్రామసభలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..... టేకులపల్లి మండలంలో గ్రామ గ్రామాన బిఆర్ఎస్ పార్టీ బలోపేతాని కృషి చేయాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీల పేరు చెప్పి ప్రభుత్వం ఏర్పడినాక పథకాలను మరిచిందని అన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గోడ బాలు నాయక్ మండల నాయకులు బానోత్ కిషన్ నాయక్ యూత్ మండల అధ్యక్షుడు శివకృష్ణ బానోత్ రవి నాగేంద్ర పాల్గొన్నారు.

## అనాధ శరణాలయాలను తనిఖీ నిర్వహించిన న్యాయమూర్తి జి.భానుమతి



**కొత్తగూడెం లీగల్, జనవరి 17 - (ప్రభాతవార్త):**

తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ హైదరాబాద్ ఆదేశాల ప్రకారం శుక్రవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి కొత్తగూడెంలో ఉన్న అనాథ శరణాలయాలను ఆకస్మిక తనిఖీ చేశారు. శ్రీ స్నేహలత సంధ్యలత పిల్లల, వృద్ధాశ్రమం, శ్రీ జ్యోతి అనాధావృద్ధాశ్రమం, శ్రీ సత్య సాయి అనాధ వృద్ధాశ్రమాలను సందర్శించి వారికి కల్పిస్తున్న కనీస సౌకర్యాల గురించి ఆరా తీశారు. ఈ సందర్భంగ న్యాయమూర్తి ఆశ్రమ నిర్వాహకులను తగు సూచనలు ఇస్తూ... సౌకర్యాలు మెరుగుపరచుకోవాలని ఆదేశించారు. ఆశ్రమాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు.న్యాయ సంబంధమైన సమస్యలు ఏమైనా ఉంటే



డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీకు దరఖాస్తును ఇవ్వడం ద్వారా ఉచితంగా పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పి. నిరంజన్ రావు, సీనియర్ న్యాయవాది మెండు రాజమల్లు పాల్గొన్నారు.

## ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థికి సత్కారం

**ములకలపల్లి, జనవరి 17 (ప్రభాతవార్త):**

రాష్ట్రస్థాయి సైన్స్‌ఫెయిర్ పోటీల్లో ప్రథమ స్థానం సాధించిన మండల విద్యార్థి ఇనుకుర్తి ప్రణీత్‌ను ములకలపల్లి ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సత్కరించారు. మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లలో ఇటీవల జరిగిన రాష్ట్రస్థాయి సైన్స్‌ఫెయిర్ పోటీల్లో మొదటి స్థానం సాధించి మండలానికి మంచి గుర్తింపు



తీసుకురావడం జరిగింది. ఈ క్రమంలో స్థానిక ప్రెస్‌క్లబ్ కార్యాలయంలో ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు పోతుగంటి క్రాంతి ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు మాట్లాడుతూ ప్రణీత్ మారుమూల ప్రాంతం నుండి రాష్ట్ర స్థాయిలో మొదటి బహుమతి పొంది జాతీయ స్థాయి ప్రదర్శనకు చోటు లభించడం అభినందించదగ్గ విషయమన్నారు. ప్రణీత్ భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు. ఈక్రమంలో ప్రెస్‌క్లబ్ సభ్యులు మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ గౌరవ అధ్యక్షుడు పువ్వాల శ్రీనివాస్, కార్యదర్శి బజ్జూరి ఈశ్వరరావు, బండారు శివ, ముదిగొండ శ్రీనివాస్, సాగర్, మడివి రాము, సురేష్, బషీర్, ఇనుకుర్తి రామాచారి, సునీల్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.




## లంక ప్రాంతంలో వ్యవసాయ యోగ్యం కానీ భూమి గుర్తింపు

**-గోదావరిలో పడవ సహాయంతో లంకలో క్షేత్రస్థాయి పరిశీలన చేసిన తహసిల్దార్ అశోక్‌కుమార్, బృందం**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రైతు భరోసా పథకంలో వ్యవసాయ యోగ్యం కానీ భూములను గుర్తించాలనే ఉద్దేశ్యంతో చేపట్టిన సర్వేను దుమ్ముగూడెం మండలంలో తహసిల్దార్ మామిడి అశోక్‌కుమార్, రెవెన్యూ సిబ్బంది, వ్యవసాయ శాఖ సిబ్బందితో కలిసి శుక్రవారం క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టారు. దుమ్ముగూడెం రెవెన్యూ గ్రామం సున్నంబట్టి హ్యాబిటేషన్ లంక ప్రదేశాన్ని గోదావరిలో పడవ సహాయంతో లంకను చేరుకుని సర్వే నిర్వహించారు. సర్వే బృందంతో కలిసి క్షేత్రస్థాయి పరిశీలన అనంతరం సుమారు 37 ఎకరాల వ్యవసాయ యోగ్యం కానీ భూమిని గుర్తించారు. వ్యవసాయం యోగ్యం కానీ రాళ్ళగుట్టలతో నిండిన భూమిని గుర్తించినట్లు దుమ్ముగూడెం తహసిల్దార్ మామిడి అశోక్‌కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు రెవెన్యూ కార్యాలయ సిబ్బంది, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇల్లు కాలిపోయిన బాధిత కుటుంబానికి చేయూత

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



దుమ్ముగూడెం మండల పరిధిలోని టి.కొత్తగూడెం గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన కారం చెంచయ్య ఇల్లు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల పూర్తిగా కాలిపోయి, అభాగ్యులగా మారిన తరుణంలో స్థానిక భద్రాచలం రెడ్ క్రాస్ సొసైటీ క్లబ్ వారి సహకారంతో స్థానిక మండల నాయకుల సమన్వయంతో బాధితులకు అవసరపడే నిత్యావసర ,ఇంటి సామగ్రి ,ఆర్థికంగా కొంత నగదును శుక్రవారం శాసనసభ్యులు డా.తెల్లం వెంకటరావు చేతులమీదుగా అందజేశారు. కార్యక్రమంలో దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## నిషేధిత గంజాయి పట్టివేత

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*

ఉమ్మడి ఖమ్మం జిల్లా డిప్యూటీ కమిషనర్ జనార్ధన్ రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ గణేష్, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపర్డెంట్ తిరుపతిల ఆదేశాల మేరకు ఖమ్మం ఎన్ఫోర్స్మెంట్ సీఐ సీ.హెచ్. శ్రీనివాస్, సిబ్బంది కూనవరం రోడ్ లోని ఆర్టిఏ కార్యాలయం ఎదురుగా వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా ఆంధ్రప్రదేశ్‌కు చెందిన మల్లె శివ, శీలం మోహన్ కృష్ణలు గుంటూరుకు భద్రాచలం మీదుగా సీలేరు నుండి ఎండు గంజాయి బజాజ్ పల్సర్ బైక్ మీద 1.150 కేజీలను తరలిస్తున్నారని సమాచారం మేరకు అదుపులోకి తీసుకోవడం జరిగింది. వీరి వద్ద ఒక సెల్ ఫోన్, పల్సర్ బైక్, ఎండు గంజాయిని స్వాధీనం చేసుకోవడం జరిగింది. తదుపరి విచారణ నిమిత్తం భద్రాచలం ఎక్సైజ్ స్టేషన్‌కు తరలించడం జరిగింది. ఇట్టి తనిఖీలలో హెడ్ కానిస్టేబుల్ బాలు, కానిస్టేబుల్స్ సుధీర్, హరీష్, వెంకట్,విజయ్, హనుమంతరావు, ఉపేందర్ పాల్గొన్నారు.

# ఆధార్ సీడింగ్ ప్రక్రియ పూర్తి చేసి వెంటనే ప్రతిపాదనలు సమర్పించాలి

**-ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్**

*భద్రాచలం, ప్రభాతవార్త :*

ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఏజెన్సీ మండలాలలోని గిరిజన గ్రామాలలోని గిరిజన రైతుల పెండింగ్‌లో ఉన్న ఆధార్ సీడింగ్ ప్రక్రియ పూర్తి చేసి వెంటనే ప్రతిపాదనలు సమర్పించాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. శుక్రవారం ఐటీడీఏ కార్యాలయం నుండి టెలికాన్ఫరెన్స్ ద్వారా ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఏజెన్సీ మండలాల ఎంఈఓ, ఏఈఓ,



ఏవోలతో పెండింగ్‌లో ఉన్న గిరిజన రైతుల ఆధార్ సీడింగ్ జనరేట్‌పై మండలాల వారీగా ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 862, ఖమ్మం జిల్లాలో 312 మంది రైతుల ఆధార్ సీడింగ్ పెండింగ్‌లో ఉన్నాయని అన్నారు. అందుకు సంబంధిత అధికారులు మండలాల పరిధిలోని గ్రామాలలో ఉన్న గిరిజన రైతులందరి ఆధార్ సీడింగ్ జనరేట్ చేసి దానికి సంబంధించిన ప్రతిపాదనలు వెంటనే పంపించాలని, ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే నా దృష్టికి తీసుకొని రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ వివిధ మండలాల ఎంఈఓ లు, ఏఈవోలు, ఏవోలు తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలంలో జాతీయ రోడ్డు మాసోత్సవాలు

**-బైక్ ర్యాలీభద్రతా నిబంధనలపై పోలీసుల చైతన్య ర్యాలీ**

**-ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ తప్పనిసరి ఏఎస్పీ విక్రాంత్**

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త ::*




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు ఆదేశానుసారం భద్రాచలం ఏ ఎస్ పి సూచనల మేరకు భద్రాచలం సీఐ వై. సంజీవరావు ఆధ్వర్యంలో జాతీయ రోడ్డు భద్రత వారోత్స వాలు కార్యక్రమంలో భాగంగా భద్రాచలం పట్టణంలో శుక్రవారం బైక్ ర్యాలీని నిర్వహించారు. ఇట్టి ర్యాలీ భద్రాచలం బ్రిడ్జి వద్ద నుండి చర్ల రోడ్డు హోండా షోరూం వరకు వెళ్లి అక్కడ నుండి మరల కూనవరం రోడ్డు సీఆర్పిఎఫ్ క్యాంపు చేరుకొని మరల అంబేద్కర్ సెంటర్ మీదుగా ఫారెస్ట్ చెక్ పోస్ట్ వరకు వచ్చి ర్యాలీ ముగిసింది. అనంతరం అంబేద్కర్ సెంటర్లో వాహనదారులకు హెల్మెట్ గురించి ఏఎస్పీ విక్రాంత్‌కుమార్‌సింగ్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ ... రోడ్డు భద్రత నియమ నిబంధనలు పాటించాలని, అట్టి పాటించని యెడల పోలీస్, మోటార్ యాక్ట్ చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎంవిఐ వెంకట పుల్లయ్య, భద్రాచలం ట్రాఫిక్ ఎస్ ఐ మధుప్రసాద్, భద్రాచలం టౌన్ ఎస్ఐ విజయలక్ష్మి, ఫైర్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ట్రాఫిక్ సిబ్బంది,టౌన్ సిబ్బంది, ఫైర్ సిబ్బంది,ఫారెస్ట్ సిబ్బంది, ఆర్టీసిడిఎం, సిబ్బంది పట్టణ యువత పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలు జయప్రదం చేయాలి -సిపిఎం

*సారపాక, ప్రభాతవార్త :*




తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలు జయప్రదం చేయాలని బూర్గంపాడు మండల కమిటీ ఆధ్వర్యంలో వాల్ పోస్టర్లను ఆవిష్కరణ సారపాక పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ... సిపిఐ (ఎం) 4 వ తెలంగాణ రాష్ట్ర మహాసభలు సంగారెడ్డి జిల్లాలో జనవరి 25 నుండి 28 వరకు జరుగుతున్న రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని వాల్ పోస్టర్లను ఆవిష్కరణ చేయటం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు భయ్యా రాము, పాండవుల రామనాథం, ఎస్కె అబిధా, లక్ష్మి, మేడి ప్రభాకర్, గడిదేశి నాగేశ్వరావు, కనితి నాగయ్య, పాల్గొన్నారు.

## నేడు నవోదయ 6 వతరగతి ప్రవేశ పరీక్ష

*బూర్గంపహాడ్, జనవరి 17,ప్రభాతవార్త:*

బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల లో నవోదయ ఆరో తరగతి నందు ప్రవేశ పరీక్ష నేడు నిర్వహించనున్నట్లు మండల విద్యాశాఖ అధికారిఎదుసింహరాజు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. మొత్తం విద్యార్థులు 171మంది పరీక్ష రాయనున్నట్లు ఆయన తెలియజేశారు ఉదయం 11:30 నుండి మధ్యాహ్నం 1:30 పరీక్ష నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు. ప్రవేశ పరీక్ష రాసే విద్యార్థులు ఉదయం 10 గంటలకు పరీక్షా కేంద్రం కు చేరుకోవాలని తెలిపారు. పరీక్షా కేంద్రంలో 8 మంది ఇన్విజిలేటర్లు, చీఫ్ సూపరిండెంట్ గా ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రవిలా దేవి తాను పర్యవేక్షకులుగా వ్యవహరించనున్నట్లు తెలిపారు.

# స్వచ్ఛంద సేవా సంస్థల సేవలు అమోఘం

**-ఐఆర్‌సీఎస్ రాష్ట్ర జనరల్ సెక్రటరి శ్రీరాములు**

**క్యాన్సర్ నిర్ధారణ కొరకు ఉచిత వైద్య శిబిరాలు**

*భద్రాచలం, ప్రభాతవార్త :*

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, మారుతి నర్సింగ్ కాలేజ్, లయన్స్ క్లబ్ భద్రాచలం వారి ఆధ్వర్యంలో ఎస్ఆర్ వాసవి అసోసియేషన్ యుఎస్ఎల వారి సహకారంతో మారుతి నర్సింగ్ కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన నేత్ర శస్త్ర చికిత్స శిబిరములో ఉచితంగా 903 మందికి కంటి ఆపరేషన్లు ప్రఖ్యాతి చెందిన పుష్పగిరి కంటి ఆసుపత్రి సికింద్రాబాద్ వారి సారథ్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ తెలంగాణ రాష్ట్రశాఖ జనరల్ సెక్రటరీ ఎ. శ్రీరాములు ముఖ్య అతిథిగా పాల్గొని కళ్ళజోళ్ళ పంపిణీ చేసి ఈ కార్యక్రమం చేపట్టిన స్వచ్ఛంద సంస్థల



సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ఏ.శ్రీరాములు మాట్లాడుతూ ... మారుమూల పేద గిరిజన ప్రాంతమైనటువంటి భద్రాచలంలో కేన్సర్ వ్యాధి నిర్ధారణ కొరకు ప్రత్యేక వైద్యశిబిరాలు ఐఆర్‌సీఎస్ భద్రాచలం ఆధ్వర్యంలో చేవడతామని, అదే విధంగా ఐఆర్ఎస్ఎస్ రక్తనిధి కేంద్రానికి కావలసిన ఆధునిక పరికరాలు అందజేయుటకు చర్యలు చేపడతామని తెలియజేశారు.అనంతరం మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ యస్. వెంకటపుల్లయ్య మాట్లాడుతూ అంధత్వ నివారణ కొరకు స్వచ్ఛంద సంస్థల సేవలను కొనియాడారు.అదేవిధంగా డిస్ట్రిక్ కో ఆర్డినేటర్, ప్రోగ్రాం చైర్మన్ డా.ఎస్.ఎల్.కాంతారావు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ వారి అనుమతితో, ప్రాజెక్టు అధికారి ఐటిడిఎ భద్రాచలం బి.రాహుల్‌ల సహకారంతో పుష్పగిరి కంటి ఆసుపత్రి వారు ఈ కార్యక్రమమును నిర్వహించారని వారికి ధన్యవాదాలు తెలుపుతూ, 1200 మందికి కంటి అద్దాలు అందించేందుకు ఎంపిక చేయడం జరిగిందని, 900 మందిని కంటి ఆపరేషన్లకు ఎంపిక చేసినట్లు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో లయన్.జి. రాజారెడ్డి, లయన్ వై. సూర్యనారాయణ, చారుగుళ్ళ శ్రీనివాస్, డా.వై. భాను ప్రసాద్, డా. వి. కామేశ్వరరావు, జి.సంజీవరావు, రొటేరియన్ కె. అబ్రహం, జి. సుధాకర్రావు, డా.ఆర్.నారాయణ, గోళ్ళ భూపతిరావు, లయన్ పి. సీతారామిరెడ్డి, మారుతి కళాశాల సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేషన్ ఏర్పాట్లు విరమించుకోవాలి

**- గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను కలిసిన గిరిజన సంఘాల జేఏసీ నాయకులు**

*కొత్తగూడెం టౌన్, జనవరి 17 - ప్రభాతవార్త:*

జిల్లా కేంద్రమైన కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాట్లు విరమించుకోవాలని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను హైదరాబాద్ రాజ్‌భవన్‌లో గిరిజన సంఘాల జేఏసీ నాయకులు కలిశారు. పాల్వంచ, కొత్తగూడెం, సుజాతనగర్ మండలాల్లోని ఏజెన్సీ ప్రాంతాలను కలుపుతూ కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ కుడా రద్దు చేయాలని తెలంగాణ రాష్ట్ర గవర్నర్‌ను కలిసి విన్నవించారు.



కార్పొరేషన్ ఏర్పాటుతో గిరిజన హక్కులు, చట్టాలకు తీవ్ర విఘాతం కలుగుతుందని, పాల్వంచ, కొత్తగూడెం మున్సిపాలిటీప రిధిలోని ఏజెన్సీ ప్రాంతమైన పాల్వంచ ఏజెన్సీ, మున్సిపాలిటీ వివాదం కోర్టులో నడుస్తున్నందున మున్సిపల్ కార్పొరేషన్ చేయడం చట్ట విరుద్ధమన్నారు. గిరిజన ఆదివాసీ షెడ్యూల్ ప్రాంతాలను మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం రాజ్యాంగ విరుద్ధమని, 74వ రాజ్యాంగ సవరణ ఆర్టికల్ 243జెడ్సీ ప్రకారం ప్రకరణ 244 (1), 244 (2) ప్రకారం షెడ్యూల్డ్ ప్రాంతాలకు మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు వర్తింపులో మినహాయింపు ఉందని స్పష్టం చట్టం చెప్తున్నా రామవరం ఏజెన్సీ పరిధిలోని ఏడు వార్డులను మున్సిపల్ కార్పొరేషన్‌లో కలపడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ పేరుతో రాబోయే నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా ఎస్టీ నియోజకవర్గం కాకుండా చేసే కుట్రలను తిప్పికొట్టాలన్నారు. కార్యక్రమంలో భూక్యా సంజీవ్‌నాయక్, రమేష్ నాయక్, బానోత్ హుస్సేన్ నాయక్, బాడిసా బిక్షం, బానోత్ రాములు నాయక్, సపావత్ బాలక ఇష్ణ, బట్టు కష్ణ, వీరన్న, వీరు నాయక్, జర్పుల పరమేష్‌లు పాల్గొన్నారు.

# దేశ స్వాతంత్రాన్ని గుర్తించకపోవడం ఆర్ఎస్ఎస్ అవివేకం

*కొత్తగూడెం టౌన్, ప్రభాతవార్త:*

ఆరెస్సెస్ అధినేత మోహన్ భగవత్ వ్యాఖ్యలపై భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తీక్ ఆధ్వర్యంలో మోహన్ భగవత్ దిష్టిబొమ్మను ఊరేగించి నిరసన చేపట్టారు. భారత దేశానికి ఖినిజమైన స్వాతంత్ర్యంఖి అయోధ్యలో రామ మందిరం ప్రారంభమైన రోజే వచ్చిందన్న భగవత్ వ్యాఖ్యలు దేశ స్వాతంత్రం కోసం పోరాటం చేసి ప్రాణాలు వదిలిన సమరయోధులను కించపరిచే విధంగా ఉన్నాయని తక్షణమే తన వ్యాఖ్యలు ఉపసంహరించుకుని దేశానికి క్షమాపణ చెప్పాలన్నారు. లేకుంటే యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆయన్ని దేశంలో తిరగనివ్వమని హెచ్చరించారు. స్వాతంత్ర సమరంలో పోరాటం



చేయని ఆర్ఎస్ఎస్ వాళ్లకు చరిత్ర తెలియకపోతే గత కొన్ని సంవత్సరాలుగా ఆగస్టు 15 నాడు ఎర్రకోటపై జాతీయ జెండా ఎగరేసేస్తున్న వాళ్ళ నాయకుడు, ప్రధానమంత్రి మోడీ ని అడిగి తెలుసుకోవాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నో పోరాటలు చేసి దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిపెట్టిందని, దీన్ని ప్రపంచం గుర్తించిందని కానీ ఆర్ఎస్ఎస్ గుర్తించకాపోడం వాళ్ళ అవివేకానికి నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ పాల సత్యనారాయణ రెడ్డి, జిల్లా జనరల్ సక్రెటరీలు గులాం మతిన్, కుంచం వెంకటేష్, పల్లి ప్రణయ్, తాటి పవన్, కసనబోయిన రామూర్తి, (రాము) కొత్తగూడెం టౌన్ ప్రేసిడెంట్ మద్దెల జయ సూర్య, చుంచుపల్లి మండలం ప్రేసిడెంట్ అంతడుపుల శివ కుమార్, టౌన్ వైస్ ప్రెసిడెంట్ అల్లెపు రాజు, సాయి ప్రకాష్, పాల్వంచ రూరల్ ప్రెసిడెంట్ మెలిగ మహేష్, లక్ష్మిదేవిపల్లి మండలం సెక్రటరీ జీడీ మహేష్, అశ్వారావుపేట అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ రాహుల్, నవీన్, సందీప్ మాలోత్ విఘ్నేష్ నాయక్, షేక్ షఫీ మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఆధునిక టెక్నాలజీని ఉపయోగించి శస్త్రచికిత్సలు

**- పదేళ్లు లండన్‌ను ప్రాక్టీస్ చేశాను**
**- నా సేవలకు గుర్తింపుగా అవార్డులు**
**- మోకాళ్ల అరుగుదలకు శస్త్రచికిత్స చేయించుకోవాలి**
**- విలేఖరుల సమావేశంలో డాక్టర్ సునీల్ దాచేపల్లి**

*కొత్తగూడెం, జనవరి 17 - ప్రభాతవార్త:*

ఆధునిక టెక్నాలజీని ఉపయోగించి వైద్య రంగంలో అధునాతన శస్త్రచికిత్సలు అందించడం జరుగుతోందని, ఇప్పుడు అన్ని రకాల శస్త్రచికిత్సలు సులభతరం అవుతున్నాయని ప్రముఖ వైద్యులు సునీల్ దాచేపల్లి అన్నారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆను గాంధీ మెడికల్ కాలేజీలో చదువు అభ్యసించిన తర్వాతే పదేళ్లు లండన్‌లో అత్యాధునిక పద్ధతుల ద్వారా ట్రైనింగ్ పొందడం జరిగిందని, మరలా 2014లో మన భారతదేశానికి తిరిగి వచ్చానని, లండన్‌లో అభ్యసించిన అత్యాధునిక పద్ధతులు ఇప్పుడు తాము అమలు చేస్తున్నామన్నారు.



రోబోటిక్ జాయింట్ రీప్లేస్‌మెంట్ అనే అత్యాధునిక పద్ధతి ఈ మధ్యకాలంలో వచ్చిన పద్ధతి అని, దానిని కూడా పేషెంట్లకు అందిస్తున్నామని, ఇప్పటి వరకు తాను అన్ని రకాల ఆపరేషన్లు కలిపి రూ.18 వేలకు పైగా చేయడం జరిగిందన్నారు. దీనిలో 500 టీ ప్లస్ రోబోటిక్స్ జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జరీలు చేయడం జరిగిందని, భారతదేశంలో నేను చేస్తున్న సేవలు గుర్తించి ట్రైటింగ్‌టన్ హాస్పిటల్ మాంచెస్టర్ యూకే వారు ఆరు నెలల క్రితం నా సేవలకు గాను స్వర్ణ పతకం, అదే విధంగా టైమ్స్ ఆఫ్ ఇండియా హెల్త్ సైన్స్ నా సేవలకు గాను ఒక నెల క్రితం లెజెండ్ ఇన్ రోబోటిక్ జాయింట్ రీప్లేస్‌మెంట్ అవార్డును కూడా అందించారన్నారు. మోకాళ్ల అరుగుదల అనేది మనం రోజూ చూస్తున్నదే అని, దానిని అలా వదిలేస్తే తర్వాత రోజుల్లో బాత్‌రూం వరకు నడవటం కూడా కష్టతరం అవుతుందని అన్నారు. మనం ఈ రోజు వరకు కూడా మన సొంతంగా బాత్‌రూంకు వెళ్లి రావాలని, ఎందుకంటే వేరొకరి సహాయం తీసుకోవడం అంతగా బాగుండదని, కనుక ఇప్పుడు మోకాళ్ల అరుగుదలకు పలు చికిత్సలు వచ్చాయన్నారు. మొది రెండు స్టేజీల్లో ఇంజక్షన్ తీసుకోవచ్చని, కానీ ఆఖరి స్టేజీలో శస్త్రచికిత్స మాత్రమే పనిచేస్తుందని, ఎందుకంటే అప్పటికీ గుజ్జు మొత్తం ఇంకా కొత్త గుజ్జు రావడం జరగదని, చాలా మంది శస్త్రచికిత్సకు భయపడి ఇంజక్షన్ మాత్రమే చేసుకొని చాలా మోసపోతున్నారన్నారు. మీరు త్వరగా ఈ మోకాళ్ల అరుగుదలను కనుక్కొని శస్త్ర చికిత్స చేసుకోవడం మంచిదన్నారు. ఈ రోబోటిక్ సహాయంతో మోకాళ్ల మార్పిడి చేస్తే ఎక్కువ రోజులు మన్నిక వస్తుందని, ఇప్పుడు తాము చేసే పరికరం ఆక్సినియమ్ అని అన్నారు. ఇది ప్రపంచంలోనే బెస్ట్ ఇంప్లాంట్ మెటీరియల్, దీనిలో ఎక్కువ రోజులు మన్ని, జీవిత కాలంలో మరొక శస్త్ర చికిత్స చేయకుండా ఉపయోగపడుతుందని అన్నారు. ఈ రోబోటిక్ జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జరీ వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయని అన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

*చుంచుపల్లి, జనవరి 17 - ప్రభాతవార్త:*

బృందావనం, చుంచుపల్లి సబ్ స్టేషన్‌లో మరమ్మత్తుల నిమిత్తం శనివారం ఉదయం 9 గంటల నుంచి మద్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ లక్ష్మీనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. సబ్ స్టేషన్ పరిధిలోని విద్యానగర్ కాలనీ, నంద తండా, హౌసింగ్ బోర్డు, రాందాస్ తండా, చుంచుపల్లి తండా, విరీ నగర్, బధావత్ తండా, బాబు క్యాంప్, రాంనగర్, సర్వరం, బస్టాండ్, పోస్ట్ ఆఫీస్ సెంటర్, పరిసర ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని, విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించగలరు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## పార్టీ కోసం పాటు పడాలి....



*కొత్తగూడెం టౌన్, జనవరి 17 - ప్రభాతవార్త:*

ప్రతి ఒక్కరు పార్టీ కోసం పాటు పడాలని భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు, మాజీ జిల్లా అధ్యక్షుడు కొదమ సింహం పాండు రంగా చార్యులు అన్నారు. శుక్రవారం లక్ష్మీదేవిపల్లి సంజయ్ నగర్ లో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుడు గుట్టి ఉపేందర్ సింగ్, సతీమణిని ఘనంగా సన్మానించారు. మాలోత్ గాంధీ నాయక్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కొదమ సింహం మాట్లాడుతూ... భారతీయ జనతా పార్టీకి ఎంతో మంది సీనియర్ నాయకులు పార్టీ గురించి అహర్నిశలు పాల్పడి ఎంతో మందికి స్ఫూర్తి నిచ్చారని కొనియాడారు. ఈ కార్యక్రమం లో భారతీయ జనతా పార్టీ ధార్మిక్ సెల్ అధ్యక్షుడు గుమలాపురం సత్యనారాయణ, లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షులు మాలోత్ గాంధీ నాయక్, కొత్తగూడెం పట్టణ అధ్యక్షుడు గొడుగు శ్రీధర్ యాదవ్, రావుల రాము, రమేష్ పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## బస్తీదవాఖానాలో వైద్యుల నియామకం

*కొత్తగూడెం, జనవరి 17 - ప్రభాతవార్త:*



జిల్లాలో ఎన్‌హెచ్ఎంలో ఖాళీగా ఉన్న రెండు వైద్యాధికారుల పోస్టుల భర్తీ కోసం డీఎంహెచ్‌వో భాస్కర్ నాయక్ ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ ఇంటర్వ్యూకు హాజరైన డాక్టర్లకు బస్తీ దవాఖానాలో నియమించారు. డాక్టర్ కట్ట శరత్‌చంద్రకు కరకవాగు, డాక్టర్ అజీత్ ముషారఫ్‌కు చిట్టిరామవరం బస్తీ దవాఖానాల్లో నియిమస్తూ నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏవో డాక్టర్ బాలాజీ నాయక్, డీవై డెమో ఎండీ ఫైజ్ మొహియుద్దీన్, సూపరింటెండెంట్ సుదర్శన్, సీనియర్ అసిస్టెంట్ రత్నరాజు పాల్గొన్నారు.,

## దామరచర్ల గ్రామంలో ప్రత్యేక వైద్య శిబిరం

*చంద్రుగొండ ప్రభాతవార్త*

ద్దామరచర్ల గ్రామంలో ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ ప్రియాంక ఆధ్వర్యంలో శుక్రవారం వైద్య శిబిరం ఏర్పాటు చేసి గ్రామస్తులందరికీ వైద్య పరీక్షలు నిర్వహించారు. పలు రకాల వ్యాధులతో బాధపడుతున్న వారందరికీ మందులను అందజేశారు. అనంతరం గ్రామంలో ఇంటింటికి తిరిగి డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా ఎలాంటి వ్యాధులు కూడా దరిచేరవన్నారు. ముఖ్యంగా తాగిపడేసిన కొబ్బరి బోండాలు, ప్లాస్టిక్ డబ్బాలు, ఇంటి పరిసరాల్లో లేకుండా చూసుకోవాలన్నారు. అలాగే నీటి డ్రమ్ముల్లో ఉన్న నిల్వ నీటిని ప్రతివారం తీసివేయాలన్నారు. ఇలా చేయడం వల్ల దోమలు వృద్ధి చెందకుండా ఉంటాయన్నారు. అలాగే ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల రక్త పరీక్షలు అందుబాటులో ఉన్నాయన్నారు. దీనితోపాటు ప్రతి మంగళవారం, శుక్రవారం, ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య మహిళ, అమ్మకోసం, అనే పథకాలను ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. మహిళల్లో వస్తున్న దీర్ఘకాలిక వ్యాధులను సమూలంగా నివారించేందుకు ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. కావున మహిళలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజర్ ప్రకాష్ రావు, ఎమ్.ఎల్.హెచ్.పి హారికా, ఆరోగ్య కార్యకర్త భవాని, ఆశా కార్యకర్త వెంకటలక్ష్మి, గ్రామస్తులు పాల్గొన్నారు.

# క్రీడాకారులు తమ ప్రతిభతో జాతీయ స్థాయికి ఎదగాలి

## - క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలి

పాల్వంచ టౌన్, జనవరి 17 - ప్రభాతవార్త:
గెలుపు, ఓటమిని క్రీడాకారులు సమానంగా తీసుకొని క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా క్రీడాకారులకు సూచించారు. పాల్వంచ మండలం కిన్నెరసాని కొమరం భీమ్ యూత్ ఆధ్వర్యంలో ఆశ్రమ పాఠశాల గ్రౌండ్లో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ నాలుగు రోజులు పాటు నిర్వహించారు పోటీల్లో మండలం నుండి 20 టీములు పాల్గొనగా హోరాహోరీ జరిగిన మ్యాచ్లో కిన్నెరసాని జగన్నాధపురం ఫైనల్ మ్యాచ్ ఆడగా జగన్నాధపురం టీం గెలుపొందినది ముఖ్య అతిథిగా పాల్గొన్న సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా ఫస్ట్ ప్రైజ్ జగన్నాధపురం సెకండ్



ప్రై కిన్నెరసాని జట్లకు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సమావేశంలో సాబీర్ పాషా మాట్లాడుతూ కొమరం భీమ్ యువతను అభినందించారు క్రీడలను, క్రీడాకారులను ప్రోత్సహిస్తే మెరుగైన ఫలితాలు అందుతాయని, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తారని అన్నారు. భద్రాద్రి జిల్లాలో క్రీడాకారులకు కొదువలేదని, వారికి కావాల్సిన సదుపాయాలు, సౌకర్యాలు కల్పించేందుకు స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కృషి చేస్తున్నారని అన్నారు. జిల్లా స్థాయిలో రాణించిన క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ



స్థాయిలోనూ ప్రతిభ కనబర్చి జిల్లాకు వన్నె తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం సిపిఐ పట్టణ కార్యదర్శి అడుసుమిల్లి సాయిబాబు సిపిఐ మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, సిపిఐ మండల నాయకులు నిమ్మల రాంబాబు. కొంగర అప్పారావు ఎస్కే కాసిం విజయ్ కుమార్. కొమరం భీమ్ యువత వజ్జా రామకృష్ణ. వజ్జా విక్రాంత్ తాటి సురేష్, ఆరీఫ్. బోర ఉదయ్ రాంబాబు గోకినపల్లి అప్పారావు. శెట్టిపల్లి లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.




**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మీదేవిపల్లి, చంద్రుగొండ**

## 1535 యూనియన్ డైరీ ఆవిష్కరణ



పాల్వంచ టౌన్, జనవరి 17 - ప్రభాతవార్త:
కేటీపీఎస్ సెవెన్ స్టేజ్ చీఫ్ ఇంజనీర్ వెంకటేశ్వరావుని తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయిస్ యూనియన్ నూతన 1535 నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి సంవత్సర డైరీ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా చీఫ్ ఇంజనీర్కి సంక్రాంతి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సెక్రటరీ జనరల్ రాధాకృష్ణ, ప్రాంత అధ్యక్షులు అక్కినపల్లి వెంకటేశ్వర్లు, కార్యదర్శి వి.ధనయ్య, కుటుంబరావు, బాలాజీ నాయక్, శంకర్ మణి ఇతర కార్మికులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ లో సీఎంపీఎఫ్ 183వ బోర్డు ఆఫ్ ట్రస్టీల సమావేశం

## - పాల్గొన్న కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ కార్యదర్శి విక్రమ్ దేవ్ దత్

కొత్తగూడెం, జనవరి 17 - ప్రభాతవార్త:
2025 కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (సీఎంపీఎఫ్ఓ) 183వ బోర్డ్ ఆఫ్ ట్రస్టీల సమావేశంలో శుక్రవారం హైదరాబాద్ లోని సింగరేణి భవన్ లో జరిగింది. కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ కార్యదర్శి విక్రమ్ దేవ్ దత్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పింఛన్దారుల సంక్షేమం దృష్ట్యా పింఛన్ నిధి సుస్థిరతకు సమష్టిగా కృషి చేయాలని నిర్ణయించారు. తొలిసారిగా హైదరాబాద్ సింగరేణి భవన్ లో జరిగిన ఈ సమావేశంలో కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ ఉన్నతాధికారులు, కార్మిక సంఘాల ప్రతినిధులు, సీఎంపీఎఫ్ అధికారులు, బొగ్గు కంపెనీల ప్రతినిధులు పాలుపంచుకున్నారు. ఈ సందర్భంగా బొగ్గు ఉత్పత్తి ద్వారా దేశ అభివృద్ధికి కృషి చేస్తున్న



కార్మికులకు సామాజిక భద్రత కల్పించడం కోసం సీఎంపీఎఫ్ ద్వారా సేవల అందిస్తున్న విషయాన్ని ఆయన గుర్తుచేశారు. ఈ పింఛన్ సేవలను మరింత మెరుగు పరచడంతోపాటు, కార్మికులకు పింఛన్ భద్రతను కల్పించడంపై విస్తృతంగా చర్చించారు. పింఛన్ నిధిని ఆర్థికంగా పరిపుష్టి పరచడం, పింఛన్ నిధిని అత్యంత పారదర్శకంగా సమర్థవంతంగా వినియోగించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి రూపిందర్ బ్రార్, సంయుక్త కార్యదర్శి, ఫైనాన్సియల్ సలహాదారు నిరుపమా కొట్రూ, డిప్యూటీ డైరెక్టర్ జనరల్ సంతోష్, సీఎంపీఎఫ్



కమిషనర్ విజయ్ కుమార్ మిశ్రా, యూనియన్ల నుంచి బోర్డు ఆఫ్ ట్రస్టీలు రామేంద్ర కుమార్, కే.లక్ష్మారెడ్డి, డి.డి.రామానందన్, రాకేశ్ కుమార్, ఆశీశ్ క్రిష్ణ మూర్తి, డి.ఎన్.సింగ్, సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్, ఎస్ఈసీఎల్ సీఎండీ డాక్టర్ ప్రేమ్ సాగర్ మిశ్రా, కోలిండియా డైరెక్టర్(పర్సనల్) డాక్టర్ వినయ్ రంజన్, డైరెక్టర్ (ఫైనాన్స్) ముకేశ్ అగర్వాల్, సింగరేణి డైరెక్టర్లు డి.సత్యనారాయణ రావు, జి.వెంకటేశ్వరరెడ్డి, జీఎం(కో ఆర్డినేషన్) ఎస్.డి.ఎం.సుభానీ, జీఎం (వెల్ఫేర్) శ్రీనివాసరావు, సీఎంపీఎఫ్ రీజినల్ కమిషనర్ హరి పచౌరి తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్, గడ్డం వెంకటస్వామి విగ్రహ ప్రతిష్టకు భూమిపూజ

పాల్వంచ టౌన్, జనవరి 17 - ప్రభాతవార్త:



పాల్వంచ కేటీపీఎస్ ఆవరణంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్, గడ్డం వెంకటస్వామిల విగ్రహాల ఏర్పాటుకు శుక్రవారం భూమిపూజ చేశారు. మొట్టమొదటిసారిగా భారత రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ప్రపంచ మెచ్చుకోదగ్గ మేధావుడు అంటరానితనాన్ని రూపుమాపాలని ఎంతో ప్రయాసపడ్డ వ్యక్తి మహిళలు కూడా పురుషుడితో సమానంగా చదవాలి వాళ్లు కూడా మంచి నడవళ్లో ఉండాలని ఆలోచించిన మహనీయుడు ఎన్నో కష్టాలు పడి తన జీవితాన్ని ప్రజానీకానికి అంకితం చేసిన మహనుభావుడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ట పూజకి, మాజీ లేబర్ యూనియన్మినిస్టర్, ఐదుసార్లు ఎంపీగా గెలుపొందిన గడ్డం వెంకటస్వామి విగ్రహం కూడా భూమి పూజ చేయడం జరిగింది. ముఖ్య అతిథులుగా కేటీపీఎస్ ఏడో దశ సీఈ వెంకటేశ్వరరావు, కే టి పి ఎస్ 5,6 దశల చీఫ్ ఇంజనీర్ ఎం ప్రభాకర్ రావు, కేటీపీఎస్ ట్రైనింగ్ సెంటర్ చీఫ్ ఇంజనీర్ శ్రీనివాస్ బాబు బాబులు పాల్గొని భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ బీసీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఒసి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ 1535 యూనియన్ నాయకులు 327యూనియన్ నాయకులు1104 యూనియన్ నాయకులు టి ఆర్ వి కే స్ యూనియన్ నాయకులు, జాతీయ మాల విద్యుత్తు ఉద్యోగుల సంఘం జాతీయ అధ్యక్షుడు బూరుల విజయభాస్కర్ రావు నల్లబల్లి రాంబాబు సంపత్ జాకో ఎంసిహెచ్ వెంకటేశ్వరరావు గారు వినయ్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

చండ్రుగొండ ప్రభాతవార్త
వివిధ ప్రైవేట్ ఆస్పత్రుల్లో చికిత్స పొందిన నిరుపేదలకు సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన సిఎంఆర్ఎఫ్ చెక్కులను మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. శుక్రవారం అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ ద్వారా మంజూరైన రూ మూడు లక్షల రూపాయల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను శాసనసభ్యుడి ఆదేశాల మేరకు చండ్రుగొండ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు లబ్ధిదారుల ఇళ్లకు నేరుగా వెళ్లి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దారం గోవిందరెడ్డి, జిల్లా నాయకులు అంకిరెడ్డి కృష్ణారెడ్డి మాలోత్ బోజ్యా



నాయక్, అశ్వారావుపేట నియోజకవర్గ సేవాదళ్ ప్రధాన కార్యదర్శి ఫజల్ బక్ష్, సారేపల్లి శేఖర్, నల్లమోతు రమణ, అన్వర్, ఇమ్రాన్, రాముడు, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత మనందరి బాధ్యత

## - టూ టౌన్ ఎస్ఐ భూక్యా శ్రీనివాస్

కొత్తగూడెం క్రైం, ప్రభాతవార్త:
జాతీయ రోడ్డు భద్రత మహోత్సవాల్లో భాగంగా శుక్రవారం కొత్తగూడెం ఏరియా పరిధిలోని ప్రొఫెసర్ జయశంకర్ మైదానంలో వాకర్స్, యువకులకు ఈ అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కొత్తగూడెం టూ టౌన్ సబ్ ఇన్స్పెక్టర్ భూక్యా శ్రీనివాస్ మాట్లాడుతూ...



ఇప్పుడున్న పరిస్థితులలో వాహనాలు అధికంగా పెరగడంతో రోడ్డుపై ట్రాఫిక్ సమస్యల వలన ప్రయాణికుల భద్రత విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు, సలహాలు అందించారు. మీరు వాహనాలు డ్రైవింగ్ చేసేటప్పుడు సంయమనం పాటించాలని, సెల్ఫోన్లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదని, నిర్దేశిత వేగాన్ని మించి మీ వాహనాలను నడపవద్దన్నారు. ఇతర వాహనాలకు ఇబ్బంది కలిగేలా వాహనాలను పార్కింగ్ చేయవద్దన్నారు. వాహనాలను ఓవర్ టేక్ చేస్తున్నప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని, సురక్షితంగా ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చాలని, ట్రాఫిక్స్ సిగ్నల్స్ పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ ఏఎస్ఐ ఏస్తారు రాణి, కానిస్టేబుళ్ల వెంకటేశ్వరులు, రమేష్ స్థానికులు పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లికి ఘనంగా పంచామృతాభిషేకం

పాల్వంచ టౌన్, జనవరి 17 - ప్రభాతవార్త:



పాల్వంచ మండలంలోని కేశవాపురం - జగన్నాథపురం గ్రామంలో వెలిసిన కనకదుర్గ దేవస్థానం పెద్దమ్మతల్లి ఆలయంలో శుక్రవారం అమ్మవారికి పంచామృతాభిషేకం నిర్వహించారు. ముందుగా మేళతాళాలతో దేవస్థాన అర్చకులు, భక్తులు జన్మస్థలం వద్ద ఉన్న అమ్మవారికి పూజలు చేశారు. అనంతరం అమ్మవారి మూల విరాట్కు అభిషేకాలు చేశారు. ఆలయ ఈవో రజినికుమారి, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలపై ఐకేపీ సీసీ ఆధ్వర్యంలో సమావేశం



ముదిగొండ ప్రభాతవార్త.

ముదిగొండ మండల పరిధిలోని న్యూ లక్ష్మీపురం గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన నాలుగు పథకాల పై ముదిగొండ మండల తహశీల్దార్, ఎంపీడీఓ, ఎంపీఓ, ఏపీఎం ఆదేశాల మేరకు ఐకేపీ సీసీ అంబాల హరికృష్ణ ఆధ్వర్యంలో పొదుపు (డ్వాక్రా) సంఘాల మహిళలతో గ్రామ ప్రజలతో ముఖ్య సమావేశం ఏర్పాటు చేశారు.. ఈ సమావేశంలో భాగంగా ఐకేపీ సీసీ ఆంబాల హరికృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల అమలులో సమన్వయలోపం, ప్రచారలోపం ఉండకూడదని చెప్పారు. ఈ పథకాలు ప్రజలకు చాలా మేలు చేస్తాయని నిర్వాసితులకు సంబంధించి పథకాల వర్తింపుపై క్షేత్రస్థాయిలో పరిశీలించి తగు నిర్ణయం తీసుకోవాలన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా గొప్ప పథకమని ఆ పథకం అందని వారు నిరాశ చెందకుండా వారిని ఉపాధి హామీ పనులకు వెళ్లి మ రోసారి దరఖాస్తు చేసుకునే విధంగా అవగాహన కల్పించారు.వారి వెంట గ్రామ పంచాయితీ సెక్రటరీ డేగల సురేష్, విఓఏ కొట్టె సుభాషిని,గ్రామ సమాఖ్య అధ్యక్షురాలు పద్మ, కార్యదర్శి కుంచాల ఉమ, కోశాధికారి కన్నోజు అమరావతి ఫీల్డ్ అసిస్టెంట్ స్వరూప రాణి,డ్వాక్రా సంఘాల మహిళలు,గ్రామ పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి టీఆర్ఎస్ చిల్లర రాజకీయాలు మానుకోవాలి: కాంగ్రెస్ నాయకులు



మధిర జనవరి 17 ప్రభాతవార్త

ప్రభుత్వ నిబంధనలు కోర్టుల ఆదేశాలపై అవగాహన లేని బిజెపి బిఆర్ఎస్ నాయకులు చిల్లర రాజకీయాలు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ విమర్శించారు. గురువారం ఆత్కూరు రింగ్ రోడ్డు వద్ద బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు రాజకీయ ఉనికి కోసం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పై స్థాయిని మరిచి చిల్లర విమర్శలు చేశారని అన్నారు. ఏదైనా కూడలికి నామకరణం చేసే క్రమంలో జాతీయ నాయకుల పేర్లు గాని ఆ ప్రాంత అభివృద్ధికి కృషి చేసిన వ్యక్తి జ్ఞాపక అర్థం కాని నిబంధనలకు అనుగుణంగా పెట్టడం జరుగుతుందని, ఇది తెలియని అజ్ఞానంతో రాష్ట్రస్థాయి నాయకుడు మాట్లాడడం ఆయన అజ్ఞానానికి నిద ర్శనమన్నారు. కోర్టు ఆదేశాలతో జిల్లా కలెక్టర్ ఇచ్చిన సూచనలతో ఆత్కూరు సర్కిల్లో ఏర్పాటు చేసిన పేర్లను అధికారులు తొలగించడం జరిగిందని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధి పై మాత్రమే దృష్టి సారించి నాలుగు సార్లు ఎమ్మెల్యేగా ప్రజల ఆశీర్వాదంతో గెలిచిన భట్టి విక్రమార్క పై శ్రీధర్‌రెడ్డి చేసిన విమర్శలు సిగ్గుచేటని అన్నారు. అభివృద్ధి విషయంలో విమర్శలు చేయడం రాజకీయంగా మంచిదని దీనిని బిజెపి నాయకులు గుర్తిస్తే మంచిదని హితవూ పలికారు. ఈ సమావేశంలోచావా వేణు, కర్నాటి రామారావు, పాటిబండ్ల సత్యంబాబు,దారా బాలరాజు, దుంప ఉద్దండు రెడ్డి, వంశీ, హరిబాబు, రహీం, బాజీ, కోరంపల్లిచంటి,చక్రి పాల్గొన్నారు.

## వ్యవసాయ కార్మికులకు రూ.12వేలు ఇవ్వాలి

ములకలపల్లి, జనవరి 17 ప్రభాతవార్త:

ఎన్నికలలో వాగ్దానం చేసిన మేరకు భూమిలేని వ్యవసాయ కార్మికులకు రూ.12వేలు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రాంబాబు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ ఎటువంటి ఆదాయ వనరులు లేని వ్యవసాయ కార్మికులను ప్రభుత్వం గ్రామ సభల ద్వారా లబ్ధి దారులను గుర్తించి వారికి ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానం వెంటనే అమలు చేయాలని, కనీస వేతన చట్టం అమలు కోసం ప్రభుత్వం గ్రామాలలో ప్రచారం నిర్వహించి చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని కోరారు.

## గ్రామాలలో సర్వే వేగవంతం చేస్తున్న అధికారు లు



బోనకల్: ప్రభాతవార్త,,

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాలుగు పథకాలపై అధికారులు మండలంలో ముమ్మరంగా సర్వే నిర్వహిస్తున్నారు. శుక్రవారం మండల పరిధిలోని బోనకల్, రావినూతల, చిరునోముల, ముష్టికుంట్ల, గార్లపాడు, రామాపురం, లక్ష్మీపురం, తూటికుంట్ల గ్రామాలలో అధికారులు సర్వే నిర్వహించారు. ఈనెల 19వ తేదీతో సర్వే పూర్తి చేయాలని ప్రభుత్వం ఆదేశించడంతో అధికారులు సర్వే ను వేగవంతం చేశారు. రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల గుర్తింపు కోసం సర్వే నిర్వహించారు. మండల తహసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్, ఎంపీడీవో రురావత్ రమాదేవి, మండల వ్యవసాయ శాఖ అధికారి పసునూరి వినయ్ కుమార్, ఆర్.ఐ. గుగులోత్ లక్ష్మణ్ క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించారు. గ్రామాలలో ఇంటింటికి వెళ్లి సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ లు మరీదు త్రివేణి, బంధం రజిత, పండుగ అనూష, షేక్ హుస్సేన్ సాహెబ్, గోగుల హరికృష్ణ ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## నవోదయ ప్రవేశ పరీక్షకు ఏర్పాట్లుపూర్తి

మధిర జనవరి 17 ప్రభాతవార్త



జాతీయస్థాయిలో జవహర్ నవోదయ విద్యాసంస్థలలో ప్రవేశం కొరకు శనివారం పరీక్షలను నిర్వహించనున్నారు. ఇందుకుగాను మధిర పట్టణంలోని టీవిఎం ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన సెంటర్లో ప్రవేశ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మధిర మండల విద్యాశాఖ అధికారి వై ప్రభాకర్ తెలిపారు. ఈ సెంటర్ లో ఇంగ్లీష్ మీడియం 139 తెలుగు మీడియం లో 16 మొత్తం 155 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కానున్నారని తెలిపారు. విద్యార్థుల హాల్ టికెట్ నందు పరీక్ష సెంటర్ టివిఎం గర్ల్స్ హై స్కూల్ గా ఉన్నప్పటికీ మధిర మెయిన్ రోడ్ లోని టీవీఎం ఉన్నత పాఠశాలలో మాత్రమే పరీక్షా కేంద్రం ఉన్నదని విద్యార్థులు వారి తల్లిదండ్రులు సకాలంలో సెంటర్ కు రావాలని సూచించారు. అడ్మిట్ కార్డు తో పాటు ఆధార్ తీసుకుని రావలసిందిగా కోరారు. పరీక్షా సమయం ఉ. 11:30 నుంచి మధ్యాహ్నం 1:30 వరకు రెండు గంటల సమయం ఉంటుందని, ఎట్టి పరిస్థితుల్లో 11:30 తర్వాత పరీక్ష కేంద్రంలోకి అనుమతి ఉండదు కావున ఒక గంట ముందుగానే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. ఈ పరీక్షలకు పాలేరు నవోదయ విద్యాలయ సమితికి చెందిన జ్యోతి అబ్జర్వర్ గాను, వై ప్రభాకర్ వ్యవహరిస్తుండగా మేడేపల్లి శ్రీనివాసరావు చీఫ్ సూపరింటెండెంట్, విశ్వనాథం క్లర్క్ గా వ్యవహరించునున్నారు.

## పశువైద్యశాలను తనిఖీ చేసిన జిల్లా అధికారి

ములకలపల్లి, జనవరి 17, ప్రభాతవార్త:



ములకలపల్లి ప్రాథమిక పశువైద్య శాలను జిల్లా పశుసంవర్థక శాఖ అధికారి డాక్టర్ బి పురేందర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇటీవల కోళ్ళు న్యూ కా ్యస్ట డిసీస్(ఆర్‌డి) రోగంతో కోళ్ళు మరణాలు సంభవి స్తున్న నేపథ్యంలో హాస్పిటల్‌లో కోడిని పోస్టుమార్టంను డాక్టర్ పి రామకృష్ణచే నిర్వహించి వ్యాధి యొక్క లక్షణాలను గుర్తించారు. వీటిని దృష్టిలో ఉంచుకొని రైతులు పాటించవలసిన నియమాలను తెలిపారు. చిన్నపిల్లల్లో ఎఫ్ బి వ్యాక్సిన్, పెద్దవాటిలో ఆర్ డి వ్యాక్సిన్ వేపించాలని తెలిపారు. ఈ వాధి సోకిన కోళ్ళు శ్వాస వ్యవస్థలో ఇబ్బంది రావడం, పచ్చగా పారడం అదే విధంగా నరాలు పక్షవాతానికి గురవుతాయని పేర్కొన్నారు. కావున రైతులు తప్పకుండా వ్యాక్సిన్ వేయించుకోవాలన్నారు. త్వరలోనే ప్రభుత్వం నుండి వ్యాక్సిన్ తెప్పించే ప్రయత్నం చేస్తామని అప్పటి వరకూ రైతులు వీలైనంత జాగ్రత్తలు తీసుకోవాలని వీలైతే ప్రైవేట్ వ్యాక్సిన్ చేపించుకోవాలని సూచించారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## నాలుగు పథకాలు సర్వేలో లోపాలు లేకుండా నిర్వహించాలి



బోనకల్: ప్రభాతవార్త,,

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న 4 పథకాల లబ్ధిదారుల ఎంపిక పకడ్బందీగా చేయాలని జిల్లా పంచాయతీ అధికారిని (డిపిఓ) రాయరాల ఆశాలత ఆదేశించారు. మండల పరిధిలోనే చిన్న వీరవల్లి రెవిన్యూ పరిధిలోనే జానకిపురం గ్రామంలో రైతు భరోసా సర్వేను శుక్రవారం ఆమె పరిశీలించారు. అదేవిధంగా జానకిపురంలో రేషన్ కార్డుల వెరిఫికేషన్ ప్రక్రియను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. జానకిపురం రెవిన్యూ పరిధిలో నిర్మించిన ఫంక్షన్ హాలును, కొంత వ్యవసాయ భూమిలో ఫంక్షన్ హాలు నిర్మించిన విషయాన్ని ఆమె స్వయంగా పరిశీలించారు. ఈ స్థలానికి రైతు భరోసా కింద నమోదు చేయవద్దని సర్వే సిబ్బందిని ఆదేశించారు. అదేవిధంగా గ్రామంలో రేషన్ కార్డుల సర్వే ప్రక్రియను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ సర్వే ప్రక్రియను చేపట్టిందని తెలిపారు. సర్వేలో ఎటువంటి లోపాలు లేకుండా సమగ్రంగా నిర్వహించాలని ఆదేశించారు. గ్రామస్తుల నుంచి ఏమైనా ఫిర్యాదులు వస్తే దానికి సర్వే చేసిన వారే బాధ్యత వహించవలసి ఉంటుందని స్పష్టం చేశారు. సమగ్రంగా సర్వే చేయని వారిపై జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ చర్యలు తీసుకోనున్నట్లు అని తెలిపారు. ప్రభుత్వ నిర్దేశించిన సమయంలోనే గ్రామంలో సర్వే పూర్తి చేయాలన్నారు. ఈనెల 19 నాటికి సర్వే పూర్తి చేసి మరుసటి రోజు గ్రామ సభల నిర్వహించాలని ఆదేశించారు. అనర్హులను ఎట్టి పరిస్థితులలోనూ అర్హులుగా ఎంపిక చేయవద్దని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ అనిశెట్టి పున్నమ్ చందర్ ఎంపీడీవో రురావత్ రమాదేవి, మండల వ్యవసాయ శాఖ అధికారి పసునూరి వినయ్ కుమార్, గిర్దావర్ 1 గుగులోతు లక్ష్మణ్, ఏ ఈ ఓ గోగుల హరికృష్ణ, జానకి పురం, చిన్నబీరవల్లి పంచాయతీ కార్యదర్శులు కన్నెధర శ్రీనివాస్, బట్టు మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో ముమ్మరంగా సర్వే



మధిర జనవరి 17 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుపరచునున్న రైతు భరోసా రేషన్ కార్డుల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో భాగంగా మండలంలో చేపట్టిన సర్వే ముమ్మరంగా కొనసాగుతోంది. మండల పరిధిలోని దెందుకూరు గ్రామంలో తాసిల్దార్ రాళ్లబండి రాంబాబు, ఎంపీడీవో వెంకటేశ్వర్లు రేషన్ కార్డు సర్వేను పరిశీలించారు. అలాగే ఇల్లందులపాడు, కిష్టాపురం గ్రామాలలో రైతు భరోసా సర్వేను తాసిల్దార్ పర్యవేక్షించారు. క్షేత్రస్థాయిలో కొనసాగుతున్న సర్వే అందుబాటులో ఉన్న రికార్డు ఆధారంగా పారదర్శకంగా పూర్తి చేయాలని ఆయన సిబ్బందిని కోరారు.

# గిరిజన గ్రామాల్లోని పంటపొలాలకు సోలార్ ద్వారా విద్యుత్ సౌకర్యం

**- మండలంలోని గిరిజన గ్రామాల్లో ఐటీడీఏ పీవో విస్తృత పర్యటన**

**- గిరిజన రైతులు సద్వినియోగం చేసుకోవాలి: పీవో రాహుల్**



లక్ష్మీదేవిపల్లి, జనవరి 17 - ప్రభాతవార్త: ఏజెన్సీ గిరిజన గ్రామాలలో కరెంట్ సౌకర్యం లేని పంట భూములలో బోర్వెల్ వేసుకొని ప్రత్యామ్నాయంగా సోలార్ ద్వారా విద్యుత్ సౌకర్యం కల్పించుకొని సంవత్సరానికి రెండు పంటలు పండించుకొని జీవనోపాధి పెంపొందించుకోవడం చాలా సంతోషించదగ్గ విషయమని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. శుక్రవారం లక్ష్మీదేవిపల్లి మండలం బొజ్జలగూడెం, లక్ష్మీపురం, బంగారుచలక, గ్రామంలోని రైతులు కరెంటు సౌకర్యం లేకపోవడం వలన సోలార్ ద్వారా బోర్వెల్ పంపు సెట్లకు విద్యుత్ సౌకర్యం కల్పించుకొని పంటలు పండిస్తున్న వారి పంట పొలాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరెంటు సౌకర్యం లేక చాలామంది రైతులు వర్షాధార పంటలపై ఆధారపడి పంటలు పండించు కుంటున్నారని, చాలా గ్రామాలలో గిరిజనుల పంట పొలాలు నీటి సౌకర్యం లేక బీడు భూములుగా మారిపోతున్నాయని అన్నారు. ఈ గ్రామంలోని రైతులు సోలార్ ద్వారా విద్యుత్ సౌకర్యం కల్పించుకొని పంటలు పండించుకోవడం చాలా సంతోషకరమని ఈ సందర్భంగా రైతులను అభినందిస్తూ, ఈ ఆలోచన ఎవరి ద్వారా వచ్చిందని రైతులను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం మా గ్రామంలో నీటి సౌకర్యం లేక పంటలు పండించలేక చాలా భూములు బీడు భూములుగా మారిపోయాయని, 2017-18 సంవత్సరంలో రెడ్కో సంస్థ వారు గిరిజన రైతులకు ప్రత్యేకంగా సలహాలు, సూచనలు ఇచ్చి సోలార్ ద్వారా విద్యుత్ సౌకర్యం కల్పిస్తామని ముందుకు రావడంతో గ్రామంలోని రైతుల అందరం కలిసి బోర్ వెల్స్ తవ్వించుకున్నామని, ఈ బోర్వెల్స్ కి సోలార్ ద్వారా విద్యుత్ కనెక్షన్ ఇవ్వడంతో సంవత్సరానికి రెండు పంటలు పండించుకుంటున్నామని, దాదాపు పది ఎకరాల వరకు వివిధ రకాల పంటలు సాగు చేసుకుంటున్నామని అన్నారు. సోలార్ తో పాటు మా భూములకు విద్యుత్ సౌకర్యం కల్పిస్తే తప్పనిసరిగా పంటలు విరివిగా పండించుకొని మా భూములు సస్యశ్యామలము అయ్యేలా చూసుకుంటామని రైతులు పీవో కి తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, మైనింగ్ ఏ డి ఈ రమేష్, రెడ్కో జిఎం అజయ్ కుమార్, విద్యుత్ శాఖ ఏఈ రఘురామయ్య, ఉద్యానవన అధికారి ఉదయ్ కుమార్, ఏపీవో పవర్ ఏఈ మునీర్ పాషా ఫారెస్ట్ జాయింట్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి రామయ్య కు స్వర్ణ కవచాలంకరణ

భద్రాచలం కల్చరల్ ప్రభాత వార్త. భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానంలో ప్రతి శుక్రవారం స్వర్ణకవచా లతో సీతా లక్ష్మణ సమేత రామయ్య తండ్రికి అలంకరణను నిర్వహిస్తారు. ముందుగా ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాత సేవ నిర్వహించారు. అనంతరం ఆరాధన సేవా కాలం అభిషేకం నిత్యబలిహరణం యధావిధిగా నిర్వహించారు. తదుపరి బేడా మంటపం వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కళ్యాణ మండపంలో ఉత్సవ మూర్తులను అలంకరించి నిత్య కళ్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పదుల సంఖ్యలో భక్తులు నిత్యకళ్యాణం లో పార్గోన్నారు.



## ఇంకేంటి సర్వే పారదర్శకంగా ఉండాలి

**సంక్షేమ పథకాలు అర్హులకు అందడానికి ఇంటింటి సర్వే**

బూర్గంపహాడ్, జనవరి17, ప్రభాతవార్త:



రాష్ట్రప్రభుత్వం ప్రవే శపెడుతున్నటువంటి సంక్షేమ పథకాలు నిరుపేదలకు అందటానికి ఇంటింటి సర్వే పారదర్శకంగా ఉండాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అదరపు కలెక్టర్ వేణుగోపాలరావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన " ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ అభయ హస్తం" వంటి పథకాలు అమలు లో భాగంగా శుక్రవారం సోంపల్లి, లక్ష్మిపురం గ్రామంలో ఫీల్డ్ వెరిఫికేషన్ చేయడం జరిగింది. గతంలో సంక్షేమ పథకాల కోసం ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న వారు వివరాలును పథకాలకు అర్హులుగా గుర్తించడానికి ఇంటింటి సర్వే నిర్వహించి అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు ప్రతిష్టాత్మకంగా సర్వేను నిర్వహిస్తున్నామని అన్నారు. త్వరలో అమలయ్యే నాలుగు పథకాల అమలు విషయంలో ఈ సర్వే ఆధారంగా లబ్ధిదారులకు అందుతాయి అన్నారు. ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకొని లిస్టులలో పేర్లు రాని వారు వివరాలను కూడా సేకరించి ఉన్నతాధికారులకి పంపించడం జరుగుతుందన్నారు. సర్వే విషయంలో ప్రజలు పూర్తిస్థాయిలో సహకరించాలని సర్వే చేస్తున్నటువంటి వారు అడిగిన ప్రశ్నలకు సరైన సమాధానం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ వెంకట్రామిరెడ్డి, స్థానిక తహశీల్దార్ యండి. ముజాహిద్ , మండల అభివృద్ధి అధికారి జమలా రెడ్డి , ఏవో శంకర్ , ఆర్ ఐ నర్సింహా రావు , ఏఈఓ వైష్ణవి,, తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి రామయ్య సన్నిధిలో జీయర్ స్వామి ప్రత్యేక పూజలు

భద్రాచలం కల్చరల్ ప్రభాత వార్త



దక్షిణయోధ్యగా విరాజిల్లుతున్న శ్రీ భద్రాద్రి సీతారామచంద్ర స్వామి వారిని ఈరోజు అనగా శుక్రవారం శ్రీ త్రిదండి దేవనాథ రామానుజ జీయర్ స్వామి దర్శించుకున్నారు. ముందుగా ఆలయ అర్చకులు మంగళ వాయిద్యాలతో స్వాగతం పలికారు అనంతరం జీయర్ స్వామి భద్రాద్రి రామయ్య కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భం లో రాములోరి విశిష్టతను భక్తులకు వివరించారు తర్వాత ఆలయ అర్చకులు జీయరస్వామి ని శేషవాస్త్రాలతో ఘనం గా సత్కరించి తీర్థ ప్రసాదలను అందచేశారు.

# జిల్లా ఏఆర్ సిబ్బందికి మొబలైజేషన్ కార్యక్రమం ప్రారంభం

**- పోలీస్ శాఖలో విధులను నిర్వర్తించే ప్రతి ఒక్కరూ మానసికంగా, శారీరకంగా దృఢత్వాన్ని కలిగి ఉండాలి**

**- కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్**



కొత్తగూడెం క్రైం, జనవరి 17 - ప్రభాతవార్త: హేమచంద్రాపురంలోని జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో శుక్రవారం పోలీస్ పరేడ్ గ్రౌండ్లో జిల్లా ఏఆర్ సిబ్బందికి మొబైలైజేషన్ పరేడ్ కార్యక్రమం ప్రారంభమయ్యింది. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొత్తగూడెం డిఎస్పి రెహమాన్ పాల్గొన్నారు. ఈ రోజు నుండి 15 రోజుల పాటు జరిగే ఈ మొబలైజేషన్ కార్యక్రమంలో పోలీసు శాఖలో కాలానుగుణంగా అనుసరిస్తున్న శిక్షణను ఏఆర్ సిబ్బందికి అందించనున్నారు. పోలీసు శాఖలో పనిచేసే ప్రతి ఒక్కరూ మానసికంగా, శారీరకంగా దృఢత్వం కలిగి ఉన్నప్పుడే బాధ్యతాయతమైన విధులను క్రమశిక్షణతో నిర్వర్తించగలుగుతారని డిఎస్పీ రెహమాన్ ఈ సందర్భంగా అన్నారు. పోలీస్ శాఖలో క్రమశిక్షణ అనేది చాలా కీలకమని అందుకు అనుగుణంగా అందరూ భాద్యతగా పనిచేయాలని తెలిపారు. రిఫ్రెష్ కోర్స్ లాంటి మొబలైజేషన్ ఆర్మడ్ రిజర్వ్ సిబ్బందికి చాలా కీలకమని అన్నారు. శిక్షణా కాలంలో నేర్చుకున్న అంశాలను మర్చిపోకుండా ఉండటంతో పాటు శారీరకంగా దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం కూడా లభిస్తుందని తెలిపారు. పదిహేను రోజుల పాటు ఉత్సాహంగా పాల్గొని గతంలో శిక్షణలో పొందిన మెళుకువలను నివృత్తి చేసుకుంటూ ఇండోర్, ఔట్డోర్, ఫైరింగ్ ప్రాక్టీస్ లో ఉత్తమ ప్రతిభ చూపాలన్నారు. నిరంతరం విధులలో ఉండే పోలీసు అధికారులు, సిబ్బందికి వ్యక్తిగత, కుటుంబపరమైన, శాఖాపరమైన సమస్యలను పరిష్కరించేందుకు ఎల్లప్పుడూ ముందుంటామని వివరించారు. ఈ శిక్షణాకాలంలో ఎటువంటి అంతరాయం లేకుండా విజయవంతంగా పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ, అడ్మిన్ ఆర్ఐ లాల్ బాబు, ఎంటిఓ సుధాకర్, హోంగార్డ్స్ ఆర్ఐ నరసింహారావు, వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# గిరిజన మ్యూజియం పనులు సాధ్యమైనంత తొందరగా పూర్తి చేయాలి

**-ఐటిడిఏ పీవో బీ.రాహుల్**



భద్రాచలం, ప్రభాతవార్త : పర్యాటకులు సందర్శించడానికి ముస్తాబు చేస్తున్న గిరిజన మ్యూజియం పనులు సాధ్యమైనంత తొందరగా మిగిలిన పనులు పూర్తి చేసి త్వరలో ప్రారంభించే విధంగా కమిటీ సభ్యులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. శుక్రవారం ఐటిడిఏ ప్రాంగణంలోని గిరిజన మ్యూజియంను ఆయన సందర్శించి జరుగుతున్న పనులను ఆయన పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ పిల్లలు ఆడుకునే విధంగా క్రీడా పరికరాలు మరియు మ్యూజియంలో అమర్చిన సోలార్ విద్యుత్ లైట్ల ఏర్పాట్లు చాలా వరకు పూర్తి చేయడం జరిగిందని, అలాగే పర్యాటకులు బోటింగ్ చేయడం కోసం ఏర్పాటుచేసిన కుంటను పూర్తిగా శుభ్రం చేయించాలని, స్టాల్స్ ఏర్పాట్లు మరియు గిరిజన వంటకాలు తయారు చేసే ప్రదేశాలు, చుట్టుపక్కల ఉన్న చెత్తను తొలగించాలని గ్రామపంచాయతీ ఈవో శ్రీనివాస్ కు ఆదేశించారు. మ్యూజియం చూడడానికి వచ్చే పర్యాటకులకు ఇబ్బంది కలగకుండా చూడవలసిన బాధ్యత కమిటీ సభ్యులపై ఉన్నందున అందరూ ప్రత్యేక దృష్టి సారించి అన్ని సౌకర్యాలు సమకూరే విధంగా చూడాలని అన్నారు. ప్రస్తుతం మ్యూజియం నకు సుందరీకరణ పనులు జరుగుతున్నందున మ్యూజియం సిబ్బంది క్రీడాస్థలం లోని పరికరాలు మరియు సోలార్ విద్యుత్ లైట్లు, లాంతర్లు ఇతర వస్తువులపై ప్రత్యేకంగా నిఘ పెట్టి ఉంచాలని, ఏ వస్తువు దొంగిలించబడ్డ సంబంధిత కాపలాకాసే మ్యూజియం సిబ్బంది బాధ్యత వహించవలసి ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ చంద్రశేఖర్, ఎఫ్ డి ఓ ఉదయ్ కుమార్, ఏ సి ఎం వో రమణయ్య, డి ఈ హరీష్, ఏపీవో పవర్ ఏఈ మునీర్ పాషా, ఏడిఎంహెచ్ఓ చైతన్య, జేడీఎం హరికృష్ణ, మ్యూజియం ఇంచార్జ్ వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.



# ఖమ్మం నగరాన్ని మోడల్ నగరంగా అభివృద్ధి

## 30 కోట్లతో ఖమ్మం ఖిల్లా రోప్ వే పనులు
## దశల వారీగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తాం
## మంత్రి తుమ్మల
## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

ఖమ్మం కార్పొరేషన్ జనవరి 17 ప్రభాత వార్త

ఖమ్మం నగరాన్ని మోడల్ నగరంగా అభివృద్ధికి చిత్తశుద్ధితో చర్యలు చేపట్టామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. శుక్రవారం మంత్రి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని 3వ డివిజన్ బల్లేపల్లి జయనగర్ కాలనీలో ఎల్.ఆర్.ఎస్. నిధులు 2 కోట్లతో చేపట్టిన సైడ్ డ్రైన్ నిర్మాణం, ఖమ్మం ఇల్లందు ఆర్ అండ్ బి రోడ్డు నుండి ఎస్సి కాలని చర్చి వరకు జయనగర్ కాలనిలో రోడ్డు పురోగతి పనులు, టి.యు.ఎఫ్.ఐ.డి.సి.నిధులు ఒక కోటి 25 లక్షలతో 3 వ డివిజన్ నందు సి.సి.రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ,.. అభివృద్ధి పనులు జరుగుతున్న సమయంలో దివంగత కార్పొరేటర్ జగన్ మన మధ్య లేకపోవడం చాలా బాధాకరమని, ఆయన డివిజన్ లో ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చేందుకు చర్యలు తీసుకుంటామని



అన్నారు. గతంలో ఖానాపురం, బల్లెపల్లి, బాలాపేట్ నుంచి ఖమ్మం పట్టణంలో వచ్చిన వరద నివారణకు 200 కోట్లతో సర్ ప్లస్ నీరు ధంసలాపురం మీదుగా మళ్ళీ మున్నేరు వెళ్ళే విధంగా కాలువ నిర్మాణం చేపట్టాలని నిర్ణయించామని అన్నారు. ఖమ్మం ఖిల్లా, వెలుగుమట్ల అర్బన్ పార్క్ అభివృద్ధికి చర్యలు ప్రణాళికలు చేపట్టామని, ఈ రోజు వెలుగుమట్ల అర్బన్ పార్క్ కు 3 కోట్లు మంజూరు చేశామని అన్నారు. ఖమ్మం ఖిల్లా రోప్ వే ద్వారా సందర్శకులు వెళ్లేందుకు, పర్యాటక కేంద్రంగా తయారు చేసేందుకు 30 కోట్లతో పనులు చేపట్టామని అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం జనవరి 26 నుంచి అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, నూతన రేషన్ కార్డుల జారీ కార్యక్రమాలను ప్రారంభిస్తామని అన్నారు. మొదటి దశలో అత్యంత పేదలకు ప్రభుత్వ సహాయం అందుతుందని, తరువాత దశలవారీగా అర్హులందరికీ పథకాలు చేరేలా చర్యలు తీసుకుంటామని, ఎవరు కంగారు పడాల్సిన అవసరం లేదని మంత్రి స్పష్టం చేశారు. ఉగాది నుండి రేషన్ కార్డుల క్రింద సన్న బియ్యం పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. గతంలో ఎన్నడు లేని విధంగా ఈ సంవత్సరం మన జిల్లాలో లక్ష టన్నులు అధికంగా ధాన్యం సేకరణ జరిగిందని అన్నారు. సన్న రకం ధాన్యానికి 500 రూపాయలు బోనస్ అందించామని అన్నారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ..నూతన వైద్య కళాశాల జిల్లాకు రావడంతో పాటు జిల్లా ఆసుపత్రిలో అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తూ రోగులకు మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని, అలాగే మన పి.హెచ్.సి. లు, ఏరియా ఆసుపత్రిలను మంత్రి చొరవ వల్ల అభివృద్ధి చేసుకుంటూ పోతున్నామని అన్నారు. విద్యా రంగంలో మన పిల్లలు అద్భుతంగా ఎదగాలనే ఆకాంక్షతో జిల్లాలో 60 ఉన్నత పాఠశాలలో స్పోకెన్ ఇంగ్లీష్ కోర్సులు ప్రవేశ పెట్టామని, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా ఎప్పటికప్పుడు అవసరమైన మౌళిక వసతులు కల్పించుకుంటూ పోతున్నామని అన్నారు. జిల్లాలో 575 కోట్ల రూపాయలతో 2.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని, 160 కోట్ల బోనస్ ఇచ్చామని అన్నారు. భక్త రామదాసు, నాగార్జున సాగర్, ఇతర ఎత్తిపోతల పథకాల క్రింద సాగు సజావుగా అందేలా చర్యలు చేపట్టామని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, ఆర్ అండ్ బి ఇఇ యుగంధర రావు, కార్పొరేటర్లు మురళి, సైదులు, మలీదు వెంకటేశ్వర్లు , కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు దుర్గాప్రసాద్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు జిల్లా అధికారులు,ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కమిషనర్ ను కలిసిన సిపిఐ నాయకులు వీరన్న

ఖమ్మం కార్పొరేషన్ జనవరి 17 ప్రభాత వార్త



ఖమ్మం మున్సిపల్ సిపిఐ సమితి సభ్యులు..బోడ వీరన్న శుక్రవారం కలవడం జరిగింది.గతంలో మల్లెమడుగు డబల్ బెడ్ రూమ్ దగ్గర ఉన్నటువంటి సమస్యలను వారి దృష్టికి తీసుకువెళ్లగా రోడ్డు, డ్రైనేజీ పార్కు క్రీడా స్థలం కేటాయించి సుమారుగా రెండున్నర కోట్ల రూపాయలను సాంక్షన్ చేయడం జరిగింది ఈ రోజున అందరితో కలిసి మల్లెమడుగు డబల్ బెడ్ రూమ్ ప్రెసిడెంట్ బోడ..వీరన్న, కమిటీ సభ్యులు మరియు స్థానికులు అందరు కలిసి మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య గారిని ఆ సమస్యలను పరిష్కరించినందుకు కృతజ్ఞతగా వారిని సాల్వతో సత్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో అనిల్ ,యాకుబ్ రవి ,కృష్ణ తస్లిమ, సీతయ్య , రమేష్ ,రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## నందమూరి తారక రామారావు 29వ వర్ధంతిని జయప్రదం చేయండి

ఖమ్మం కార్పొరేషన్ జనవరి 17 ప్రభాత వార్త

నందమూరి తారకరామారావు 29వ వర్ధంతి సందర్భంగా ఖమ్మం జిల్లా తెలుగుదేశం జిల్లా పార్టీ కార్యాలయంలో శనివారం ఉదయం 9 గంటలకు వర్ధంతి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని టిడిపి నాయకులు కేతినేని హరీష్ పేర్కొన్నారు. టిడిపి కార్యాలయంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. ఈ సందర్భంగా స్థానిక ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరుగుతుంది. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నందమూరి అభిమానులు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా కోరారు. కూచిపూడి జై మల్లంపాటి రాము కాంపటి విజయ్ చింతనిపు నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## మందుల నిల్వలు సరఫరా సక్రమంగా నిర్వర్తించాలి

### ఔషధ పోర్టల్ లో అప్ డేట్ చేయాలి ట్రైని కలెక్టర్ మృనాల్ శ్రేష్ఠ

జనవరి 17, ప్రభాత వార్త:




జిల్లా వైద్య ఆరోగ్య కార్యాలయం ఐ డి ఓ సి లో ఫార్మాసిస్ట్ ల వర్క్ షాప్ జరిగింది. ఈ వర్క్ షాప్ కు ముఖ్య అతిధిగా ట్రైని కలెక్టర్ మృనాల్ శ్రేష్ఠ హాజరై మాట్లాడుతూ... మందుల నిలవలు, సరఫరా లు ఈ ఔషది పోర్టల్ లో అప్ డేట్ చేసి రోగులకు ఇబ్బంది కలుగకుండా చూడాలని ట్రైని కలెక్టర్ మృనాల్ శ్రేష్ఠ అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి కళావతి బాయి మాట్లాడుతూ ఫార్మాసిస్ట్ లు జిల్లా లో అన్ని ఆసుపత్రిలలో సరిపడా మందులను నిలువ ఉంచి రోగులకు సరిపడా మాత్రలను అందించి ఆరోగ్యాలను కాపాడాలని కోరారు. డీసీ ఎచ్ ఎస్ డాక్టర్ రాజశేఖర్ గౌడ్ డాక్టర్ సైదులు, డాక్టర్ చందునాయక్, డాక్టర్ వెంకట రమణ, సిబ్బంది పాల్గొన్నారు.

## వైభవోపేతంగా రామయ్య నిత్య కళ్యాణం:

**భద్రాచలం కల్చరల్ ప్రభాతవార్త :** భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయంలో శుక్రవారం నిత్య కళ్యాణ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామున 4:30 గంటలకు ఆలయ తలుపులు తెరిచి రామయ్యకు సుప్రభాత సేవ ఆరాధన, సేవా కాలం,నిత్య బలిహరణ మరియునిత్య హోమాలు నిర్వహించారు అనంతరం శ్రీ సీతారామ లక్ష్మణ సమేత ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించిన నిత్య కళ్యాణ మండపంఅయిన బేడా మండపంలో వుంచి ముందుగా విశ్వక్సేన ఆరాధన పుణ్య వచనం చేశారు. అనంతరం అర్చక స్వాములు వేదమంత్రోచ్ఛరణలు నడుమ రామయ్యకు నిత్య కళ్యాణ వేడుకను ఘనంగా నిర్వహించారు.పదుల సంఖ్యలో దంపతులు నిత్య కళ్యాణం లో పాల్గొని అత్యంత భక్తి శ్రద్ద లతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు అనంతరం స్వామివారి అంతరాలయ దర్శనం చేసుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.




## పోలీస్ సంక్షేమ ఉన్నత పాఠశాలకు భవన నిర్మాణం

### కమిషనర్ సునీల్ దత్ సతీమణి చైర్ పర్సన్ నిషిత శర్మ

క్రైమ్ ఖమ్మం జనవరి 17 ప్రభాతవార్త :



ఖమ్మం నగరంలోని పోలీస్ కమిషనరేట్ కార్యాలయం సమీపంలోని శ్రీకృష్ణ ప్రసాద్ ఉన్నత పాఠశాల నూతన భవన నిర్మాణానికి శుక్రవారం శంకుస్థాపన చేశారు జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్తు సతీమణి పాఠశాల చైర్పర్సన్ నిశిత శర్మ చొరవతో పోలీస్ సంక్షేమ ఉన్నత పాఠశాల అభివృద్ధి కోసం శ్రీకారం చుట్టారు ఈ సందర్భంగా కమిషనర్ దంపతులు మాట్లాడుతూ ఫౌండేషన్ టీం నిర్వాహకులు కృష్ణ ఏధుల శ్రీనివాస్ సుబ్బారావు అజిత శర్మ అరుణ వారి సహకారంతో అతి త్వరలోనే పనులు పూర్తి చేయాలని నిర్ణయించామన్నారు పేద విద్యార్థులకు ఉన్నతమైన విద్యను అందించాలని లక్ష్యంతో కొనసాగుతున్న కృష్ణ ప్రసాద్ మెమోరియల్ పాఠశాల ఆదర్శనీయమన్నారు ప్రైమరీ విద్యార్థుల తరగతుల కోసం ప్రస్తుతం ఉన్న భవనం శిథిలావస్థలో ఉండటంతో సామాజిక సేవలో భాగంగా విరుతసా ఫౌండేషన్ వారి సౌజన్యంతో ఈ భవనాన్ని నిర్మిస్తున్నట్లు పేర్కొన్నారు ఈ సందర్భంగా విద్యార్థులకు బ్యాగులు తినుబండారాల బాక్సులు అందజేశారు. ఆర్మీ రిజర్వుడు ఏసీబీ నరసయ్య సుశీల్ సింగ్ ఆర్ఐ కామ రాజు సురేష్ స్కూల్ ప్రిన్సిపల్ శ్రీనివాసరాజు అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## నాలుగవ డివిజన్లో యూపీ హెచ్ సి నిర్మాణాన్ని పరిశీలించిన అధికారులు

ఖమ్మం కార్పొరేషన్ జనవరి 17 ప్రభాత వార్త



ఖమ్మం మున్సిపల్ కమిషనర్ ఆదేశాలను అనుసారం నాలుగో డివిజన్లో నిర్మిస్తున్నటువంటి యూపీహెచ్ఎస్సి (గిశిబీది) భవన నిర్మాణ పనులను శీని, నిని, దీని శుక్రవారం పరిశీలించడం జరిగినది. అక్కడ భీములు స్టీల్ వర్క్ జరుగుతున్నందున నిర్మాణం కోసం ఉపయోగిస్తున్న స్టీల్ ఎలా ఉపయోగిస్తున్నారు పనులు ఎంతవరకు వచ్చాయి అనేది పరిశీలించడం జరిగినది. శీని రంజిత్ కుమార్, ఈ ఈ కృష్ణా లాల్, డి ఈ ధరణి, ఏఈ యాకూబ్ అలీ మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## నగరంలో గోడలపై పల్లెటూరి అందాలు

ఖమ్మం కార్పొరేషన్ జనవరి 17 ప్రభాత వార్త

ఖమ్మం మునిసిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య ఆదేశానుసారం హార్టికల్చర్ ఆఫీసర్ బెల్లం రాధిక గ ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ నందు సిటీ బ్యూటిఫికేషన్ లో భాగంగా బ్యాంక్ కాలనీ కరెంట్ ఆఫీస్ లైన్ వాల్ , రాపర్తి నగర ఫ్లైఓవర్ , మినిస్టర్స్ క్యాంప్ ఆఫీస్ రోడ్డు వాల్, పెయింటింగ్ వేయించటం జరిగింది, పల్లెటూరి వాతావరణాన్ని ప్రతిబింబించేలా ఉన్నాయని పలువురు కనియడుతున్నారు






# నిరుపేదల శ్రేయస్సే ప్రభుత్వ లక్ష్యం

**- మణుగూరులో సీఎంఆర్ఎఫ్ చెక్కులు**

**పంపిణీ చేసిన ఎమ్మెల్యే పాయం**

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 17 :*

నిరుపేదల శ్రేయస్సే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని, ప్రజాప్రభుత్వం కాంగ్రెస్‌ప్రభుత్వమని అన్నివర్గాల నిరుపేదలకు అండగా ఉంటుందని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజాభవన్‌లో మణుగూరు, కరకగూడెం మండలాలకు చెందిన లబ్ధిదారులకు రూ.3,75,000 విలువగల సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నిరుపేదల సంక్షేమమే రాష్ట్రప్రభుత్వ ధ్యేయమని అర్హులైన ప్రతిఒక్క కుటుంబానికి రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అందేలా కృషిచేస్తానన్నారు. పినపాక నియోజకవర్గానికి



3,500ల ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయని, అర్హులైన ప్రతిఒక్కరికి ఇండ్లను కట్టించి ఇస్తామన్నారు. అవసరమైతే మరో 1000 ఇండ్లు కూడా తీసుకువస్తానని అన్నారు. అన్నివర్గాల పేదలకు న్యాయం చేస్తానని, పార్టీలకు అతీతంగా ఇండ్లు కట్టిస్తానని ఆయన అన్నారు. సీఎం సహాయనిధి నుంచి మంజూరైన డబ్బును లబ్ధిదారులు జాగ్రత్తగా కుటుంబ అవసరాలకు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, మహిళా మండల అధ్యక్షురాలు కూరపాటి సౌజన్య, మండల, పట్టణ కాంగ్రెస్‌పార్టీ నాయకులు కూచిపూడి బాబు, సామా శ్రీనివాసరెడ్డి, దొబ్బల వెంకటప్పయ్య, తూపూడి శ్రీను, ఎస్.గణేష్‌రెడ్డి, అశ్వాపురం, పినపాక, కరకగూడెం మండలాల కాంగ్రెస్‌పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా లబ్ధిదారుల సర్వే

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 17 :*



మణుగూరు మండలంలో లబ్ధిదారుల జాబితా తయారీ కోసం ముమ్మరంగా అధికారులు సర్వే నిర్వహిస్తున్నారు. మణుగూరు తహశీల్దార్ రాఘవరెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసరావుల ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని పలు గ్రామాల్లో రాష్ట్రప్రభుత్వం అమలుచేయబోయే రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయభరోసా, ఇందిరమ్మ ఇండ్లు, కొత్తరేషన్‌కార్డుల కోసం లబ్ధిదారుల ఎంపిక, జాబితా తయారీ కోసం సర్వే నిర్వహించారు. ఈ నెల 20వరకు వెరిఫికేషన్ నిర్వహించి 20 నుంచి 24వరకు గ్రామసభలు ఏర్పాటుచేస్తామని, 26న లబ్ధిదారులకు పత్రాలు జారీ చేయనున్నట్లు వారు తెలిపారు.

## సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరుచేయాలి

**- పినపాక ఎమ్మెల్యే పాయంను కలిసిన ఐఎఫ్‌టీయూ నాయకులు**

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 17 :*



సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరుచేయాలని కోరుతూ ఐఎఫ్‌టీయూ నాయకులు శుక్రవారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును కలిసి వినతిపత్రం అందజేశారు. అదేవిధంగా చింతలక్ష్మినగర్ గ్రామానికి తాగునీటి సరఫరా చేయాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ రాష్ట్ర నాయకులు ఎస్డీ నాసర్‌పాషా, మిడిదొడ్ల నాగేశ్వరరావు, నల్లా రమేష్, సాధనపల్లి రవి తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు సకాలంలో వేతనాలు చెల్లించాలి

**- మణుగూరు ఏరియా ఎస్వోటూ**

**జీఎంకు ఐఎఫ్‌టీయూ నాయకుల వినతి**

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 17 :*

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో పనిచేసే కాంట్రాక్టు కార్మికులకు సకాలంలో వేతనాలు చెల్లించాలని, పీఎఫ్ వివరాలు, పెనాల్టీ రద్దు తదితర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో శుక్రవారం ఏరియా ఎస్వోటూ జీఎం డి.శ్యాంసుందర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్డీ నాసర్‌పాషా, మిడిదొడ్ల నాగేశ్వరరావు, నల్లా రమేష్, ఆంగోత్ మంగీలాల్, సాధనపల్లి రవి, బాలు, ప్రసాద్, గురుమూర్తి, శివరామకృష్ణ, రజబ్‌అలీ, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 20న ఛలో భద్రాచలం

**- ఆదివాసీ సంక్షేమపరిషత్ రాష్ట్ర కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు**

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 17 :*



ఈ నెల 20న ఛలోభద్రాచలం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆదివాసీ సంక్షేమపరిషత్ రాష్ట్ర కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు తెలిపారు. ఆయన శుక్రవారం మణుగూరులో ఆ సంఘం సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఏజెన్సీలో 1/70 చట్టాన్ని ప్రభుత్వ అధికారులు పటిష్టంగా అమలుచేయాలని, ఇందిరమ్మ కమిటీలను రద్దుచేసి పీసా కమిటీల ద్వారా ఎన్నికలు నిర్వహించాలని తదితర డిమాండ్లతో ఐటీడీఏలను ముట్టడించి మహాధర్నా కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఏజెన్సీలోని ఆదివాసీలు పెద్దఎత్తున తరలివచ్చి మహాధర్నాను జయప్రదం చేయాలని కోరారు. తొలుత ఛలోభద్రాచలం ప్రచార కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సమావేశంలో మణుగూరు మండల అధ్యక్షులు సోలం హరిశంకర్, జిల్లా నాయకులు వాగబోయిన శ్రీను, ఈసం సూర్యం, రవికుమార్, రమణ, కోటి, కుమారస్వామి, శ్రీను, శివ, సాయి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అన్ని సర్వేలు పారదర్శకంగా నిర్వహించాలి

**- బీఆర్ఎస్‌పార్టీ మణుగూరు**

**మండల కన్వీనర్ కుర్రి నాగేశ్వరరావు**

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 17 :*



రాష్ట్ర ప్రభుత్వం అమలుచేయ బోయే పథకాలకు అన్నిసర్వేలను పారదర్శకంగా నిర్వహిం చాలని మణుగూరు మండల బీఆర్ఎస్‌పార్టీ కన్వీనర్ కుర్రి నాగేశ్వరరావు అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు పట్టణంలోని బీఆర్ఎస్‌పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రప్రభుత్వం నాలుగు పథకాలను అమలుచేసేందుకు సర్వేలు నిర్వహిస్తుందని, ఎటువంటి పొరపాట్లు లేకుండా పారదర్శకంగా అధికారులు, సిబ్బంది గ్రామాల్లో, పట్టణాలలో సర్వేలు నిర్వహించాలని అన్నారు. ప్రతి నిరుపేద కుటుంబానికి పథకాలు అందేవిధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. అర్హులైన ప్రతిఒక్కరికి రైతుభరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రైతుకూలీలకు రూ.12వేలు, కొత్తరేషన్‌కార్డులు అందేలా పార్టీలకు అతీతంగా సర్వేలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పట్టణ కన్వీనర్ కుంటా లక్ష్మణ్, కోకన్వీనర్లు బోశెట్టి నవీన్, నూకారపు రమేష్, వట్టం రాంబాబు, ముద్దంగుల కృష్ణ, ఆవుల నర్సింహారావు, తాళ్లపల్లి రాహుల్‌గౌడ్, జక్కం రంజిత్‌కుమార్, గుర్రం సృజన్, పద్దం శ్రీనివాస్, శ్రీను పాల్గొన్నారు.

## మాదిగలకు 12 రిజర్వేషన్ కల్పించాలి

**యువగర్జ సభను జయప్రదం చేయండి**

**మాదిగ జే.ఏ.సి.జిల్లా జనరల్ సెక్రటరీ దేపంగి వెంకటరమణ**

*అశ్వాపురం టౌన్,ప్రభాతవార్త, జనవరి 17*



మండల పరిధిలోని మల్లెమడుగు గ్రామంలో ఏర్పాటు చేసిన మాదిగ జే.ఏ.సి. ముఖ్యనాయకుల సమావేశంలో మాదిగ జే.ఏ.సి. జిల్లా జనరల్ సెక్రటరీ దేపంగి వెంకటరమణ మాట్లాడుతూ యస్.సి. వర్గీకరణలో మాదిగలకు జనాభా దమాషా ప్రకారం 12 రిజర్వేషన్ లక్ష్యంగా, మాదిగ జే.ఏ.సి. వ్యవస్థాపకులు , తెలంగాణ రాష్ట్ర తొలి యస్.సి.కార్పొరేషన్ చైర్మన్ డా.పిడమర్తి.రవి నాయకత్వంలో ఫిబ్రవరి 2న ఉస్మానియా యునివర్సిటీ లో జరుగు విద్యార్థి యువ గర్జన సభ ను జయప్రదం చేయాలని మాదిగ కోరారు. మాదిగలతో పాటు యస్.సి.లోని 56 ఉప కులాలకు వారి జనాభా దమాషా ప్రకారం వర్గీకరణ జరగాలని,ఈ న్యాయపరమైన వర్గీకరణకు మాల సోదరులు వాట ఎంతో చెప్పాలని, అందరికి సమన్యాయం చేయటంలో ముందుండాలని అన్నారు. యస్.సి.వర్గీకరణ అన్ని అవంతరాలు ఎదురైనా సుప్రీం కోర్టు తీర్పును అమలు చేస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుకు రావటం హర్షనీయం అన్నారు.ఈ సమావేశంలో మాదిగ జే.ఏ.సి. మంద రాంబాబు, నందిపాటి సైదులు,మచ్చ నాగేశ్వరావు, కంభంపాటి వినోద్, నంద్ర నరేష్,కత్తి చంటి,గొడ్ల నవీన్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## వాహనదారులు భద్రతా నియమాలు పాటించాలి


*పినపాక ప్రభాతవార్త, జనవరి 17.*



రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తే ప్రమాదాలను నివారించగలమని, వాహన దారులు భద్రతా నియమాలను కచ్చితంగా పాటించాలని ఇ బయ్యారం సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు అన్నారు.ఇ బయ్యారం క్రాస్ రోడ్ లో సి ఐ వెంకటేశ్వర్రావు, ఎస్సై రాజ్ కుమార్ ఆదేశాలతో రోడ్డు భద్రత మాసోత్స వాలు పురస్కరించుకొని ఆటో డ్రైవర్లు వాహన డ్రైవర్లతో కలిసి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో హెడ్ కానిస్టేబుల్ మలుసూరు అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ వాహనాలు నడిపేటప్పుడు చిన్నపాటి అశ్రద్ధ వలన పెద్ద దిక్కును కోల్పోతే కుటుంబం మొత్తం రోడ్డున పడుతుందన్నారు. వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని సూచించారు.ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని,కార్లు నడిపేవారు సీటు బెల్టు పెట్టుకోవాలన్నారు. ముఖ్యంగా మద్యం తాగి వాహనం నడపవద్దని,ఫోన్లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయొద్దని అవగాహన కల్పించారు.హెల్మెట్ ధరించి వాహనాలు నడుపుతున్న వాహనదారులను అభినందించారు. కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు, వానదారులు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రోళ్ళపాడు ప్రాజెక్టుతో నియోజకవర్గం సస్యశ్యామలం

**లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం లను పూర్తి చేస్తాం.. చెక్ డ్యాములను నిర్మిస్తాం.. ఇరిగేషన్ శాఖ రివ్యూ మీటింగ్ లో ఐడిసి చైర్మన్ మువ్వ..**



*ఇల్లందు, జనవరి 17, (ప్రభాతవార్త):* రోళ్ళపాడు ప్రాజెక్టుతో నియోజకవర్గంలోని బీడు బారిన నేలలను సస్యశ్యామలం చేస్తానని తెలంగాణ ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్(ఐడిసి) చైర్మన్ మువ్వ విజయ్ బాబు హామీ ఇచ్చారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం జరిగిన ఇరిగేషన్ శాఖ రివ్యూ మీటింగ్ లో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వంలో కేసీఆర్ ముఖ్యమంత్రి స్థానంలో ఉండి రోళ్ళపాడు వచ్చి ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారన్నారు. గోదావరి నీళ్లను రోళ్ల పడకు తరలిస్తామని తెలిపారు అన్నారు. అనంతరం ఆ స్కీమును డైవర్ట్ చేయడంతో నియోజకవర్గ ప్రజలకు తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు. నాటి ఎమ్మెల్యేగా ఈ నియోజకవర్గంలో ఉన్న వ్యక్తి గత ముఖ్యమంత్రిని నిలదీయకుండా ప్రెస్ మీట్ లు పెట్టి కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శలు చేస్తూ చిలక పలుకులు పలుకుతున్నదని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వం ఇల్లందు నియోజకవర్గాన్ని నిర్లక్ష్యం చేయడంతో గడచిన అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు గట్టిగా బుద్ధి చెప్పారన్నారు. రాష్ట్రంలోనే అత్యధిక మెజార్టీతో కోరం కనకయ్యను గెలిపించారన్నారు. అభివృద్ధి, సంక్షేమంలో నియోజకవర్గ ప్రజలకు అన్ని రకాలుగా అండగా ఉంటామన్నారు. నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో రైతులకు అవసరమైన సాగునీటిని అందిస్తామన్నారు. అవసరమైన లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంలు, చెక్ డాంలను నిర్మించి సాగు విస్తీర్ణాన్ని పెంచుతామని తెలిపారు. రోళ్లపాడు, బయ్యారం పెద్ద చెరువులలో నీటి లభ్యత ఎక్కువగా ఉందన్నారు. ఆ చెరువులు నిండి మిగతా నీళ్ల సముద్రంలో కలవకుండా సద్వినియోగం అయ్యేవిధంగా చూస్తామన్నారు. ఇప్పటికే నియోజకవర్గంలో నిరుపయోగంగా ఉన్న లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలను ఉపయోగంలోకి తీసుకొస్తామని తెలిపారు. వాగులపై అవసరం ఉన్న చోట చెక్ డ్యాంలను నిర్మిస్తామన్నారు. రైతులకు అవసరమైన ప్రతి పనిని ఇరిగేషన్ అధికారులు గుర్తించి వాటి పరిష్కార దిశగా పనిచేయాలని ఆదేశించారు. ఫిబ్రవరి నెలలో స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతాయన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కష్టపడిన కార్యకర్తలు, నాయకులకు తగిన ప్రాధాన్యత ఇస్తామని హామీ ఇచ్చారు. అంతకుముందు ఇరిగేషన్ శాఖ అధికారులతో రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ మండలాల నుండి వచ్చిన రైతులు పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. రైతుల అడిగిన ప్రతి పనిని నోట్ చేసుకొని ప్రభుత్వానికి ప్రతిపాదనలు వెంటనే పంపాలని విజయ్ బాబు అధికారులకు సూచించారు. ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి ఎకరానికి నీళ్లు ఇచ్చే విధంగా కృషి చేస్తామన్నారు. రైతులకు అవసరమైన ప్రతిచోట లిఫ్ట్ ఇరిగేషన్ స్కీములు, చెక్ డాంలను నిర్మించి ఆదుకుంటామన్నారు. గతంలో అటవీ భూములకు పట్టాలి ఇచ్చి ఆ రైతులకు విద్యుత్, నీటి సౌకర్యాన్ని అందించలేదన్నారు. వారందరినీ కూడా ఆదుకుంటామని తెలిపారు. గత ప్రభుత్వ హయంలో ప్రాజెక్టుల పేరుతో ప్రజాధనాన్ని వృధా చేశారు తప్ప ఎక్కడ రైతులను ఆదుకున్న దాఖలాలు లేవని ఘాటుగా విమర్శించారు. అనంతరం మువ్వ విజయబాబును కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ ఎస్ ఇ శ్రీనివాస్ రెడ్డి, ఈ ఈ చారి, డిఇ, ఏఈ లు, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు, మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వరరావు, ఎఎంసి చైర్మన్ రాంబాబు, పిఎసిఎస్ చైర్మన్ లు మెట్ల కృష్ణ, దుర్గాప్రసాద్, మధుకర్ రెడ్డి, వీరభద్రం, హనుమంతరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరం సురేందర్, దొడ్డ డానియల్, మడుగు సాంబమూర్తి, బోళ్ళ సూర్యం, జిల్లా శ్రీనివాసరావు, పులి సైదులు, మండల రాము, భార్గవ్, పూనెం సురేందర్, పాయం కృష్ణ ప్రసాద్ తదితరులు ఉన్నారు.

# మోటార్ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి: టి యు సి ఐ



*ఇల్లెందు అర్బన్, (ప్రభాతవార్త) :* ముఖ్యమంత్రి హామీ ప్రకారం ఆటో డ్రైవర్లకు 12,000 వేలు,ఇవ్వాలితెలంగాణ ప్రోగ్రెసివ్ ఆటో మోటార్ వర్కర్స్ యూనియన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రథమ మహాసభ, ఈనెల 20న టేకులపల్లి సేవాలాల్ గుడి ఆవరణలోజయప్రదం చేయాలని శుక్రవారం ఇల్లందు కేటిసి నుండి ఇల్లందు టిప్పర్ల ద్వారా బొగ్గు ట్రాన్స్పోర్ట్ ఆఫీస్ శ్రీదేవి గ్యారేజ్, కొత్త బస్టాండ్ ఆటో, టాటా మ్యాజిక్ ల అడ్డాల వద్ద కరపత్రాల ఆవిష్కరణ చేశారు. టిపిఏయండబ్ల్యూయు రాష్ట్ర ప్రధానకార్యదర్శి పాయం వెంకన్న, టి యు సి ఐ జిల్లా కార్యదర్శి షేక్ యాకూబ్ షావలి, పాల్గొని మాట్లాడుతూ ప్రధానంగా సింగరేణిలో బొగ్గు ఉత్పత్తి అయిన ప్రారంభం నుండి నేటి వరకు, కోల్ ట్రాన్స్పోర్ట్ చేస్తున్న డ్రైవర్లకు కనీస వేతనాలు చట్టబద్ధ హక్కులు అమలుకు నోచుకోవటం లేదన్నారు. లాభాలలో వాటా కాంట్రాక్టు కార్మికులకు ఇచ్చినట్టు టిప్పర్ డ్రైవర్లకు కూడా ఇవ్వాలన్నారు. రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వంలో మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్ ప్రయాణంతో ఆటో జీప్ క్యాబ్ మ్యాజిక్ రంగాల డ్రైవర్లు కుదేలైపోయారని అన్నారు. ప్యాసింజర్ ఎక్కే వాళ్ళు లేక కుటుంబాలు పస్తులు ఉంటున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ఎన్నికల హామీ మోటారు రంగానికి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామన్నారు. సంవత్సరం కావస్తున్న దాని మీద ఉలుకు పలుకు లేదన్నారు. ప్రభుత్వం డ్రైవర్లకు 12 వేల రూపాయలు హామీతో అటుకెక్కిందన్నారు. ఇటువంటి తరుణంలో ఆటో మోటార్ జిల్లా మహాసభ ప్రత్యేక పరిస్థితుల్లో జరుగుతుందని డ్రైవర్లు అధిక సంఖ్యలో పాల్గొని రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు కోసం డ్రైవర్లను కదిలించే పోరాట రూపాలు చర్చించేందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు ఏరియా కార్యదర్శి మల్లెల వెంకటేశ్వర్లు బ్రాంచ్ కార్యదర్శి కొత్తపల్లి రఘు, ఏరియా నాయకులు పిల్లి మల్లేష్, విజయ్ బాబు రాజు, మెర్యా కార్తీక్ రాంబాబు సురేష్ నాగేష్ సందీప్ కిరణ్ ప్రశాంత్ రమేష్ నజీర్ తదితరులు పాల్గొన్నారు.

## చైర్మన్ ను సన్మానించిన ఫిల్టర్ బెడ్ కార్మికులు



*ఇల్లెందు అర్బన్, (ప్రభాతవార్త) :* ఈ నెల ఇల్లందు మున్సిపల్ పాలకవర్గ పాలన పూర్తి కానున్నందున శుక్రవారం స్థానిక ఫిల్టర్ బెడ్ లో వాటర్ సప్లై కార్మికులు చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వరరావును శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వాటర్ సప్లై కార్మికులు మాట్లాడుతూ ప్రస్తుత పాలకవర్గం మున్సిపాలిటీకి ఆస్తులు కూడా పెట్టారని, ఈ ఆస్తుల వల్ల ఇల్లందు మున్సిపాలిటీపై ఆధారపడి జీవిస్తున్న కార్మికుల జీతాలు నెలనెలా అందేలా ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఇల్లందు మున్సిపాలిటీలో కార్మికులు బతికున్నంత కాలం ఈ పాలకవర్గాన్ని ఎప్పటికీ మరచిపోరని తెలిపారు. అదేవిధంగా తమ వేతనాలను రూ. 15,600 లు ఇవ్వడం, 2011 నుండి 2018 వరకు ఈఎస్ఐ పైసలు కార్మికులు తీసుకునే విధంగా సహకారం అందించారని కొనియాడారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ మున్సిపల్ సిబ్బంది, అధికారుల సహకారంతోనే అభివృద్ధి సాధ్యమైందన్నారు. స్వచ్ఛ మున్సిపాలిటీగా రాష్ట్రంలో దేశంలో గుర్తింపు వచ్చిందని, ఇల్లందులో నీటి ఎద్దడి లేకుండా రోజు విడిచి రోజు నీళ్ల ఇచ్చేలా సిబ్బంది, కార్మికులు పాలకవర్గం ఒక టీమ్ వర్క్ గా పనిచేయడం వల్లనే దేశం, రాష్ట్రంలో గుర్తింపు పొందామని స్పష్టం చేశారు. ఈ ఐదు సంవత్సరాల పదవి కాలంలో రాజకీయ పార్టీలు, స్వచ్ఛంద సంస్థలు ఇల్లందు పట్టణ ప్రజలు పూర్తి సహకారం అందించారని జీవితంలో మర్చిపోలేనిదని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో 22వ వార్డు కౌన్సిలర్ అంకెపాక నవీన్, మున్సిపల్ ఏఈ శంకర్, కార్మికులు ఎండి ఫయాజ్, జి. రాజేష్, దుర్గం మహేష్, భానోత్ రాంజీ, సంజీవ్, సదా, నందు, నరసింహారావు, కృష్ణ, కదారి వెంకటేష్, వీరన్న గురునాథం, రవి, పప్పు ఉపేందర్, శ్యామ్, కొండ ప్రకాష్, భాస్కర్, రాజు తదితరులు పాల్గొన్నారు.




**ఇల్లెందు, గుండాల, టేకులపల్లి**

## ఐ.ఎఫ్. టి.యు విలీన సభను విజయవంతం చేయండి..



*ఇల్లందు, జనవరి 17, (ప్రభాతవార్త):* కొత్తగూడెంలో ఈనెల 18న జరుగు రెండు ఐ.ఎఫ్. టి.యుల విలీన సభను విజయవంతం చేయాలని ఆ సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి కొక్కు సారంగపాణి పిలుపునిచ్చారు. కొత్త బస్టాండ్ సెంటర్లో శుక్రవారం విలీన సభ పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ సభకు ఐ.ఎఫ్.టి.యు జాతీయ అధ్యక్షులు డాక్టర్ అపర్ణ, సాదినేని వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి టి. శ్రీనివాస్, ఉపాధ్యక్షులు బి. ప్రదీప్, పి. ప్రసాద్ హాజరవుతారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మోహన్ రావు, అంజయ్య, ధనుంజయ, మహేందర్ తదితరులు ఉన్నారు.

## 6 గ్యారంటీలు అమలు చేయాలనీ గ్రామాలలో ప్రదర్శనలు



*టేకులపల్లి జనవరి 17, (ప్రభాతవార్త):* కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలం చెందిందని సిపిఐ ఎంఎల్ఏ టేకులపల్లి మండల కార్యదర్శి కల్తీ వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు భూక్య హర్ష, ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు డి ప్రసాద్ అన్నారు. ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బద్దుతండ గ్రామపంచాయతీ పరిధిలో ప్రదర్శన నిర్వహించారు. అనంతరం మాట్లాడారు. ఎన్నికలలో గెలవడం కోసం అనేక వాగ్దానాల వరాలను ఇచ్చిన కాంగ్రెస్ వాటిని అమలు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని అన్నారు. వితంతువులకు, వికలాంగులకు,మహిళలకు ఇస్తామన్న హామీలు ఏమయ్యాయని వారు ప్రశ్నించారు.

అదేవిధంగా రైతు భరోసా, రైతు రుణమాఫీ ఇంకా తదితర హామీలను అమలు చేయడంలో తాత్సారం చేస్తూ ప్రజల వ్యతిరేకతను మూట కట్టుకుంటుందని అన్నారు. తక్షణమే రైతు భరోసా, రుణమాఫీ మిగతా గ్యారెంటీల అమలును కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని నిర్వహించే ఆందోళన కార్యక్రమాలలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐకెఎంఎస్ టేకులపల్లి మండల అధ్యక్ష కార్యదర్శులు గుగులోతు రామచందర్, ఎట్టి నరసింహారావు, బాలు ,మాన్సింగ్ ,పడిత, హరీష్, దివాకర్, మున్నా తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జారె





## వాలీబాల్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన జారె యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి ఎమ్మెల్యే జారె

*అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:*

స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ శుక్రవారం అశ్వారావుపేట మండలంలో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ముందుగా మండలంలోని కొత్తకావిడగుండ్లలో వాలీబాల్ టోర్నమెంట్‌ను



ప్రారంభించి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా జారె



మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల యువత చెడు వ్యసనాలు, మత్తు పదార్థాలు, మద్యపానం వంటి దురలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. క్రీడల వల్ల శారీరక మానసిక ఉల్లాసంతో పాటు ఉత్తమ ప్రతిభ కనబరిచే వారికి స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగ అవకాశాలు ఉంటాయన్నారు. మైనర్‌లకు ద్విచక్రవాహనాలు ఇవ్వవద్దని తల్లిదండ్రులకు సూచించారు. అదే విధంగా ఇందిరమ్మ ఇంటి సర్వేపై ప్రజలకు అవగాహన కల్పించారు. త్వరలో ప్రారంభించనున్న ఇందిరమ్మ ఆత్మీయభరోసా పథకం కింద భూమిలేని కుటుంబాలకు రూ.12వేలు, రైతుభరోసా ఎకరానికి రూ.12వేలు, ఆహార భద్రత కార్డులు, విడతల వారీగా ఇందిరమ్మ ఇండ్ల సర్వే పథకాలపై తెలిపారు. నాయకులు, కార్యకర్తలు పార్టీ అభిమానుల మధ్యన ఉంటూ పథకాలపై తెలియజేయాలన్నారు. అక్కడ నుండి



కోయరంగాపురంలో రూ.10లక్షలతో బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన, అనంతారం గ్రామంలో రూ.5లక్షలతో కల్వర్టు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం వేదాంతపురం, కేశవప్పగూడెం, గుర్రాలచెరువు గ్రామాలలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాలను ఎమ్మెల్యే జారె రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. పలువురికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరి కాబడిన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఇదిలా ఉండగా అనంతారం, దిబ్బగూడెం, వినాయకపురం, కేశప్పగూడెం గ్రామాల్లో అనారోగ్యంతో బాదపడుతున్న పలువురిని పరామర్శించిన జారె త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, అధికారులు, కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు దమ్మపేట మండలంలో ఎమ్మెల్యే జారె పర్యటన

*దమ్మపేట, జనవరి 17 ప్రభాతవార్త:*



అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ దమ్మపేట మండలంలో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. ఈ మేరకు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నుండి పర్యటన వివరాలు తెలిపారు. శనివారం దమ్మపేట మండలంలో గండుగులపల్లి, పట్వారిగూడెం, అంకంపాలెం, పార్కెలగండి, రాచూరుపల్లి, దమ్మపేట, మందలపల్లి, కొమ్ముగూడెం, తాటిసుబ్బన్నగూడెం తదితర గ్రామాలలో పర్యటించి రూ.3.66కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టనున్నారని కావున నాయకులు, కార్యకర్తలు హాజరై ఎమ్మెల్యే పర్యటనను విజయవంతం చేయాలని కోరారు.

## సిపిఐ పోరాటంతో మెరుపు కాలనీలో వాటర్ బోర్



*అశ్వారావుపేట రూరల్, జనవరి 17 ప్రభాతవార్త:*

సిపిఐ పోరాటంతో పట్టణ సమీప సయ్యద్ మియాజానీ కాలనీ(మెరుపు కాలనీ)లో వాటర్ బోరు ఏర్పాటు జరుగుతుందని నియోజకవర్గ సిపిఐ నాయకులు సయ్యద్ సలీం పేర్కొన్నారు. శుక్రవారం బోరు పనులు పర్యవేక్షించిన ఆయన మాట్లాడుతూ. దాదాపు 20ఏళ్ళుగా ఇక్కడ మోటర్ లేక ప్రజలు నీటికోసం ఇబ్బందులు పడుతున్నారని, ఈ అంశంపై సిపిఐ పోరాటం చేసిందని ఈక్రమంలో మిషన్ భగీరథలో భాగంగా బోర్ వేసేందుకు మిత్రపక్షమైన కాంగ్రెస్ తగిన సహకారం అందించి బోరు వేయడంలో కృషిచేశారని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి గన్నెన రామకృష్ణ, ఎఐటియుసి నాయకులు పఠాన్ జలాల్, సత్యవతి, రాజు, కృష్ణమూర్తి, లాలు, సయ్యద్, మియాజానీ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## మా ఊరిని అభివృద్ధి చేయాలంటూ ఎమ్మెల్యేకి వినతి



*అశ్వారావుపేట రూరల్, జనవరి 17 ప్రభాతవార్త:*

మా ఊరిని అభివృద్ధి చేయాలంటూ మండలంలోని నారాయణపురం కాంగ్రెస్ నాయకుడు మడకం ఆంధ్రయ్య స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణకు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. నారాయణపురం గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న అన్ని గ్రామాలకు సిసి రోడ్లు ఏర్పాటు చేయాలని, నారాయణపురం పంచాయతీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని కోరారు. దీనిపై ఎమ్మెల్యే జారె స్పందిస్తూ నారాయణపురం గ్రామ పంచాయతీని అభివృద్ధి చేసే బాధ్యత నాదేనని అన్నారు.

## కొత్తగూడెం మండల కోఆర్డినేషన్ సమావేశం

*కొత్తగూడెం ఎడ్యుకేషన్, జనవరి 17 - ప్రభాతవార్త:*

కొత్తగూడెం మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ ప్రతినిధుల కోఆర్డినేషన్ సమావేశం శుక్రవారం మండల విద్యాశాఖ కార్యాలయంలో జరిగింది. మండల విద్యాశాఖ వివరాలను, పనితీరును మండల విద్యాశాఖ అధికారి డాక్టర్ ప్రభుదయాల్ స్పష్టంగా వివరించారు. నూతనంగా డీఎస్సీ ద్వారా విధుల్లో చేరిన అందరికీ ప్రభుత్వం వేతనాలు మంజూరు చేసినట్లు, నవంబర్ వరకు మధ్యాహ్న భోజన బిల్లులు పెండింగ్ లేకుండా సమర్పించినట్లు తెలిపారు.మండలంలో గల ప్రతి ప్రభుత్వ పాఠశాలలను క్రమంగా సందర్శిస్తూ అకాడమిక్ రంగాభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. విద్యా పరంగా ఏవేని సూచన, సలహాలు, సమస్యలుంటే ఫోన్ ద్వారా తెలిపితే వెంటనే తగు చర్యలు తీసుకుంటామన్నారు. ఎవరు కార్యాలయానికి రావాల్సిన అవసరం లేదన్నారు. విద్యారంగాభివృద్ధికై,ప్రతి విద్యార్థి సంక్షేమంకై చేయుతనివ్వాలని కోరారు. 2025 సంవత్సరానికి ఆప్షనల్ సెలవులను నిర్ణయించారు. ఫిబ్రవరి 3 శ్రీ పంచమి, జూన్ 27 రథయాత్ర, జూలై 5న 9వ మొహరం, ఆగస్టు 8 వరలక్ష్మీ వ్రతం, డిసెంబర్ 24 క్రిస్మస్ ఈవ్ లు ఎంపిక చేయడమైనది. ఈ ప్రత్యేక సమావేశంలో ఉపాధ్యాయ యూనియన్ల ప్రతినిధులు బి నాగేష్ , శ్రీధర్,నాగేశ్వరరావు, కాశిం పాషా తదితరులు పాల్గొన్నారు. విద్యారంగాభివృద్ధికై ఉమ్మడి కృషి అవసరమన్నారు.

## సంక్షేమలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

*పినపాక ప్రభాత వార్త, జనవరి 17.*

అర్హులైన పేదలందరికి సంక్షేమ పథకాలు అందించడమే తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మాజీ సర్పంచ్ తోలెం కళ్యాణి అన్నారు. పోట్లపల్లి గ్రామంలో శుక్రవారం జరుగుతున్న ఇందిరమ్మ ,రేషన్ కార్డ్ సర్వేను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో పేదలకు కొత్త రేషన్ కార్డు ఇచ్చిన పాపాన పోలేదన్నారు.పేదల కష్టాలు అర్థం చేసుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ కార్డు ప్రక్రియను తక్షణమే జారీ చేసిందన్నారు. అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లులు అందేలా ఇందిరమ్మ ఇల్లులు మంజూరు చేస్తుందని తెలిపారు.పార్టీ కార్యకర్తలకే కాకుండా అర్హులైన ప్రతి పేదవానికి సంక్షేమ పథకాలు అందించే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కటే అన్నారు. కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ బాల కృష్ణ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కస్తూరి లింగయ్య,బాబు పాల్గొన్నారు

## షార్ట్ సర్క్యూట్ తో ఫంక్షన్ హాల్ దగ్ధం.

*పినపాక ప్రభాతవార్త, జనవరి 17.*

షార్ట్ సర్క్యూట్ తో ఫంక్షన్ హాల్ దగ్ధం అయిన ఘటన శుక్రవారం చోటు చేసుకుంది. ఇ బయ్యారం క్రాస్ రోడ్ లో గల జి వి ఆర్ కళ్యాణ మండపంలో శుక్రవారం ఉదయం ప్రమాదవశాత్తు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరిగి మంటలు అంటూకున్నాయి. గమనించిన నిర్వాహకులు వెంటనే పోలీసులకు అగ్నిమాపక కేంద్రంకు సమాచారం అందించగా సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని మంటలు అర్పారు. ఆవుతైన ఫర్నిచర్ విలువ సుమారు 19 లక్షల ఉంటుందని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఘటనా స్థలానికి చేరుకొని ప్రమాదం జరిగిన తీరును నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

*అశ్వారావుపేట రూరల్, జనవరి 17 ప్రభాతవార్త:*

నేడు అనగా శనివారం మండలంలో విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని విద్యుత్ శాఖ అధికారులు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. 33/11కెవి సబ్ స్టేషన్ నందు మరమ్మత్తుల నేపథ్యంలో వినాయకపురం, నారాయణపురం సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న గ్రామాలకు ఉదయం 9గంటల నుండి 11గంటల వరకూ విద్యుత్ అంతరా కలుగుతుందని తెలిపారు. కావున ఆయా సబ్ స్టేషన్ పరిధిలోని వినియోగదారులు సహకరించాలని పేర్కొన్నారు.

## ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం చేసిన పాపకొల్లు రైతులు



*జూలూరుపాడు, జనవరి 17 - ప్రభాతవార్త:*

మండల పరిధిలోని పాపకల్లు గ్రామానికి చెందిన పలువురు రైతులు శుక్రవారం వైరా ఎమ్మెల్యే మాలోత్ రామ్ దాస్ నాయక్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన భూ సర్వే ప్రక్రియలో భాగంగా పాపకొల్లు రెవెన్యూ గ్రామాన్ని సర్వే ప్రక్రియ కోసం పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేశారు దీంతో రైతుల్లో హర్షాతిరేకలు వ్యక్తం అయ్యాయి ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలుపుతూ రైతులు పెద్ద ఎత్తున పాల్గొని పాలాభిషేకం చేశారు పాపికొల్లు ప్రాంతంలో తాతల కాలంనాటి భూములకు సైతం పట్టాలు లేక హక్కులు పొందలేక ఇన్ని రోజులు రైతులు ఇబ్బంది పడుతున్నారు పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసి సర్వే ప్రారంభించడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు.

## ఆర్.ఎస్.ఎస్ ను బ్యాన్ చేయాలి

*పాల్వంచ, జనవరి 17 - ప్రభాతవార్త:*



ఆర్.ఎస్.ఎస్ చీఫ్ మోహన్ భగవత్ పై దేశద్రోహి కేసు నమోదు చేయాలని ఎన్.ఎస్.యు.ఐ, యువజన కాంగ్రెస్ డిమాండ్ చేస్తున్నారు. ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ అయోధ్యలో రామ మందిరం ప్రతిష్టాపన జరిగిన రోజే భారతదేశానికి నిజమైన స్వాతంత్రం వచ్చిందని తీవ్రమైన వ్యాఖ్యలు చేశారు. ఆర్ఎస్ఎస్ చీఫ్ స్వాతంత్ర పోరాటాన్ని కించపరిచేలా, 1947లో దేశానికి స్వాతంత్రం రాలేదంటూ దేశ ప్రజలను అవమానపరిచారు. ఆర్ఎస్ఎస్‌ను బ్యాన్ చేయాలని డిమాండ్ చేస్తున్నాం. అ ఆ సంస్థ అధ్యక్షుడు మోహన్ భగవత్ పై దేశద్రోహి కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తున్నాం.

# భాగ్యనగర్ తండాలో పడకేసిన పారిశుద్ధ్యం

**పూడికలతో డ్రైనేజీలు పట్టించుకోని పంచాయతీ**

**అనారోగ్యం పాలవుతున్న ప్రజలు**

**విధుల నిర్వహణలో కార్యదర్శి నిర్లక్ష్యం**

*కారేపల్లి జనవరి 17 ప్రభాతవార్త*

పంచాయితీలలో ప్రత్యేక అధికారుల పాలన అస్తవ్యస్తంగా మారింది. పారిశుధ్యం డ్రైనేజీ పర్యవేక్షణ సక్రమంగా లేకపోవడంతో పంచాయితీలలో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. పంచాయతీ కార్యదర్శి విధుల నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు విమర్శలు వస్తున్నాయి. సింగరేణి మండలంలో మేజర్ గ్రామపంచాయతీ అయినా భాగ్యనగర్ తండా గ్రామంలో పారిశుధ్యం అధ్వాన్నంగా మారింది రహదారి మార్గాలపై చెత్తాచెదారం కనపడుతున్నాయి. ఇకపోతే గ్రామపంచాయతీ



కార్యాలయం ఎదుటి డ్రైనేజీ కాలువ లో పూడిక చేరుకుంది. పంచాయతీ నందు అడుగడుగునా పారిశుధ్యం లోపించినట్లుగా రహదారులను పరిశీలిస్తేనే అర్థమవుతుంది. కైక కిరాణం ఎదురుగా పైప్ లైన్ లీకు కావడంతో నీరు బయటకు వచ్చి పాకురు పట్టింది. అదేవిధంగా రెండు రహదారుల కోడల మధ్య కొబ్బరి చెట్టు పడవేసిన ప్రాంతం వాహనదారులకు ఇబ్బందిగా మారింది. ఇంత జరుగుతున్నపంచాయతీ సిబ్బందికార్యదర్శి పట్టించుకోకపోవడం విస్మయం కలిగిస్తుంది. పంచాయతీ నందు గతంలో పనిచేసిన పంచాయతీ కార్యదర్శి బదిలీపై వెళ్లగా అంజయ్య అనే కార్యదర్శి విధులు చేపట్టి సెలవుపై వెళ్ళాడు. కాగా, ఉసిరికాయలపల్లి గ్రామ పంచాయతీకి చెందిన నెహ్రూ అదనపు బాధ్యతలు చేపట్టారు. మరల రెండు రోజుల క్రితమే పంచాయతీ కార్యదర్శి అంజయ్య తిరిగి విధుల్లో చేరాడు సర్వే తర్వాత వేరే ప్రాంతానికి బదిలీ అవుతాడని సమాచారం. పంచాయతీ కార్యదర్శి పర్యవేక్షణ లేకపోవడం ప్రధాన సమస్యగా మారింది. పారిశుధ్య చర్యలు నీటి సమస్య డ్రైనేజీ పూడిన తొలగించే విధంగా చర్యలు తీసుకోకపోతే పరిస్థితి చేయిదాటి పోయే ప్రమాదం ఉందని గ్రామీణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి వివరణ కోసం ప్రయత్నించిన అందుబాటులో లేదు.

# శక్తివంతమైన ఉద్యమాలకు, రైతులు సిద్ధం కావాలి: దొండపాటి

*కొణిజర్ల జనవరి 17 ప్రభాత వార్త :*

కార్పొరేట్ శక్తులు నుండి వ్యవసాయ రంగాన్ని కాపాడేందుకు శక్తివంతమైన ఉద్యమాలకు రైతులు సమయత్వం కావాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్ పిలుపునిచ్చారు శుక్రవారం రాందాస్, అధ్యక్షతన జరిగిన బోడియ తండ రైతు సంఘం శాఖ మహాసభలో ఆయన పాల్గొని ప్రసంగించారు 75 శాతం వ్యవసాయ రంగం మీద ఆధారపడి ఉన్న దేశంలో పరిపాలించే పరిపాలకులు వ్యవసాయ రంగానికి 50 శాతం నిధులు కేటాయించడంలో పక్షపాతం చూపించడం వల్ల వ్యవసాయ రంగం తీవ్రమైన సంక్షోభంలో ఉన్నది అని వారు ఆరోపించారు ప్రభుత్వాలువ్యవసాయరంగాన్ని కాపాడకపోతే



దేశంలో ఆహార ఉత్పత్తులు తగ్గే ప్రమాదం ఉందని వారు తెలిపారు రైతులను రాజకీయాల చుట్టూ తిప్పుకుంటూ అధికారాల కోసం ఆర్భాటాలు తప్ప రైతులకు పాలకులు వరగబెట్టిందేమీ లేదని వారు రైతు సమస్యల కోసం నిరంతరం పోరాడే తెలంగాణ రాష్ట్ర రైతు సంఘాన్ని గ్రామ గ్రామాన బలోపేతం చేయాలని వారు పిలుపునిచ్చారు తనికెళ్ళ రెవిన్యూ పరిధిలో ఉన్న బోడతండ గ్రామానికి చెందిన వీధుల చెరువును బోడియా తండ గ్రామపంచాయతీ పరిధిలోకి తీసుకోవాలని పంట పొలాల పోయే రహదారులు అభివృద్ధి చేయాలని సాగర్ జలాలతో వీధులు జరుగును నింపుటకు ప్రత్యేక తూము ఏర్పాటు చేయాలని హెల్త్ సబ్ సెంటర్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వ పాఠశాలలో కనీస సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు ఈ మహాసభలో వడిత వీరన్న ధరావత్ రవి బానోతు వెంకన్న జర్పుల భీమ్లా హనుమ తేజావత్ రవి తావు రాందాస్ తదితరులు పాల్గొన్నారు రైతు సంఘం బోడియ తండా గ్రామ అధ్యక్షుడిగా ధరావత్ రవి, ప్రధాన కార్యదర్శిగా వడిత్య విరన్న మరో తొమ్మిది మంది కమిటీ సభ్యులను మహాసభ ఎన్నుకున్నది.

# 25న సంగారెడ్డిలో జరుగు సిపిఎం బహిరంగ సభను జయప్రదం చేయండి

**రెబ్బవరంలో ఇంటింటికి సిపిఎం ప్రచారం ప్రారంభించిన సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం**

*వైరా, జనవరి17,ప్రభాతవార్త:*

జనవరి 25 నుండి 28 వరకు సిపిఎం రాష్ట్ర 4వ మహాసభ సందర్భంగా 25న సంగారెడ్డి పట్టణంలో జరుగు భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం కోరారు. శుక్రవారం మండల పరిధిలోని రెబ్బవరం గ్రామంలో మహాసభలను విజయవతం చేయాలని ఇంటింటికి సిపిఎం కార్యక్రమాన్ని ఆయన



ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల పక్షాన పోరాడుతున్న కమ్యూనిస్టులు బలపడితేనే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని, భవిష్యత్తులో ప్రజా సమస్యల పరిష్కారం కోసం జరిగే పోరాటంలో ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీల హామీల అమలు రాజకీయ పక్షపాతం లేకుండా అర్హులైన వారిని గ్రామసభ ద్వారా ఎంపిక చేయాలని కోరారు. ఇంటింటి సిపిఎం ప్రచారంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మెరుగు సత్యనారాయణ, సిపిఎం మండల కార్యదర్శి బాణాల శ్రీనివాసరావు, వైరా డివిజన్ కమిటీ సభ్యులు తూము సుధాకర్, శాఖ కార్యదర్శి తాళ్లూరి నాగేశ్వరరావు, పార్టీ సీనియర్ నాయకులు సామినేని బాబు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలు వినియోగించుకోవాలి

**పింజరమడుగు గ్రామ సభలో మండల స్పెషల్ ఆఫీసర్ ఎంవి మధుసూదన్**

*కామేపల్లి, జనవరి 17 ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలు వినియోగించుకోవాలని జిల్లా ఉద్యాన అధికారి, మండల స్పెషల్ ఆఫీసర్ ఎంవి మధుసూదన్ కోరారు. కామేపల్లి మండలం పింజరమడుగు గ్రామ పంచాయితీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన గ్రామ సభలో ఆయన ప్రసంగించారు. డబుల్ బెడ్‌రూం ఇల్లు



కేటాయించిన లబ్దిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. దుర్వినియోగం చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళ లబ్దిదారుల జాబితాను సభలో ప్రకటించి వారికి కేటాయించారు. జాబితాలో ఏమైనా మార్పులు, చేర్పులుంటే తమకు తెలియజేయాలని కోరారు. ఈ సభకు హాజరైన ఆ గ్రామ ప్రజలు కొన్ని పేర్ల మార్పులు, చేర్పులు చేయాలని సూచించారు. దానికి గ్రామ సభ ఆమోదం తెలిపింది. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ సిహెచ్ సుధాకర్, పంచాయితీ అధికారి పి. ప్రభాకర్‌రెడ్డి, ఆర్ఐ సక్రునాయక్, కార్యదర్శి వి. గోపిక, సీపీఎం నాయకులు ఇంజం నాగభూషణం, కాంగ్రెస్ నాయకులు దమ్మాలపాటి సత్యనారాయణ, కేళోత్ భాస్కర్ నాయక్, గుగులోత్ భాషా నాయక్, కాటినేనికృష్ణమూర్తి, సత్యం, రాంమూర్తి, పలువురు లబ్దిదారులు పాల్గొన్నారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

# ప్రమాదములో చేయి కోల్పోయిన ఆదివాసీ యువకుడికి కృత్రిమ చేయిఏర్పాటు....

*కారేపల్లి జనవరి 17 ప్రభాతవార్త*



సింగరేణి మండల ఎ రి ది. లోని టేకులగూడెం గ్రామానికి చెందిన గోగ్గేల మహేందర్ అనే ఆదివాసీ యువకుడు .గత ఏడాది కరెంట్ షాక్ తో విద్యుత్ షాక్కుకు గురై తన ఎడమ చేయి పోగుట్టుకున్నాడు. అప్పటి నుండి ఏ పని చేయలేక ఇంటివద్దనే ఉంటుండగా ఆ గ్రామ ఆదివాసీ నాయకుడు గుమ్మడి సందీప్ విషయాన్నీ గతములో కారేపల్లి ఎస్ ఐ గా పనిచేసి ప్రస్తుతం టాస్క్ ఫోర్స్ లో బాధ్యతలు నిర్వహిస్తున్న ఎస్ ఐ పుష్పాల రామారావు దృష్టికి తీసుకురావడముతో తన చొరవ తో అతనికి,తన దైనదిన కార్యకలాపాలు నిర్వహించుకునేందుకు కృత్రిమ అదునాతణమైన ప్రొస్తేటిక్ హ్యాండ్ అవసరమని భావించి బ్యాటరీ తో పనిచేసే ఖర్చుతో కూడిన ఖరీదైన కృత్రిమ చేయిని రోటరీ క్లబ్ అఫ్ జూబ్లీహిల్స్ ఆధ్వర్యంలో ఈనాలి ఫౌండేషన్ సహకారముతో గురువారం హైదరాబాద్ లో ఏర్పాటు చేసిన క్యాంపు లో బాధితునికి అందజేశారు. కృత్రిమ చేతిలో అంతర్గతముగా అమర్చిన బ్యాటరీ సహాయముతో సాధారణ చెయ్యి ఉన్నవారిలాగా అన్ని పనులు చేసుకోవచ్చుని , అవసరమున్నప్పుడు బ్యాటరీ ఛార్జింగ్ కూడా పెట్టుకోవచ్చని ఇందుకు సహకరించిన క్యాంపు కో ఆర్డినేటర్ శ్రీదేవి, ఖమ్మం టాస్క్ ఫోర్స్ ఎస్ ఐ పుష్పాల రామారావు కు యువకుడు, గ్రామస్తులు శుక్రవారం కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

# అఖండ హరే రామ నామ సప్తాహం మహా అన్న ప్రసాద వితరణ

*కారేపల్లి జనవరి 17 ప్రభాతవార్త*

,సింగరేణి మండలం, చీమలపాడు బాజుమల్లాయిగూడెం కోదండరామాలయంలో అఖండ హరే రామ నామ సప్తాహం సందర్భంగా ఏడవ రోజు శుక్రవారం సాయంత్రం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ అన్నప్రసాద వితరణ కార్యక్రమానికి సుమారు 2500 మంది భక్తులు పాల్గొని, అన్న ప్రసాదమును స్వీకరించారు. అఖండ సప్తాహం ముగింపు సందర్భంగా ఏడు రోజులు 24 గంటలు నిర్విఘ్నంగా హరే రామ హరే రామ రామ రామ హరే హరే ,హరే కృష్ణ హరే కృష్ణ కృష్ణ కృష్ణ హరే హరే అనే రామనామ భజన కార్యక్రమంలో పాల్గొన్న భజన బృందము సభ్యులందరికీ గ్రామ సర్పంచ్ మాలోత్ కిషోర్ ఎంపీపీ శ్రీమతి శకుంతల శాలువాతో భజన బృందం వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కిషోర్ మాట్లాడుతూ అఖండ రామ నామ సప్తాహం లో ఏడు రోజులు 24 గంటలు నిర్విఘ్నంగా భజన కార్యక్రమం లో పాల్గొన్న భజన బృందానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఎంతో భక్తి శ్రద్ధలతో తమ సొంత పనులను మానుకొని ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు ప్రతి ఒక్కరు వారిని స్ఫూర్తిగా తీసుకొని ఇలాంటి కార్యక్రమాలు అందరూ పాల్గొనాలని అన్నారు .భజన బృందం వారు మాట్లాడుతూ రామ నామం అనేది అమృత భాండాగారం అని బాండగారంలో అమృతాన్ని మేము సేవించడమే కాకుండా పదిమందికి పంచాలనిది మా సంకల్పమని అన్నారు ,ఈ కోదండ రామాలయం మున్ముందు ఆధ్యాత్మిక కేంద్రంగా విరజిల్లుతూ అనేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించాలని కోరుకుంటున్నామన్నారు. ఇలాంటి సదవకాశాన్ని కల్పించిన గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నమన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు ,భక్తులు, చిన్నారులు, మహిళా భక్తులు , అధిక సంఖ్యలో పాల్గొన్నారు




**సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్**

# కుమ్మర కులంలో ఉప కులాలు లేవు

## ౨ టీకేఎస్ రాష్ట్ర లీగల్ అడ్వైజర్ వెంక న్న

*సత్తుపల్లి 17 ప్రభాత వా ర్తత*



తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ ఇటీవలవిడుదల చేసిన ప్రకటనలో కుమ్మర అనే పేరుకు ప్రజాపతి పేరు పర్యాయపదంగా చేర్చమని వచ్చిన ప్రతిపాదన తాము పూర్తిగా అభ్యంతరం వ్యక్తం చేస్తున్నామని తెలంగాణ కుమ్మర సంఘం 880/2014 హైకోర్టు అడ్వకేట్ మరియు లీగల్ అడ్వైజర్ మలికంటి వెంకన్న అభ్యంతరం వ్యక్తం చేస్తూ శుక్రవారం పత్రికలకు ప్రకటన విడుదల చేశారు. కుమ్మర కులంలో ఉపకులములు లేవు రాష్ట్ర కుమ్మర కులస్తులుఖి కుమ్మర సంఘాల నాయకులుఖి రాష్ట్ర ప్రభుత్వంఖి రాష్ట్ర ప్రభుత్వ ఖిఅధికారులు రాష్ట్ర బీఖిసీ కమిషన్ గమనించ వలసిన విషయం ఏమనగా కుమ్మర కులంలో ఉప కులములు లేవు. తెలంగాణలో "కుమ్మర" అనే పేరు బహుళ ప్రచారంలో ఉంది. "కుమ్మర" కులం సంస్కృతి నాగరికతకు తొలి మెట్టుగా నిలిచిన చారిత్రిక వాస్తవాలు ఉన్నాయి అని ఆయన అన్నారు. గ్రామదేవాలయాల్లో కుమ్మర కులస్తులు పూజారులుగా ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించిన ఆధారాలు ఉన్నాయి. కుమ్మర కులం అస్తిత్వానికి సామాజిక గౌరవానికి ప్రతీక అన్న విషయాన్ని మరిచిపోవద్దు వెంకన్న అన్నారు. రాష్ట్రాల వారిగా ప్రాంతాలవారీగా ఉప ప్రాంతాల వారిగా కుమ్మర కులమును వేరు వేరు పేర్లతో (కులవములుగా) పిలువబడుచున్నది. కానీ ఒకే ప్రాంతంలో రెండు మూడు కులముల పేర్లతో పిలువబడటం లేదు. కొంతమంది కుమ్మర కులస్తులు కుమ్మర నాయకులు కులం పేరును కుమ్మరి అని పేరు తో పిలుపిచ్చుకోవడానికి చెప్పకోవడానికి అవమానంగా నామోషీగా ఫీల్ అవుతున్నారు. అవమానాలు ఎదుర్కొంటున్నామని అందుకుగాను ప్రజాపతి అని శాలివాహన అని కుమ్మరి కుమ్మర కుల అస్తిత్వం ఉనికికి ప్రమాదం కుమ్మర కులమునకు పర్యాయపదంగా శాలివాహన గానిఖి ప్రజాపతి అని గాని నైరూప్యనామములను(పేర్లను) జోడించినప్పుడు అవి నిజంగానే నైరూప్యత కలిగిన అస్తిత్వాలుగా ఏర్పడి రానున్న రోజులలో ఆ కులముల పేర్లు ప్రత్యేక అస్తిత్వాలుగా గుర్తింపబడి ఒకే కులము ఇంతకుముందు సమగ్రంగా అవిభాజ్యంగా ఉన్న అస్తిత్వము వివిధ అస్తిత్వాలుగా స్థిరపడి అవి విడి పోయి ఉపకులాలుగా మారేప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. సామాజిక సంబంధాలు ఆ కులాలకే పరిమితమై పెళ్లిళ్లు ఇతర కుల సంబంధాలు ప్రత్యేక పరిధిని ఏర్పరచుకుంటా యని సామాజిక సంఘర్షణలు తలెత్తే ప్రమాదం ఉందని అన్నారు . కృత్రిమమైన నైరూప్య పదముల చేత భౌతికమైన జీవనము విడిపోయే ప్రమాదం ఉన్నది. ఏర్పడబోయే పరిణామాన్ని గమనించక కొత్త పేర్లతో పిలవబడాలని తహతహ లాడే సంస్కృతి చోటుచేసుకోవడం వ ల్లరానున్న కాలంలో ఒక విచ్ఛిన్న కరమైన సంస్కృతి నెలకొనే అవకాశం ఉంద నీ ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తిరిగి దానిని వెనకకు తీసుకురానంత జటిలముగా తయారై పోతుంది. ప్రజాపతి పేరును పర్యాయపదంగా చేర్చడం వల్ల కులం" కుమ్మర " "ప్రజాపతి" పేరున విడిపోతుం దని కుమ్మర కుల ఐక్యతకు భంగం వాటిల్లుతుంది నీ ఆయన అన్నారు . కుల అంతర్గత ఘర్షణలకు వైషమ్యాలకు ఆజ్యం పోసే పరిస్థితులు సృష్టించకూడ దని, విజ్ఞులైన కుమ్మర కులస్తులకు కుమ్మర సంఘాల నాయకులకు చేయు విన్నపం ఏమనగా చారిత్రిక వాస్తవాన్ని విస్మరించకూడదు. కుమ్మర అనే పేరు అస్తిత్వానికి ప్రతీక మానవ జాతికి నాగరికతను నేర్పిన కుమ్మర కులం ఉనికి తోనే భారత జాతి ఉనికి ముడిపడి ఉందని వెంకన్నగుర్తు చేశారు. తెలంగాణలో కుమ్మర అనే పేరుతోనే ....కుమ్మర..కులం పేరుతోనే కుమ్మర సామాజిక వర్గం చెలామణిలో ఉండాలని మలకంటి వెంకన్న ఈ సందర్భంగా పత్రికల ద్వారా కోరుతున్నారు.

# మున్సిపల్ వర్కర్స్ రాష్ట్ర మహా సభలను జయప్రదం చేయండి

## సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయ యాలి.

*సత్తుపల్లి జనవరి 17 ప్రభాతవార్త*



ఈనెల 19న మహబూబాబాద్ లో జరగనున్న తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (గిగీది। అనుబంధం) తెలంగాణ రాష్ట్ర రెండో మహాసభ జయప్రదం చేయాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా( గిగీది। ) ఆధ్వర్యంలో పోస్ట్ ఆవిష్కరణ నిర్వహించడం జరిగిందని టి యు సి ఐ జిల్లా నాయకులు అమర్లపూడి శరత్ తెలిపారు. శుక్రవారం సత్తుపల్లి మున్సిపాలిటీ కార్యాలయంలో నిర్వహించిన జనరల్ బాడీ లో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 129 మున్సిపాలిటీ సుమారు 60 వేల మంది కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ పనిచేస్తున్నారని పట్టణాలను శుభ్రంగా నుంచి ప్రజలను రోగాల బారిన పడకుండా కాపాడే వారే మున్సిపాలిటీ కార్మికులనీ, అలాంటి కార్మికులకు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని శరత్ ఆవేదన వ్యక్తం చేశారు. సమాన పనికి సమాన వేతనం అందించడం లేదని మున్సిపల్ రంగంలో పనిచేస్తున్న కార్మికులు పొందుతున్న వేతనాలతో పెరిగిన ధరలతో బోటా బోటిక్ గా బతుకుల బండి లాగిస్తున్నారని కొన్ని మున్సిపాలిటీలలో బడ్జెట్ లేదని నేపంతో సకాలంలో వేతనాలు ఇవ్వటం లేదని ప్రావిడెంట్ ఫండ్ సక్రమంగా చెల్లించడం లేదని ప్రతినెల ఈఎస్ఐ కార్మికుల వేతనాలు నుండి కట్ అవుతుందని కానీ ఈఎస్ఐ హాస్పిటల్ సౌకర్యం కల్పించడం లేదని శరత్ ఆరోపించారు. అందుబాటులో ఉన్న ప్రైవేట్ హాస్పటలను అనుసంధానం చేయడం లేదని అలాగే ప్రభుత్వ ఈఎస్ఐ హాస్పిటల్ లో సరైన మందులు డాక్టర్స్ అందుబాటులో లేక కార్మికుల వైద్యం కొరకు అప్పులు చేసి ప్రైవేట్ హాస్పిటల్లో ఆశ్రయిస్తున్నారని వారు అన్నారు. మున్సిపల్ లో పనిచేస్తున్న నాన్ మాస్టర్ రోల్ కార్మికులను చట్టబద్ధం రెగ్యులరైజ్ చేయాలని కానీ కొన్ని మెలకలతో రెగ్యులర్ చేయడం లేదని వారు అన్నారు. ఈ యొక్క మహాసభకు ప్రారంభ ఉపన్యాసకులుగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు ఇల్లందు మాజీ శాసనసభ్యులు గుమ్మడి నరసయ్యమాస్ లైన్ రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు చిన్న చంద్రన్న, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు జి రామయ్య, వీ ప్రవీణ్ తదితరులు పాల్గొని ప్రసంగిస్తారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ రవి, పుల్లారావు, ఏసోబు, సత్యనారాయణ, ప్రతాపు మారేష్ పాల్గొన్నారు.

# ఫ్రెడ్జో బేకరీ లక్కీ కూపన్ విజతేలు వీరే

*ౖకల్లూరు, జనవరి 17, ప్రభాతవార్త*




నవంబర్ 25న కల్లూరులో ప్రముఖ ఫ్రెడ్జో బేకరీలో రూ. 500లు కొనుగోలు చేసిన కస్టమర్లందరికీ లక్కీకూపన్లు అందజేశారు. ఈ సందర్భంగా శుక్రవారం కల్లూరు ఆర్డిఓ రాజేందర్ గౌడ్ ముఖ్య అతిధిగా హాజరై లక్కీ కూపన్లు డ్రా తీసి నలుగురు విజేతలను ప్రకటించారు. మొదటి ప్రైజ్ వి. చైత్య (కల్లూరు)కు వాషింగ్ మెషిన్, రెండవ ప్రైజ్ నవ్య (నారాయణపురం)కు మిక్సీ జార్, మూడో ప్రైజ్ ఆర్. వంశీకు స్మార్ట్ వాచ్, నాలుగవ ప్రైజ్ రామ్‌కుమార్‌కు రూ. 500/-లు పర్చేజ్ కూపన్ బహుమతులుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి ఛైర్మన్ భాగం నీరజా ప్రభాకర్ చౌదరి, కాంగ్రెస్ జిల్లా నాయకులు పసుమర్తి చందర్‌రావు, యాసా శ్రీకాంత్, బేకరీ యాజమాన్యంతో పాటు కల్లూరు మండల నాయకులు పాల్గొన్నారు.

## నిజాయితీ బతికే ఉంది...

*తల్లాడ, జనవరి 17, ప్రభాతవార్త*



శవాల మీద సైతం చిల్లర డబ్బులు ఏరుకునే వ్యక్తులు ఉన్న ప్రస్తుత తరుణంలో తనకు దొరికిన రూ. లక్ష విలువచేసే ఐ ఫోన్‌ను ఎస్సై కొండల రావు కు నిజాయితీగా అందజేశాడు ఓ వ్యక్తి. వివరాల్లోకి వెళితే... తల్లాడకు చెందిన వడ్డాణపు రాములు ఇస్త్రీ పని చేసుకుంటూ జీవనం గడుపుతున్నాడు. శుక్రవారం తనకు ఐ ఫోన్ దొరకగానే ఈ విషయాన్ని స్థానిక నాయకులు దగ్గుల రఘుపతిరెడ్డి ద్వారా ఎస్సైకు అందజేయగా ఎస్సై ఈ సందర్భంగా రాములు నిజాయితీకి మెచ్చుకుని కొంత నగదును అందజేసి, అభినందించారు. ఈ సందర్భంగా సిఐఆర్ ద్వారా ఈఎంఐఈ నెంబర్‌ను గుర్తించి సెల్‌ఫోన్ పోయిన బాధితుడికి అందజేస్తామని ఎస్సై తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లబ్దిదారుల ఎంపిక కోసం 20 నుండి గ్రామసభలు

*తల్లాడ, జనవరి 17, ప్రభాతవార్త*



రాష్ట్ర ప్రభుత్వం నాలుగు పథకాలకు లబ్దిదారుల నుండి వివరాలు సేకరించి ఈ నెల 20 నుండి 22వ తేదీ వరకు గ్రామ సభలు నిర్వహించి లబ్దిదారుల ఎంపిక చేయడం జరుగుతుందని ఎంపిడిఓ ఎం. చంద్రమౌళి వెల్లడించారు. గ్రామసభల విజయవంతం కోసం పంచాయితీల స్పెషలాఫీసర్లను నియమించడం జరిగిందని తెలిపారు. ఈ నెల 20న అంబేద్కర్ నగర్, అన్నారుగూడెం, బస్వాపురం, బిల్లుపాడు, గొల్లగూడెం, కేశవాపురం, కొడవటిమెట్ట, మిట్టపల్లి, 21న రేజర్ల, బాలపేట, కలకొడిమ, రామచంద్రాపురం, మంగాపురం, లక్ష్మీపురం,మల్లారం, నూతనకల్, 22న తెలగారం, కొత్త వెంకటగిరి, కుర్నవల్లి, వెంగన్నపేట, రామానుజవరం, పినపాక, రంగం బంజర్, గోపాలపేట, ముద్దునూరు, మల్సూరుతండా గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించడం జరుగుతుందని, లబ్దిదారులు పాల్గొనాలని కోరారు.

## ఐ.ఎన్.టి.యు. సి. 2025క్యాలెండర్లు ఆవిష్కర ణ




*సత్తుపల్లి జనవరి 17 ప్రభాతవార్త*

కార్మికులకు ఎల్లప్పుడూ అండగా ఉంటూ సమస్యల పరిష్కరమే దిశగా ఐఎన్టీయూసీ యూనియన్ ముందుంటుందని సత్తుపల్లి కిష్టారం ఓసి ఫిట్ సెక్రటరీ గాజే బాలాజీ అన్నారు. కొత్తగూడెం ఏరియా ఐఎన్టియుసి ఉపాధ్యక్షులు రజాక్ ఆదేశాల మేరకు శుక్రవారం కిష్టారం ఓసి ఉద్యోగులకు ఐఎన్టీయూసీ నూతన సంవత్సర క్యాలెండర్ లు అందజేశారు. యూనియన్ పై నమ్మకంతో కొత్తగూడెం ఏరియా గెలిపించిన కార్మికులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ ఎల్లప్పుడూ కార్మికుల సంక్షేమం , సమస్యల పరిష్కారం కోసమే ఐఎన్టియూసి ముందుంటు పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు పమ్మి శ్రీనివాస్ , అఫ్రోజ్ , గుత్తుల నవీన్ , గుడిపల్లి శ్రీనివాస్ , కెడం కోటేశ్వర్ , దేగల రాజు , ధనాల రాము , జితేందర్ రెడ్డి , వామనమూర్తి , చంద్రశేఖర్ , బొలెద్దుల కుమారస్వామి , బొక్క శ్రీనివాస్ , జొన్నలగడ్డ జాన్సన్ , పిచ్చయ్య , బాలు , మంగరాజు , రాజనర్సు తదితరులు పాల్గొన్నారు.

# వాసవి భవన్ అధ్యక్షుడుగా మాటూరి సుబ్రహ్మణం ఏకగ్రీవంగా ఎన్నిక

*నేలకొండపల్లి, జనవరి 17 ప్రభాతవార్త:*
నేలకొండపల్లి లోని వాసవి భవన్ (కళ్యాణ మండపం) నూతన అధ్యక్షుడుగా ఆర్యవైశ్య సంఘం నాయకుడు, స్దానిక వ్యాపార ప్రముఖుడు మాటూరిసుబ్రహ్మణం ఏకగ్రీవంగా ఎన్నికైనారు. 2025-2026 సంవత్సరంకు సంభందించి ఇక్కడి వాసవి భవన్ (కళ్యాణ మండపం) అధ్యక్ష పదవికి శుక్రవారం ఎన్నికల నామినేషన్ ప్రక్రియ నిర్వహించారు. ఉదయం పది గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు అధ్యక్ష పదివికి నామినేషన్‌ల దాఖలు

ప్రక్రియ నిర్వహించారు. ఇక్కడి వాసవి భవన్ అధ్యక్ష పదవికి పోటీ చేసేందుకు ఆర్యవైశ్య సంఘం నాయకుడు, స్దానిక వ్యాపార ప్రముఖుడు మాటూరి సుబ్రహ్మణం మాత్రమే సింగిల్ నామినేషన్ దాఖలు చేసారు. దీంతో వాసవి భవన్ అధ్యక్షుడుగా మాటూరి సుబ్రహ్మణం ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు, ఆర్యవైశ్య సంఘం జిల్లా నాయకులు గెల్లా జగన్‌మోహన్‌రావు, కొత్త రమేష్, నేలకొండపల్లి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు దోసపాటి చంద్రశేఖర్, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు రేగూరి



హనుమంతరావు ప్రకటించారు. అనంతరం వాసవి భవన్ నూతన అధ్యక్షుడుగా ఎన్నికైన మాటూరి సుబ్రహ్మణంకు ఎన్నికల అధికారులు ఎన్నికకు సంభందించిన ఏకగ్రీవ తీర్మానం పత్రంను అందచేసారు. తన పై ఎంతో నమ్మకంతో ఇంతటి బాధ్యతను అప్పగించినందుకు వాసవి భవన్ అభివృద్ధికి తన శాయశక్తులా కృషి చేస్తానని వాసవి భవన్ నూతన అధ్యక్షుడు మాటూరి సుబ్రహ్మణం వెల్లడించారు. తనను వాసవి భవన్ అధ్యక్షుడుగా ఏకగ్రీవం చేసేందుకు సహకరించిన వాసవి భవన్ సర్వసభ్యులు, ఆత్మీయులు, శ్రేయోభిలాషులకు, ఆర్యవైశ్య కుటుంబ సభ్యులకు ఆయన తన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వాసవి భవన్ నూతన అధ్యక్షుడుగా ఏకగ్రీవంగా ఎన్నికైన మాటూరి సుబ్రహ్మణంను ఆర్యవైశ్య ప్రముఖులు పూలమాలలు వేసి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. వాసవి భవన్ నూతన అధ్యక్షుడుగా మాటూరి సుబ్రహ్మణ్యం ఎన్నిక కావడం పట్ల ఆర్యవైశ్య సంఘం జిల్లా, మండల నాయకులు గెలా్ల జగన్‌మోహన్‌రావు, డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, కొత్త రమేష్, వంగవీటి నాగేశ్వరరావు, దోసపాటి చంద్రశేఖర్, రేగూరి హనుమంతరావు, యర్ర నాగేశ్వరరావు, వందనపు నాగేశ్వరరావు, రాయపూడి

నాగేశ్వరరావు, అప్పన ధనుంజయరావు, మాటూరి శేషగిరిరావు, చిరునోముల నాగేంద్రప్రసాదు, కందిమళ్ళ హరిబాబు, ఈగ అనీల్‌కుమార్, ఒరుగంటి నారాయణరావు, కనమర్లపూడి రమేష్, షరాబు పవన్‌కుమార్, దోసపాటి అచ్యుతరామయ్య, గెల్లా జనార్దన్‌రావు, రాయపూడి వెంకటేశ్వరరావు, బోనగిరి రామశేషయ్య, దేవరశెట్టి వెంకటేశ్వర్లు, దేవరశెట్టి లక్ష్మణరావు, కనమర్లపూడి బదిరినారాయణ, కొప్పు కృష్ణమూర్తి, బోనగిరి యుగంధర్, అత్తులూరి సుబ్బయ్య, దేవరశెట్టి కృష్ణసిద్దార్ధ తమ హర్ష ప్రకటించి శుభాకాంక్షలు తెలిపారు.




నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం

# సంక్షేమ పథకాల సర్వేను పకడ్బందిగా సకాలంలో పూర్తి చేయాలి



*నేలకొండపల్లి, జనవరి 17 ప్రభాతవార్త:*
ప్రభుత్వ సంక్షేమ పథకాల పై చేపట్టిన సర్వేను అధికారులు పకడ్బందిగా సకాలంలో పూర్తి చేయాలని ఖమ్మం ఆర్‌డివో జి.నర్సింహరావు ఆధేశించారు. శుక్రవారం గువ్వలగూడెం, రాజేశ్వరపురం, మూటాపురం గ్రామాలలో మండల స్దాయి అధికారులు చేస్తున్న ప్రభుత్వ సంక్షేమ పథకాల సర్వే తీరును ఆయన క్షేత్రస్దాయిలో పరిశీలించారు. గ్రామాలలో ఇంటింటికి తిరుగుతూ సర్వే తీరును ఆయన ప్రత్యక్షంగా చూసారు. క్షేత్రస్దాయిలో ఆయన పొలాల వద్దకు వెళ్ళి పరిశీలించారు. అగ్రికల్చర్, నాన్‌అగ్రికల్చర్ పొలాలను ఆయన చూసారు. వీటిని ఏవిధంగా నమోదు చేస్తున్నారో ఆయన సర్వే అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. సర్వే అధికారులకు ఆయన పలు సూచనలు, సలహాలు చెప్పారు. అర్హులైన తమకు రేషన్‌కార్డుల రాలేదని, ఎన్నో పర్యాయాలు అధికారులకు ధరఖాస్తులు చేసుకున్నామని కొందరు గ్రామస్తులు ఆర్‌డివోకు సమస్యను విన్నవించారు. సంక్షేమ పథకాల సర్వే పూర్తి అయిన తర్వాత ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ శరవేగంగా పూర్తి చేయాలని ఆర్‌డివో జి.నర్సింహరావు అధికారులకు సూచించారు. అందుకు తగిన ఏర్పాట్లు చేసినట్లు ఆయన చెప్పారు. సర్వే అనంతరం గ్రామసభలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల తహసీల్దార్ జే.మాణిక్యరావు, ఎంపిడివో యం.యర్రయ్య, ఎంపివో సిహెచ్.శివ, మండల వ్యవసాయ అధికారి ఎం.రాధ, ఆర్ఐలు అల్లం రవికుమార్, ఆలస్యం మధుసూదన్‌రావు, ఏఎంసి మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 'రైతుభరోసా' సర్వే పకడ్బందీగా జరగాలి



*కూసుమంచి, జనవరి 17 (ప్రభాతవార్త) :*
వ్యవసాయ యోగ్యంకాని భూముల గుర్తింపు సర్వే పకడ్బందీగా జరగాలని జిల్లా వ్యవసాయాధికారి పుల్లయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని గట్టుసింగారం, పెరికసింగారం గ్రామాలలో సర్వే నిర్వహించారు. ఈ సర్వే రెవెన్యూ, వ్యవసాయ శాఖల సమన్వయంతో



జరుగుతుందని తెలిపారు. ఈ సర్వే శనివారం వరకు కొనసాగుతుందని తెలిపారు. సర్వే అనంతరం సోమ, మంగళవారాలలో గ్రామసభలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం గట్టుసింగారం గ్రామంలో వరి,మిర్చి పంటలను సందర్శించారు. వరిలో అక్కడక్కడ ఆకుచుట్టుపురుగును గమనించామని, నివారణకు క్లోరోఫైరిఫాస్, ఎసిఫేట్ లేదా కార్టాప్ హైడ్రోక్లోరైడ్ వంటి మందులు పిచికారీ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ సరిత తహసీల్దార్ కరుణశ్రీ, ఏవో వాణి, ఏఈవోలు వంశీకృష్ణ, రవితేజ, రైతులు పాల్గొన్నారు.

# పట్టపగలే వీధిదీపాల వెలుగులు

## కేశవాపురంలో వీధిదీపాల నిర్వహణ అస్తవ్యస్థం

ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న పంచాయతీ కార్యదర్శి
వృథాఅవుతున్న విద్యుత్..పెరుగుతున్న భారం
విద్యుత్, మండలపరిషత్ అధికారుల చర్యలు శూన్యం





*కూసుమంచి, జనవరి 17 (ప్రభాతవార్త) :*
విధినిర్వహణలో పారదర్శకత పాటించాల్సిన పంచాయతీ కార్యదర్శి తన కార్యదక్షతను నిరూపించుకుంటున్న వైనం మండలంలోని కేశవాపురంలో తేటతెల్లమవుతుంది. విద్యుత్‌ను ఆదాచేయాలని తెలంగాణ ప్రభుత్వం పలు ప్రకటనలద్వారా, ప్రభుత్వ యంత్రాంగంనుంచి పలుమార్లు తెలియజేస్తూఉన్నా అవేమి తనకు పట్టనట్లు పంచాయతీ కార్యదర్శి ప్రసాద్ వ్యవహరిస్తుండడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఇంత నిర్లక్ష్యంగా విధులు నిర్వహిస్తున్న కార్యదర్శిపై మండల పంచాయతీ అధికారి తక్షణమే చర్యలు తీసుకోవాలని ఖమ్మం, సూర్యాపేట రహదారిపై ప్రయాణం చేస్తున్న మండలవాసులు, గ్రామస్తులు కోరుతున్నారు. గ్రామంలో పలు వీధులలో వీధిదీపాలు పట్టపగలే వెలుగులు జిమ్ముతున్నా కనీసం పట్టించుకోకపోవడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. పగలంతా లైట్లు వెలగడంతో అవి తొందరగా పాడైపోవడానికి అవకాశం ఉందని, విద్యుత్ కూడా దుర్వినియోగం అవుతుందని, బిల్లు పంచాయతీకి లక్షలలో జమ అవుతుందని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. సమయానుకూలంగా వెలగాల్సిన వీధిదీపాలు వేళపాళలేకుండా వెలగడం పంచాయతీ కార్యదర్శి చిత్తశుద్ధికి నిదర్శనంగా దర్శనమిస్తుందని ఆరోపిస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ లేకపోవడం, చర్యలు తీసుకోకపోవడంతోనే ఇలా జరుగుతుందని విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా మండలపంచాయతీ అధికారి చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

# రాష్ట్ర గిడ్డంగుల సంస్ద చైర్మన్ రాయలను కల్సిన కాంగ్రేస్ నేతలు




*నేలకొండపల్లి, జనవరి 17 ప్రభాతవార్త:*
అమెరికా పర్యటనను విజయవంతంగా ముగించుకుని స్వదేశానికి తిరిగి వచ్చిన రాష్ట్ర గిడ్డంగుల సంస్ద చైర్మన్ రాయల నాగేశ్వరరావును శుక్రవారం ఖమ్మంలోని వారి స్వగృహం నందు నేలకొండపల్లి మండల కాంగ్రేస్ నాయకులు కల్సి శాలువాలు కప్పి పుష్పగుచ్చాలు అందచేసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ సేవాదళ్ పాలేరు నియోజకవర్గం కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు, యువజన కాంగ్రేస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజని, మండల కాంగ్రేస్, యువజన కాంగ్రేస్ నాయకులు బోయిన వేణు, సోమనబోయిన సాయినవీన్, భూక్య చిన్ననాయక్, గట్టిగుండ్ల విజయ్, గట్టిగుండ్ల వెంకటేశ్వర్లు, గట్టిగుండ్ల సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న సీఎం రేవంత్‌రెడ్డి సాంగ్ డ్యాన్స్

ప్రేక్షకులను అలరించిన మెగా డ్యాన్స్ ఈవెంట్స్

*కామేపల్లి, జనవరి 17 ప్రభాతవార్త:*
కామేపల్లి మండలం ఊట్కూరు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పోట్ల శ్రీకాంత్ ఆధ్వర్యంలో మెగా డ్యాన్స్ ఈవెంట్ నిర్వహించారు.సంక్రాంతి సంబురాలలో భాగంగా స్దానిక యూత్ గాంధీ బొమ్మ సెంటర్‌లో మాధవ్ ఈవెంట్స్ వారిచే మెగా డ్యాన్స్ ఈవెంట్ గురువారం రాత్రి నిర్వహించారు. అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి పాటకు మహిళా, యువజన డ్యాన్సర్‌లు ఆడి పాడి సందడి చేశారు.ప్రేక్షకులను అలరింప చేశారు.ఈవెంట్ అందరినీ ఎంతగానో ఆకట్టుకుంది. ఈ



కార్యక్రమానికి గ్రామస్తులందరూ హాజరై మెగా డ్యాన్స్ ఈవెంట్‌ను తిలకించారు.

# గిరిజన విద్యార్థులకు తమ పిల్లలుగా భావించి విద్య చెప్పాలి

**-10వ తరగతి ఫలితాల్లో ఉత్తీర్ణత శాతం తగ్గితే చర్యలు తప్పవు**

**-స్పెషల్ ఆఫీసర్‌లు ప్రత్యేక చొరవ చూడాలి**

**-ఐటిడిఏ పీవో బి.రాహుల్**

భద్రాచలం, ప్రభాతవార్త : గిరిజన పిల్లల చదువు అభివృద్ధి చెందాలంటే మీ సొంత పిల్లలను ఏ విధంగా చదివించుకుంటున్నారో గిరిజన పిల్లలను కూడా మీ పిల్లల భావించి చదువులో వెనుక బడ్డ పదవ తరగతి పిల్లలను గుర్తించి చక్కటి విద్య అందించే దిశగా స్పెషల్ ఆఫీసర్లు, ప్రత్యేక చొరవ చూపాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. శుక్రవారం నాడు రాత్రి ఐటిడిఏ సమావేశం మందిరంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఆశ్రమ పాఠశాలల ప్రత్యేక అధికారులు, ఏటీడీఓలు పదవ తరగతి గిరిజన విద్యార్థిని విద్యార్థులకు బోధిస్తున్న ఉపాధ్యాయుల పనితీరు మరియు పదవ తరగతి ఫలితాలపై తీసుకోవాల్సిన చర్యల గురించి ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ




సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్పెషల్ ఆఫీసర్ లు పదవ తరగతిలో చదువులో వెనుకబడ్డ పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించాలని, పాఠశాలలో హెచ్ఎంల పనితీరు మెరుగుపరుచుకునేలా చూడాలని, మీరు సందర్శనకు వెళ్ళినప్పుడు హెచ్ఎంలు చెప్పింది వినకుండా సొంతంగా పిల్లల చదువు ఏ విధంగా నడుస్తున్నది గమనించాలని అన్నారు. పదవ తరగతి పిల్లల కోసం సరఫరా చేసిన మెటీరియల్ పిల్లలు ఫాలోఅప్ చేస్తున్నది లేనిది చూడాలని, సంక్రాంతి పండుగ సెలవులకు ఇండ్లకు వెళ్లి తిరిగి పాఠశాలలకు చేరుకున్న పిల్లలను ఎవరిని ఇండ్లకు పంపకూడదని, స్పెషల్ ఆఫీసర్లు వారానికి ఒకరోజు తప్పనిసరిగా వారి పరిధిలోని పాఠశాలను ఉదయం విజిట్ చేసి పిల్లల సబ్జెక్టులకు సంబంధించిన అంశాలను పరిశీలించాలని, సాయంత్రం విజిట్ చేసినప్పుడు తప్పనిసరిగా రాత్రి స్టడీ అవర్స్ మరియు డిన్నర్ చెక్ అప్ చేయాలని అన్నారు. పదో తరగతి పిల్లలకు సరఫరా చేసిన స్టడీ మెటీరియల్ వినియోగిస్తున్నది లేనిది చూడాలని, కొత్త మెనూ ప్రకారం ఆహారము అందుతున్నది లేనిది చూసి పిల్లలు అందరికీ సరిపడా భోజనం పెట్టే విధంగా చూడాలని అన్నారు. అవసరమైతే ప్రైమరీ స్కూల్లను కూడా అప్పుడప్పుడు సందర్శించి సలహాలు సూచనలు ఇస్తూ ఉండాలని అన్నారు. టీచర్లు సమయపాలన పాటించే విధంగా చూసి స్టడీ అవర్స్ చెక్ చేస్తూ ఉండాలని అన్నారు. స్పెషల్ ఆఫీసర్ల పనితీరు మెరుగుపరుచుకొని తప్పనిసరిగా వారికి కేటాయించిన పాఠశాలలను విజిట్ చేసి పదో తరగతి పిల్లలు అందరూ అత్యుత్తమ మార్కులతో పాస్ అయ్యేలా చూడాలని అన్నారు. పాఠశాలలకు ఏమైనా మైనర్ రిపేర్లు ఉంటే వెంటనే దానికి సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపించే విధంగా హెచ్ఎం లకు తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఖమ్మం డిటిడిఓ విజయలక్ష్మి, ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ చంద్రశేఖర్, స్పెషల్ ఆఫీసర్లు, ఏసీఎంవో రమణయ్య, రాములు, ఏటీడీవోలు జహీరుద్దీన్, చంద్రమోహన్, అశోక్ కుమార్, రాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన రైతులందరి ఖాతాలకు ఆధార్‌ను అనుసంధానం చేయాలి

**-రైతు భరోసా నిధులు గిరిజన రైతులందరికి అందేలా కృషి చేయాలి**

**-తెలంగాణ గిరిజన సంక్షేమ శాఖ సెక్రెటరీ శరత్**

భద్రాచలం, ప్రభాతవార్త : ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజన రైతులందరికీ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న రైతు భరోసా నిధులు వారి అకౌంట్లో వేయాలంటే తప్పనిసరిగా ఆధార్ అనుసంధానం అవసరం ఉన్నందున గిరిజన రైతులందరికీ ఆధార అనుసంధానం అయ్యేవిధంగా సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలంగాణ గిరిజన సంక్షేమ శాఖ సెక్రెటరీ శరత్ అన్నారు. శుక్రవారం ఉదయం కమిషనరేట్ కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారులు మరియు వ్యవసాయ శాఖ అధికారులు, స్పెషలాఫీసర్లతో గిరిజన రైతుల ఆధార్ అనుసంధానం పెండింగ్ లో ఉన్న ప్రగతిపై ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన గ్రామాలలోని గిరిజన రైతులందరికీ ఆధార్ అనుసంధానం ప్రక్రియ రేపటిలోగా పూర్తి కావాలని, ఏమైనా సమస్యలు ఉంటే సంబంధిత అధికారులు వెంటనే జిల్లా కలెక్టర్ మరియు పిఒ దృష్టికి తీసుకొని వెళ్లి సమస్యను పరిష్కరించాలని అన్నారు. ప్రస్తుతం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 862 ఆధార్ జనరేట్ కావలసినవి పెండింగ్లో ఉన్నవని, గిరిజన రైతులకు సంబంధించిన ఆధార్ జనరేట్ ప్రక్రియ పూర్తి కావాలని అన్నారు. గిరిజన రైతుల ఆధార్ అనుసంధానమైన ప్రతిపాదనలు వెంటనే జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయానికి పంపించాలని, ఏ ఒక్క గిరిజన రైతులను వదలకుండా ఆధార్ సీడింగ్ తప్పనిసరిగా చేయించాలని, సంబంధిత స్పెషల్ ఆఫీసర్లు మీ పరిధిలోని ఎంపీడీవోలు, పంచాయతీ సెక్రెటరీతో సర్వే చేయించి త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలని అన్నారు. అలాగే గిరిజన గ్రామాలలో గిరిజన రైతులకు సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న గ్రామాలలో సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు కొరకు ఏజెన్సీ గ్రామాలలోని గిరిజన రైతులతో పాటు ఇతర గిరిజన రైతులను కూడా గుర్తించి సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేసే విధంగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆయన



అన్నారు. ఈ సోలార్ ప్లాంట్ల ఏర్పాటు ఇరిగేషన్ పంపుసెట్ల కొరకు మాత్రమేనని అన్నారు. రాష్ట్రం మొత్తంలో 1000 ఎకరాలలో సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం సంకల్పించినందున సంబంధిత ప్రాజెక్ట్ అధికారులు తప్పనిసరిగా ఆర్ఓఎఫ్ఆర్ భూములే కాకుండా ఇతర గిరిజనుల భూములను కూడా గుర్తించాలని అన్నారు. అనంతరం ప్రాజెక్ట్ అధికారి బి. రాహుల్ మాట్లాడుతూ తమరి సూచనలు ప్రకారము సంబంధిత అధికారులతో పెండింగ్ లో ఉన్న ఆధార్ సీడింగ్ సర్వే చేయించి ప్రతిపాదనలు పంపిస్తామని, గిరిజన గ్రామాలలో సబ్ స్టేషన్ల నాలుగు కిలోమీటర్ల మేర గిరిజన రైతుల పంట భూములను 120 ఎకరాలు గుర్తించామని, అలాగే ఏజెన్సీ ప్రాంతంలోని ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టాలు పొందిన గిరిజనులే కాకుండా ఇతర గిరిజన రైతుల భూములను కూడా సర్వే చేసి దానికి సంబంధించిన ప్రతిపాదనలు కూడా త్వరితగతిన పంపిస్తామని చరవాణి ద్వారా ఆయన గిరిజన సంక్షేమ సెక్రెటరీకి తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయికి ఎంపికైన ఎస్ఎఫ్ఎస్ విద్యార్థులకు జిల్లా కలెక్టర్ అభినందనలు

ఖమ్మం, జనవరి 17, ప్రభాత వార్త: ఈనెల 7 నుండి 9 వరకు మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల ఎస్.వి.కే.యం. పాఠశాలలో జరిగిన రాష్ట్ర స్థాయి సైన్స్ ఫెయిర్ పోటీలలో ఎస్ఎఫ్ఎస్ పాఠశాల, బల్లేపల్లి కు చెందిన విద్యార్థులు టి. సత్యసాయి, సిహెచ్. యశ్వంత్ లు ట్రాన్స్పోర్ట్ అండ్ కమ్యూనికేషన్ సబ్ థీమ్ విభాగంలో స్మార్ట్ కార్ అండ్ స్మార్ట్ కమ్యూనికేషన్ టైటిల్ తో ప్రదర్శించిన ప్రాజెక్టుకు రాష్ట్ర స్థాయిలో ప్రథమ బహుమతి సాధించిన సందర్భంగా విద్యార్థులను, ప్రాజెక్టు గైడ్ టీచరు కే. రోషయ్య లను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ శుక్రవారం కలెక్టరేట్ లో అభినందించారు. ఈనెల 21 నుంచి 25 వరకు



పాండిచ్చేరిలో జరగనున్న సౌత్ ఇండియా స్థాయి పోటీలలో పాల్గొనే విద్యార్థులను, పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ రెవరెండ్ ఫాదర్ రాజారెడ్డి లను జిల్లా కలెక్టర్, డీఈఓ సోమశేఖరశర్మ లు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రానున్న రోజుల్లో ఖమ్మం జిల్లా నుంచి అత్యుత్తమ ప్రాజెక్టులను జాతీయస్థాయిలో అందించాలని ఆకాంక్షించారు. ప్లాస్టిక్ నిర్మూలించడానికి భవిష్యత్తులో మరిన్ని ప్రాజెక్టులు తయారు చేయాలని సూచించారు.

# బ్యాంకుల భద్రతకు పోలీసు సహకారం అందిస్తాం

**నగరంలోరాత్రి పూట పెట్రోలింగ్ ముమ్మరం**

**బ్యాంకు పేరు మీద తుపాకీ లైసెన్సులు ఇస్తాం**

**బీదర్ బ్యాంకు ఘటన కాలుకులపై అప్రమత్తం**

**జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సమీక్ష**

క్రైమ్ ఖమ్మం జనవరి 17 ప్రభాతవార్త :



జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ శుక్రవారం రాత్రి ఖమ్మం నగరంలోని బ్యాంక్ మేనేజర్లతో ప్రత్యేక సమీక్ష సమన్వయ సమావేశం నిర్వహించారు పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ సమావేశానికి బ్యాంకు మేనేజర్ లందరూ హాజరయ్యారు ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ బ్యాంకుల భద్రత ఏర్పాట్ల విషయాల్లో పూర్తి సహకారం అందిస్తామన్నారు కర్ణాటక రాష్ట్రంలో ని బీదర్ నగరం శివాజీ చౌక్ బ్యాంకు నుండి ఏటీఎం కేంద్రంలో జరిగిన సంఘటనపై ఖమ్మం పోలీసులు అప్రమత్తంగా ఉండాలన్నారు అక్కడ కేంద్రంలోని ఏటీఎం లో డబ్బు నగదు పెట్ట బ్యాంకు బయట ఉన్న వ్యాను వద్దకు వచ్చిన సిబ్బందిపై దుండగులు కాల్పులు జరిపిన తీరును ఈ సమీక్షలో ప్రస్తావించారు ఖమ్మం పోలీస్ కమిషనరేట్లో నగదు రవాణా సమయంలో తీసుకుంటున్న భద్రత చర్యలపై బ్యాంకు మేనేజలకు వివరించారు రాత్రివేళ పోలీసులు పెట్రోలు ఉండేలా చర్యలు తీసుకోవాలని ఈ మేరకు స్థానిక పోలీసులను ఆదేశించామని గుర్తు చేశారు ప్రధానంగా ఏదైనా బ్యాంకుల్లో భారీ లావాదేవీలు జరిగినప్పుడు సంబంధిత శాఖకు చెందిన బ్యాంకు మేనేజర్ అభ్యర్థన మేరకు ఆరోజు పోలీసు పెట్రోలింగ్ బ్యాంకుల వద్ద ఉంచడానికి పోలీసు అధికారులకు దిశ నిర్దేశం చేసామని తెలిపారు ఒకవేళ బ్యాంకులకు ఏదైనా ముప్పు వాటిల్లిన ఎడల పోలీసుల నుండి ఎలాంటి సాయం కావాలన్నా సంబంధిత బ్యాంకు మేనేజర్లు అభ్యర్థించినప్పుడు ఎలాంటి ఆలోచన లేకుండా ఆయా ప్రాంతాల్లో పోలీసులు సహాయం అందిస్తారని సూచించారు ప్రధానంగా భద్రతా ప్రయోజనాల కోసం బ్యాంకుల పేరుతో తుపాకీ లైసెన్స్ కోసం దరఖాస్తులు చేసుకోవాలని కోరారు సమీపంలో ఇళ్లల్లో ఎవరు నివసిస్తున్నా రో సెక్యూరిటీ సిబ్బంది తనిఖీలు చేయాలని ఆదేశించారు పోలీస్ శాఖ వైపు బ్యాంకు భద్రత ఏర్పాట్లపై కమిషనర్ చేసిన పలు సూచనలు పరిగణలోకి తీసుకొని ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి ప్రతి బ్యాంకు మేనేజరు సమన్వయం చేసుకొని మేము సైతం మీ బ్యాంకు భద్రతకు అండగా ఉంటామని కమిషనర్ భరోసా ఇచ్చారు ఈ సమావేశంలో అడిషనల్ డీసీపీ ల్యాండ్ ఆర్డర్ జి ప్రసాదరావు నగరంలోని వివిధ శాఖల బ్యాంకు బ్రాంచిమేనేజర్లు పాల్గొన్నారు

సబ్‌ఎడిటర్లు కావలెను
ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు అనుభవం కలిగిన
సబ్‌ఎడిటర్లు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత
వార్త
సంప్రదించ వలసిన చిరునామా
జె. వెంకట రత్నం
రీజనల్ మేనేజర్
సెల్ : 8008003364

# ఆదివాసీలకు హక్కులపై ఐటీడీఏ ఎదుట మహా ధర్నా



*గుండాల, ప్రభాతవార్త :*

ఆదివాసీల హక్కుల పరిరక్షణకై, సమస్యల పరిష్కారానికి ఐ టి డి ఏ ఎదుట మహాధర్నాను జయప్రదం చేయాలని గుండాల మండలం అధ్యక్షులు పుణ్యం రమణబాబు పిలుపునిచ్చారు. గుండాల గ్రామపంచాయతీ నందు ఆదివాసి సంక్షేమ పరిషత్ గుండాల మండల కమిటీ ఆధ్వర్యంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ మరియు అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 20న తలపెట్టిన భద్రాచలం ఐ.టి.డి.ఏ ముందు మహాధర్నాన్ని విజయవంతం చేయాలని కరపత్రాలు ఆవిష్కరించారు. ఆదివాసి హక్కుల సాధన కోసం ప్రతి ఒక్క ఆదివాసి పోరాటాల్లో పాల్గొనాలని, జీవో నెంబర్ 3 మరియు గిరిజన సంక్షేమ శాఖలో 29 విభాగాలలో జీవోలను కలిపి 100 ఆదివాసీల రిజర్వేషన్ కు పటిష్టమైన చట్టం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూపకల్పన చేయాలని డిమాండ్ చేశారు. లంబాడీలకి ఎస్టి హోదా రద్దు చేసి 1/70 ఎల్.టి.ఆర్, పేసా ఆర్.ఓ.ఎఫ్ ఆర్ చట్టాలను చట్టాలను ప్రభుత్వ అధికారులు పటిష్టంగా అమలు చేయాలన్నారు. గోదావరి నది పైన మరియు కిన్నెరసాని నదిపై ఆదివాసి మహిళా ఇసుక లేబర్ పరస్పర సహకార సంఘాల లోనే గిరిజనేతర కాంట్రాక్టర్ల ఆధిపత్యాన్ని పి.ఓ ఐ టి డి నియంత్రించాలన్నారు. ఈ నెల 20న భద్రాచలంలో జరిగే మహా ధర్నాను ఆదివాసి నాయకులు ఆదివాసి ఉద్యోగులు, గ్రామ పెద్దలు, వివిధ పార్టీల నాయకులు, విద్యార్థులు, ఆదివాసి యువత,మహిళలు తదితరులు అందరు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గుండాల మండలం వర్కింగ్ ప్రెసిడెంట్ పూనేం వసంత్ మండల కార్యదర్శులు జబ్బ సుదర్శన్,గోగ్గేలా సుధాకర్, ఈక సుబ్బారావు గోగ్గేలా రాజేష్ కాల్తీ. లక్ష్మణ్ అరేం నాగేష్, కల్తీ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఐఎఫ్టియు లవిలీనం బలమైన కార్మిక ఉద్యమానికి పునాది

*టేకులపల్లి, ప్రభాతవార్త:*

దేశ పురోగమి దళమైన కార్మిక వర్గం రాజీలేని నిశ్చయాత్మక పోరాటాలు కొనసాగించాలి, నిన్నటి కార్మిక వర్గానికి వారసులుగా రేపటి కార్మిక వర్గానికి మార్గదర్శకులుగా భారత విప్లవానికి పురోగమి వర్గమైన కార్మికు వర్గాన్ని సంఘటిత పరిచి సమస్యల పరిష్కారానికి మిల్టెంట్ ఉద్యమాల వైపు నడిపించే లక్ష్యంతో ఐఎఫ్టియు పనిచేస్తుందని భారత కార్మిక సంఘాల సామక్య ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు డి ప్రసాద్ అన్నారు. 1978 లో భారత కార్మిక సంఘాల సామాఖ్య విశాల కార్మిక క్షేత్రంలో ఒక ప్రత్యేకంగా ఏర్పడిందని గత నాలుగున్నర దశాబ్దాల కాల వ్యవధిలో ప్రత్యామ్నాయ కేంద్రంగా ఏర్పడిన ఐఎఫ్టియు బలమైన కార్మిక ఉద్యమాన్ని నిర్మించిందని నిలకడ కలిగిన నిర్మాణాత్మక పోరాటంలో నిర్వహించిందని పలు విజయాలను సాధించిందని ఈ క్రమంలో ఐఎఫ్టియు సంస్థాగతంగా అనేక ప్రతికూల పరిస్థితులను సవిచూసిందని అన్నారు. ఆటుపోట్లకు లోనైందని చీలికలకు గురైందని నేడు దేశ కార్మిక వర్గం ఎదుర్కొంటున్న ప్రతికూల పరిస్థితులు బావ సారూప్యత కలిగిన విప్లవ కార్మికుల ఐక్యత అవశ్యకత నేపథ్యంలో ఐఎఫ్టియు సంస్థలు నేడు కొత్తగూడెం క్లబ్లో విలీనం అవుతున్నాయని అన్నారు. సంఘటిత సమరశీల కార్మిక ఉద్యమాన్ని నిర్మించవలసిన అవసరం ఉందని ఈ ఆవశ్యకతను గుర్తించిన ఐఎఫ్టియు బావ సారూప్యం కలిగిన విప్లవ కార్మిక సంఘాల ఐక్యత కోసం కృషి చేస్తుందని అదే సమయంలో దేశ కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యలపై కలిసి వచ్చే సంఘాలతో విశాల ప్రాతిపదికపై ఐక్య కార్యాచరణ దృఢంగా కృషి చేస్తుందని అన్నారు. 2012 వరకు ఒకే సంస్థగా కొనసాగిన ఐఎఫ్టియు 2013 తర్వాత వేర్వేరు నిర్మాణాలు కలిగి పనిచేస్తున్న ఐఎఫ్టియు సంస్థలు ఒకే సంస్థగా ఐక్యం కావాలని ఒకే నిర్మాణం కిందికి రావాలని నిర్ణయించుకున్నాయని అన్నారు. జిల్లాలో సింగరేణి, మోటార్ హమాలి తదితర సంఘటిత అసంఘటిత రంగంలో అనేక ఉద్యమాలను నిర్వహించి సత్ఫలితాలను సాధించిన ఐఎఫ్టియు నేడు ఒకే నిర్మాణం కిందికి రావడం కార్మిక వర్గం హర్షించవలసిన విషయమని ఐఎఫ్టియుకు గత పునర వైభవం కోసం కార్మిక వర్గం సహకరించాలని కోరారు. నేడు కొత్తగూడెంలో జరుగు ఐఎఫ్టియుల విలీన సభకు సంఘటిత అసంఘటిత కార్మిక వర్గం అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు.

# ఫైనల్ కి చేరిన 17వ యూసుఫ్ కప్

## ఆదివారం ఫైనల్లో తలపడనున్న సారపాక, కొత్తగూడెం జట్లు

*బూర్గంపహాడ్, జనవరి 17,ప్రభాతవార్త:*

బూర్గంపహడ్ మండల కేంద్రంలో నిర్వహిస్తున్న యూసుఫ్ మెమోరియల్ క్రికెట్ కప్ ఫైనల్ కు చేరింది. శుక్రవారం జరిగిన సెమీ ఫైనల్ మ్యాచ్ విశేషాలు టోర్నీ ఆర్గనైజింగ్ కమిటీ అధ్యక్షుడు సోహెల్ పాషా తెలియజేసిన ప్రకారం ఉదయం జరిగిన మొదటి సెమీ ఫైనల్ మ్యాచ్ లో మని ఎలెవన్ (సారపాక) మరియు గుంటుపల్లి ఎలెవన్ (సారపాక) జట్లు తలపడగా మొదట బ్యాటింగ్ చేసిన మని ఎలెవన్ (సారపాక) జట్టు నిర్ణీత 12 ఓవర్లలో 66 పరుగులకి ఆలౌట్ అయింది. 67 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన గుంటుపల్లి ఎలెవన్ సారపాక జట్టు 8.1 ఓవర్లలోనే 3 వికెట్లు కోల్పోయి 68 పరుగులు చేసి ఫైనల్ లో ప్రవేశించింది. బ్యాటింగ్ లో 10 బంతుల్లో 24 పరుగులు చేసిన సాగర్ (గుంటుపల్లి ఎలెవన్, సారపాక) కి మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ ని నిర్వాహుకులు అందజేశారు. మధ్యాహ్నం జరిగిన రెండో సెమీ ఫైనల్ మ్యాచ్ లో ఫరీద్ ఎలెవన్ (కొత్తగూడెం) మరియు చేజింగ్ ఎలెవన్ (పాల్వంచ) జట్లు తలపడగా మొదట బ్యాటింగ్ ప్రారంభించిన ఫరీద్ ఎలెవన్ కొత్తగూడెం జట్టు నిర్ణీత 12 ఓవర్లలకు గాను 11.3 ఓవర్లలో లో 88 పరుగులకి ఆల్ఔట్ అయింది. 89 పరుగుల విజయ లక్ష్యం తో బరిలోకి దిగిన చేజింగ్ ఎలెవన్ పాల్వంచ జట్టు 11.5 ఓవర్లలో 83 పరుగులకి ఆల్ఔట్ అయి ఓటమి చవిచూసింది. 5 పరుగుల తేడాతో విజయం సాధించిన కొత్తగూడెం జట్టు ఫైనల్ లో ప్రవేశించింది. బ్యాటింగ్ లో 54 పరుగులు చేసిన కొత్తగూడెం జట్టు ఆటగాడు పండు మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ ఆర్గనైజర్స్. ఆదివారం గుంటుపల్లి ఎలెవన్ సారపాక , ఫరీద్ ఎలెవన్ కొత్తగూడెం జట్ల మధ్య మెగా ఫైనల్ జరగనున్నట్లు ఆర్గనైజింగ్ కమిటీ సలహాదారులు సోహైల్ పాషా తెలిపారు.

# ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డ్ సర్వేను పక్కాగా నిర్వహించాలి



*టేకులపల్లి జనవరి 17, ప్రభాతవార్త:*

ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డ్ సర్వేను పక్కాగా నిర్వహించాలని, ఎటువంటి తప్పులు లేకుండా ఉండాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి విద్యా చందన అన్నారు.టేకులపల్లి మండలంలోని గొల్లపల్లి, సులానగర్, ముత్యాలపాడు క్రాస్ రోడ్డు, కోయగూడెం, టేకులపల్లి గ్రామాలలో జరుగుచున్న ఇందిరమ్మ ఇండ్ల సూపర్ చెక్ సర్వే ప్రక్రియ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా సర్వే, రేషన్ కార్డుల సర్వే, ప్రక్రియను జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్)/ జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి విద్యా చందన శుక్రవారం పరిశీలించినారు. కోయగుడెం గ్రామంలో రైతు పకీర మునగతోటను పరిశీలించినారు, సులానగర్, ముత్యాలపాడు ్ల రోడ్డు గ్రామాలలో నర్సరీలను పరిశీలించినారు. అంగన్వాడి సెంటర్ ను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. టేకులపల్లి మండల పరిషత్ ఉపాధి హామీ కార్యాలయాన్ని పరిశీలించి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా డేటా ఎంట్రీ ప్రక్రియను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి గడదాసు రవీంద్రా రావు, అదనపు కార్యక్రమాల అధికారి కాలంగి శ్రీనివాస్, కార్యదర్శులు సిద్ధాంత చిట్టి, పవిత్ర, శ్వేత, ఉపాధి హామీ సిబ్బంది తిరుపతయ్య, భీముడు, స్వప్న బాలాజీ, ధనలక్ష్మి, లకన్, సాగర్, సరిత తదితరులు పాల్గొన్నారు.

# అఖిలభారత రైతుకూలీ సంఘం జిల్లా కార్యవర్గం నియామకం

*ఇల్లందు అర్బన్, ప్రభాతవార్త :*

ఏఐకేఎంఎస్ జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు తుపాకుల నాగేశ్వరరావు అధ్యక్షతన శుక్రవారం కార్యాలయంలో నిర్వహించారు. జిల్లా కార్యవర్గాలను ఏఐకేఎంఎస్ విలినం చేసుకొని ఒకే జిల్లా కార్యవర్గంగా ఏర్పాటు చేసారు . ఈ నూతన కార్యవర్గానికి అధ్యక్షుడిగా తుపాకుల నాగేశ్వరరావు జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఏనుగు చంద్రం ఉపాధ్యక్షులుగా,బట్టు ప్రసాదు, జక్కుల రాంబాబు. సహాయ కార్యదర్శులుగా, భూక్య హార్జ్య , కుంజ కృష్ణ. కోశాధికారిగా బచ్చలి సారయ్య లను ఎన్నుకున్నట్లు తెలిపారు. వారితోపాటు మొత్తం 25 మందితో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కార్యవర్గం చేసిన తీర్మానాలను తుపాకుల నాగేశ్వరరావు తెలిపారు . రైతు భరోసా ఎకరాకు 15 వేలను, వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12,000 వేలు ఇవ్వాలి,రెండు లక్షల రుణమాఫీని పూర్తిస్థాయిలో అమలు చేయాలన్నారు. సీతారామ ప్రాజెక్ట్ ఎత్తిపోతల నీళ్లను మొదటి ప్రాధాన్యతగా ఏజెన్సీ గ్రామ రైతు భూములకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తునికాకు టెండర్లను, ప్రూనింగ్ పూర్తి చేసి, ఆకు సేకరణ పై ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలన్నారు. ప్రజా సమస్యలపై ఫిబ్రవరి 20 న, చలో హైదరాబాద్ కార్యక్రమంలో జిల్లా నుండి రైతులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కోరారు

# సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పాయం

*పినపాక ప్రభాత వార్త, జనవరి 17.*

నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శుక్రవారం మండలంలో పర్యటించారు. పర్యటనలో భాగంగా అయన మండల కేంద్రంలో గల తాసిల్దార్ కార్యాలయంలో మండల పరిధిలోని 21 మంది లబ్ధిదారులకు 8,15,000 లక్షల విలువ గల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం అయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, రాష్ట్రంలోని పేదలకు,అన్ని వర్గాల ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటూ, వారి సంక్షేమ అభివృద్ధి కోసం కృషి చేస్తూ, అర్హులైన పేదలందరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. కుటుంబంలో ఎవరైనా అనారోగ్యానికి గురై మెరుగైన వైద్యం చేపించుకుని క్రమంలో ఆర్థికంగా ఇబ్బంది పడిన కుటుంబాలకు ఆసరాగా ఉండేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సి ఎం సహాయ నిధి చెక్కులను అందజేస్తుందని అన్నారు. ప్రభుత్వం అందజేసిన ఆర్థిక సహాయాన్ని కుటుంబ అవసరాలకు వాడుకోవాలని తెలియజేశారు. కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, పినపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోడిశాల రామనాథం,పార్టీ మండల నాయకులు, మహిళ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.